అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 13-1-2024 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 13 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



నేడు కేంద్రమంత్రులతో సీఎం భేటీ

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకాం నామినేటెడ్ పదవులపై అధినాయకత్వంతో సమావేశం


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. నేడు (శనివారం) పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. అయితే మంత్రులు స్వస్థలాలకు వెళ్లడంతో అందుబాటులో లేనట్టు తెలుస్తుంది. అపాయింట్‌మెంట్ ఖరారయితే రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లనున్నారు. అలాగే పార్టీ అగ్రనేతలను కూడా కలిసే అవకాశం ఉంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్ తదితరులను కలవనున్నారు. ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఖరారు, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలను చర్చించనున్నారు. అనంతరం ఢిల్లీ నుంచి శనివారం రాత్రి పశ్చిమ బెంగాల్ వెళ్లి, అక్కడ నుంచి మణిపూర్ వెళ్లనున్నారు. ఆదివారం మణిపూర్ లో ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యోధలో పాల్గొననున్నారు. అనంతరం తిరిగి ఆదివారం రాత్రికి ఢిల్లీ చేరుకొని, అక్కడ నుంచి దావోస్ లో 15 నుంచి 19 వరకు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)-2024 సమావేశంలో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లనున్నారు. అనంతరం 19న లండన్ వెళ్లనున్నారు. 20న తిరిగి దేశానికి రానున్నారు.

భారత్ జోడో న్యాయ్ యాత్రకి అడ్డంకులు

మణిపూర్ ప్రభుత్వ అనుమతి నిరాకరణ

- రాత్రి బసకు అసోం ప్రభుత్వం అనుమతికి నో
- యాత్ర వేదిక మార్పు
- రాహుల్ యాత్రలో చేరడానికి మిస్డ్ కాల్
- యాత్రలో నడిచేవారికి న్యాయ్ యోధ అని పిలుపు



"కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జనవరి 14 నుంచి చేపట్టనున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభ వేదికను మారుస్తున్నట్టు ఆ పార్టీ శుక్రవారం తెలిపింది. ముందుగా నిర్ణయించినట్లు మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా.. తౌబాల్ జిల్లాలోని ఓ ప్రయివేట్ గ్రౌండ్ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. వేదిక మార్పుపై పీసీసీ అధ్యక్షుడు కె.మేఘచంద్ర స్పందించారు. ఇంఫాల్‌లోని హప్టా కాంగ్జెబుంగ్ నుంచి యాత్ర చేసేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు."

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాహుల్ యాత్రకు అనుమతి కోరుతూ రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు సీఎం బీరెన్ సింగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో శాంతి భద్రతల దృష్ట్యా అనుమతి ఇవ్వలేమని వారికి స్పష్టం చేశారు. అనూహ్యంగా అదే రోజు రాత్రి అనుమతులిస్తూ ఇంఫాల్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి సంఖ్యపై పరిమితులు విధించడంతో పార్టీ వర్గాలు మరోసారి సీఎస్, డీజీపీని కలిశాయి. అనంతరం వెయ్యి మంది పాల్గొనేందుకు అనుమతిస్తూ వేదికను మార్చుకోవాలని గురువారం రాత్రి వారు సూచించారు. దీంతో తౌబాల్ నుంచి యాత్రను ప్రారంభించాలని పార్టీ వర్గాలు నిర్ణయించాయి.

రాత్రి బసకు అసోం ప్రభుత్వం అనుమతి నిరాకరణ

భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా అసోంలోని రెండు జిల్లాల్లో తమ నాయకులకు పబ్లిక్ గ్రౌండ్స్‌లో రాత్రి బస చేసేందుకు అస్సాం ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని కాంగ్రెస్ పేర్కొంది. ప్రతిపక్ష నేత దేబబ్రత సైకియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కంటైనర్లను ఉంచడానికి పార్టీ ఇప్పుడు ప్రయివేట్ వ్యవసాయ భూముల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చూస్తోందని, అక్కడ రాహుల్ గాంధీతో సహా సీనియర్ జాతీయ నాయకులు ఒక రాత్రి బస చేస్తారని అన్నారు. "మేము మా కంటైనర్ వాహనాలను పార్క్ చేసి ధేమాజీ జిల్లాలోని గోగాముఖ్‌లో రాత్రి బస చేయడానికి పాఠశాల మైదానాన్ని కోరాం. మొదట ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కానీ చివరి క్షణంలో దానిని ఉపసంహరించుకుంది. దీంతో ప్రయివేట్ స్థలాల్లో రాత్రి బస చేస్తారు" అని అన్నారు.

యాత్రలో చేరడానికి మిస్డ్ కాల్...పాల్గొనేవారు 'న్యాయ్ యోధ'

రాహుల్‌గాంధీ చేపట్టనున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనేవారిని, దానికి ఏ విధంగానైనా సహాయం చేసిన వారిని 'న్యాయ్ యోధ' (న్యాయ యోధుడు) అని పిలుస్తారని కాంగ్రెస్ తెలిపింది. న్యాయ్ యాత్ర కోసం 9891802024 మొబైల్ నంబర్‌ను విడుదల చేసింది. దానికి మిస్డ్ కాల్ ఇచ్చి యాత్రలో పాల్గొనవచ్చని పేర్కొంది. భారత్ జోడో న్యాయ్ యాత్ర.. ఈ నెల 14న మణిపూర్‌లో మొదలై మార్చి 30న ముంబయిలో ముగుస్తుంది. 66 రోజుల పాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల మేర కొనసాగనుంది.

ఎన్నికల వల

ప్రత్యర్థులపై దర్యాప్తు ఏజెన్సీలను ఉసిగొల్పుతున్న కేంద్రం

సొంత నేతలపై ఆరోపణలు ఉన్నా చర్యలు సున్నా

బీజేపీ నేతలు ఎన్ని తప్పులు చేసినా, ఎన్ని అక్రమాలకు పాల్పడినా వారి జోలికి ఏ దర్యాప్తు సంస్థ వెళ్లదు. యడ్యూరప్ప రూ.45 వేల కోట్ల నిధులు గోల్‌మాల్ చేశారని స్వయానా ఆ పార్టీ ఎమ్మెల్యే ఆరోపించినా విచారణ జరపరు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన నేతల్ని పల్లెత్తు మాట అనరు. రైతులను కారుతో తొక్కించి ప్రాణాలు తీసినా ఎలాంటి చర్యలు తీసుకోరు. అదే ప్రత్యర్థి పార్టీల వారైతే? దర్యాప్తు ఏజెన్సీలను పురమాయించి పాలి'ట్రిక్స్' చేయటానికి మోడీ బృందం రెడీ అయిపోతుంది. ఇంతకీ ఎన్నికలకు ముందు ఎవర్ని జైలుకు పంపుతారు..? దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులేమిటి? ఓసారి పరిశీలిద్దాం..

సార్వత్రిక పోరుకు మోడీ బృందం పాలి'ట్రిక్స్'



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దర్యాప్తు సంస్థల దాడులు మరోసారి తెరపైకి రాబోతున్నాయని కేంద్రంలోని బీజేపీ సర్కార్ సంకేతాలిస్తోంది. నెహ్రూ-గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబాలను, పలువురు ప్రతిపక్ష నేతలను వెంటాడి వేధిస్తున్నారు. వారిలో కొందరికి జైలు జీవితం తప్పదని లీకులు ఇస్తున్నారు. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు హేమంత్ సొరెన్, అరవింద్ కేజ్రీవాల్‌పై కూడా ఏజెన్సీల ఉచ్చు వేగంగా బిగుసుకుంటోంది. దర్యాప్తు సంస్థల డేగకన్ను పడిన నేతల్లో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా ఉన్నారు.

లాలూ కుటుంబంపై...

ఉద్యోగానికి బదులుగా భూమి కేసులో లాలూతో పాటు ఆయన ...3లో

ఇబ్బందుల్లో గాంధీ కుటుంబం

కాంగ్రెస్ యాజ మాన్యంలోని యంగ్ ఇండియా లిమిటెడ్ నడిపిన నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఈడీ, రూ.751.9 కోట్ల ఆస్తులను తాత్కాలికంగా అటాచ్ చేసింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీని గత జూన్, జులై నెలల్లో మూడుసార్లు దాదాపు 12 గంటల పాటు విచారించింది. అంతకుముందే రాహుల్ గాంధీని కూడా జూలైలో ఐదు సందర్భాలలో 50 గంటలకు పైగా ప్రశ్నించింది. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు మేరకు 2013లో ఆదాయ పన్ను శాఖ విచారణ ప్రారంభించింది. బికనీర్ భూముల కొనుగోలు కేసులో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాపై విచారణ కొనసాగుతోంది. వాద్రా, అతని తల్లిని దర్యాప్తు సంస్థ 2019లో ప్రశ్నించింది. తాజాగా ప్రియాంక గాంధీపై కూడా ఈడీ కేసు నమోదు చేసింది.



పకడ్బందీగా ఐదు గ్యారంటీల అమలు

ఎన్ని ఇబ్బందులైనా వెనుకడుగు వేయం

- దరఖాస్తుదారుల నుంచి ఓటీపీ అడగరు
- ఎవరైనా అడిగితే పోలీసులకు ఫిర్యాదు చేయండి : ప్రజాపాలన క్యాబినెట్ సబ్ కమిటీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. ఇప్పటికే ఒకటి అమలు చేశాం. మిగతా ఐదింటిని నిర్దేశిత గడువులోగా అందిస్తాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన స్పందనను జీర్ణించుకోలేక కొంతమంది దురుద్దేశపూర్వకంగా రాజకీయం చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయం" అని ప్రజాపాలనపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ తెలిపింది. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఆ కమిటీ సమావేశానికి రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ...15లో

యాదాద్రి ఎందుకు ఆలస్యమైంది?

- పూర్తి నివేదిక ఇవ్వండి : ఇంధనశాఖ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం
- బిల్లులు ఇవ్వలేదు...అందుకే జాప్యం : బీహెచ్ఈఎల్ సీఎమ్‌డీ

వివరాలు 15లో..

ఎన్ఈపీని తిరస్కరిద్దాం



విద్యార్థి నేతల పిలుపు

- స్టూడెంట్స్ యునైటెడ్ ఫ్రంట్ పార్లమెంట్ మార్చ్
- ఢిల్లీలో కదంతొక్కిన విద్యార్థి లోకం

మోడీ ప్రభుత్వ విధానాల వల్లే విద్య నిర్వీర్యమవుతోందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని తిరస్కరించాలని దేశంలోని విద్యార్థి లోకానికి 16 విద్యార్థి సంఘాల నేతలు ఉమ్మడిగా పిలుపునిచ్చారు. "దేశాన్ని రక్షించాలంటే, బీజేపీని ఓడించాలి. విద్యను పరిరక్షించాలంటే, నూతన విద్యా విధానాన్ని (ఎన్ఈపీ) తిరస్కరించాలి" అంటూ విద్యార్థులు గర్జించారు.

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అఖిల భారత స్థాయిలో ఏర్పాటైన స్టూడెంట్ యునైటెడ్ ఫ్రంట్ పార్లమెంట్ మార్చ్‌లో వేలాదిగా పాల్గొన్న విద్యార్థులు "ప్రభుత్వ విద్యను కాపాడాలి. విద్యా ప్రయివేటీకరణ, కాషాయికరణ, కార్పొరేటీకరణ ఆపాలి. ఉచిత నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేయాలి. విద్యా సంస్థల్లో మతోన్మాద చర్యలు ఆపాలి. విద్యా సంస్థల స్వతంత్రతను కాపాడాలి" అంటూ నినాదాలు హోరెత్తించారు. ఎన్ఈపీ, సీయూఈటీ వంటి క్రూరమైన విద్యా విధానాలను ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎందుకు పతనమైపోతోందో, ప్రభుత్వం ఎందుకు ఈ ప్రక్రియను ...7లో

తప్పుడు సమాచారం ప్రమాదం

- వచ్చే రెండేండ్లలో భారత్‌కు పెను ముప్పు : వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక 3లో..



ఆకాశ్ క్షిపణి పరీక్ష విజయవంతం

- ఫలించిన డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల కృషి
- ఒడిశా తీరంలోని చందీపూర్ నుంచి ప్రయోగం 15లో..



బీజేపీకి బీఆర్ఎస్ బీ-టీమ్ కాదు..

ఆ పార్టీతో గతంలో పొత్తు లేదు.. భవిష్యత్‌లోనూ ఉండదు...

- కవిత అరెస్టు కాకపోవటానికి కారణం సుప్రీం జోక్యం తప్ప బీజేపీతో సంబంధాలు కాదు
- బీఆర్ఎస్‌ను దెబ్బ తీసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు :భువనగిరి పార్లమెంటు సన్నాహక సమావేశంలో కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎన్నటికీ 'బీజేపీకి బీ-టీమ్' కాబోదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కమలం పార్టీతో గతంలో పొత్తు లేదు.. భవిష్యత్‌లోనూ ఉండబోదని ఆయన తేల్చి చెప్పారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ-టీమ్ అయితే ఎమ్మెల్సీ కవితపై కేసు ఎందుకు నమోదు చేశారంటూ ప్రశ్నించారు. ఆమె అరెస్టు కాకపోవటానికి కారణం సుప్రీం కోర్టు జోక్యం తప్ప బీజేపీతో సంబంధాలు కాదని అన్నారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భువనగిరి లోక్‌సభ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులనుద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ... కేసీఆర్ తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో బీజేపీతో ఏనాడూ ప్రత్యక్షంగా పొత్తు ...15లో

టీఎస్‌పీఎస్సీలో కొత్త విధానం

చైర్మెన్, సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

- తుది గడువు ఈనెల 18
- పరిశీలనకు సెర్చ్ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)లో కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా టీఎస్‌పీఎస్సీలో ఖాళీగా ఉన్న చైర్మెన్, సభ్యుల నియామకానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. దరఖాస్తు నమూనా పత్రాలను www.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలను ఆ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అర్హులైన వారు ఈనెల 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు నిర్ణీత దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని కోరింది. secy-ser-gad @telangana.gov.in ఈ-మెయిల్ ద్వారా సమర్పించాలని సూచించింది. ఈ నియామకాలు, స్వీకరించిన దరఖాస్తుల నుంచి లేదా ఇతరత్రాగానీ, ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ/స్క్రీనింగ్ కమిటీ ద్వారా చేస్తామని సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పారదర్శకతకు పెద్దపీట

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ పదవికి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి గతనెల 11న రాజీనామా చేశారు. ముగ్గురు సభ్యులు ఆర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కారం రవీందర్‌రెడ్డి గతనెల 13న రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు సమర్పించారు. వారి రాజీనామాలను గవర్నర్ ఈనెల 10న ఆమోదించారు. శుక్రవారం మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ తనోబా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. టీఎస్‌పీఎస్సీలో ఇప్పుడు ఏకైక సభ్యురాలిగా కోట్ల అరుణకుమారి కొనసాగుతున్నారు. ఆమెను ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అన్నది చూడాల్సిందే. అయితే టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సహా తొమ్మిది మంది సభ్యుల నియామకానికి ప్రస్తుతం అవకాశమున్నది. అరుణకుమారి రాజీనామా చేస్తే పది మంది సభ్యులను కొత్తగా నియామకం చేయొచ్చు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ సహా సభ్యుల నియామక ప్రక్రియకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల ఢిల్లీకి వెళ్లినపుడు యూపీఎస్సీ చైర్మెన్‌తో ఆయన భేటీ ...15లో



ఎంజీబీఎస్‌లో సంక్రాంతి రద్దీ

ఐపీఎస్ కుమారుడిని ప్రశ్నించిన జూబ్లీహిల్స్ పోలీసులు

- 41ఏ నోటీసులు జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐపీఎస్ నవీన్‌కుమార్, మాజీ ఐఏఎస్ బన్వర్‌లాల్ మధ్య వివాదం కేసులో నవీన్ కుమార్ కుమారుడు సాహితీభట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు శుక్రవారం ప్రశ్నించారు. ఐపీఎస్ నవీన్ కుమార్ నకిలీ పత్రాలు సృష్టించి తన ఇంటిని కబ్జాచేసే ప్రయత్నం చేశారంటూ గతంలో బన్వర్‌లాల్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నవీన్ కుమార్‌కు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసిన సీసీఎస్ పోలీసులు.. ఆయన అన్న, వదినను అరెస్టు చేసి 41ఏ నోటీసు జారీ చేశారని తెలిసింది. తాజాగా జూబ్లీహిల్స్ ప్రశాన్ననగర్‌లో నివాసముంటున్న నవీన్‌కుమార్ కుమారుడు సాహితీ భట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు వివిధ అంశాలపై విచారించారు. విచారణ అనంతరం 41ఏ నోటీసులిచ్చిన పోలీసులు తిరిగి విచారణకు రావాలని ఆదేశించినట్టు తెలిసింది.

ANANNTHA LAW COLLEGE

(Approved by TSCHE & BCI – Affiliated to Osmania University)

3-5-5/2, SUMITRA NAGAR, VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY, HYDERABAD Ph : 040 – 23066223 / 9515626245 / 46

ADMISSION NOTIFICATION FOR CATEGORY – B SEATS FOR THE ACADEMIC YEAR 2023-24

Applications are invited from eligible candidates for admission into 1st year LL.B. (3 & 5 YDC) under Category-B Seats for the AY 2022-23 on or before **19.01.2024** as per details below:

Course	Intake	Seats under Category – B (20%)
LL.B. (3 YDC)	180	36
B.A.,LL.B. (5 YDC)	60	12

•Eligibility: As per the Orders of the Govt. of Telangana /TSCHE/Competent Authority.

•Application Form can be had from the Office of the College between 10 am to 5 pm.

PRINCIPAL CORRESPONDENT

ఫారం-జీ

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
(తేది.23.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)
చత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఏ యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెం.తోపాటే	కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6247P CIN: U41000TG2009PTC062890
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/ఏ, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://kskwater.co.in/
4.	స్థిర ఆస్తుల మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	చత్తీస్‌ఘడ్
...	...	...
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.kskwipl@ibcprofessionalsolutions.com

కెఎస్‌కె వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సం/- వి.వెంకటాచలం రిజొల్యూషన్ ప్రొఫెషనల్ Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780

తేది: 13-01-2024 ప్రదేశం: హైదరాబాద్

ఫారం-జీ

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానంలో మార్పులు
రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
(తేది.24.08.2021నాటి ఫారం-జి అనుసరించి చదవగలరు)
చత్తీస్‌ఘడ్ వద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో ఆపరేటింగ్

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెం.తోపాటే	రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AADCK6757C CIN: U60300TG2009PTC063685
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	8-1-293/82/ఎ/431/ఏ, రోడ్ నెం.22, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	https://rcrinfra.co.in/
4.	స్థిర ఆస్తుల మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	చత్తీస్‌ఘడ్
5.	ప్రధాన ఉత్పత్తులు/సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	అకల్తార రైల్వేస్టేషన్ నుండి పవర్ ప్లాంట్ వరకు
6.	చివరిఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	రూ.101.41 కోట్లు
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	3
...	...	...
15.	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేదీ	13.02.2024 (13.01.2024 ...)
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	ip.rcripl@ibcprofessionalsolutions.com

రాయ్‌గఢ్ చంపా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సం/- వి.వెంకటాచలం రిజొల్యూషన్ ప్రొఫెషనల్ Reg No.: IBBI/IPA-002/IP-N00267/2017-18/10780

తేది: 13-01-2024 ప్రదేశం: హైదరాబాద్

కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలనే ప్రస్తావించా..: కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ అధ్యక్ష పదవికి సంబంధించి తాను కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలనే ప్రస్తావించానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాణిక్ రావు ఠాక్రే తనపై వేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావాకు కోర్టులో సమాధానం ఇస్తానని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో 1,60,063 ఉద్యోగాలిచ్చారనీ, మరో 40 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని తెలిపారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించటం, భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పచ్చదనం పెంపునకు ఎంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలున్నాయనీ, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను మన పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడుగా ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపును విధిగా చేపట్టాలని పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని సచివాలయంలోనూ, తన నివాసంలోనూ వీలైనంత మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని నిర్ణయించామని తెలిపారు.

equitas Small Finance Bank — ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

...168.06చ.మీ.ల విస్తీర్ణపు మున్సిపల్ నెం.9-4-131/1/ఎన్/8 (పిటిఐఎన్ నెం.1070900405) కలిగిన ఇల్లు మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇంటి నెం.9-4-131/1/ఎన్/7, దక్షిణం: ఇంటి నెం.9-4-131/1/ఎన్/9, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటి నెం.9-4-131/1/ఎన్/5. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటితో మరియు అందుకు అనుబంధించిన అన్ని ఈస్‌మెంటరీ/ మామూల్ హక్కులతో భూమికి శాశ్వతంగా జతచేసిన లేదా జతచేయబడు అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోకలిపి.

తేది: 11-01-2024 ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఎన్నికల ప్రకటన

తెలంగాణ ఎన్.జి.ఓ.ల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార గృహ నిర్మాణ సంఘము

రి.నెం. AMC/HYD(U)/2003(33)HSG/MACS/2022-23, ఇ.నెం.21, బ్యాచ్‌లర్స్ క్వార్టర్స్, యం.జె. మార్కెట్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్ యొక్క సభ్యులందరికి ఇందుమూలముగా తేలియజేయునది ఏమనగా ముగ్గురు (3) బోర్డ్ ఆఫ్ డైరక్టర్ల ఎన్నిక తేది: 27-01-2024 నాడు ఈ దిగువ తెలిపిన చిరునామ వద్ద నిర్వహించబడుతుంది.

ఎన్నికల కార్యక్రమం

తేది	సమయం	కార్యక్రమం	ప్రదేశము
19-01-2024	ఉ. 11:00 గం॥ నుండి సా. 3:00 గం॥ వరకు	నామినేషన్ల స్వీకరణ	తెలంగాణ ఎన్.జి.ఓ.ల గృహ నిర్మాణ సంఘం గచ్చిబౌలి హైదరాబాద్ సందు
20-01-2024	ఉ. 11:00 గం॥ నుండి సా. 3:00 గం॥ వరకు	నామినేషన్ల పరిశీలన	
	సా. 3:00 గం॥ నుండి 4:00 గం॥ వరకు	నామినేషన్ల తుది అభ్యర్థుల పట్టిక ప్రచురించుట	
21-01-2024	ఉ. 11:00 గం॥ నుండి సా. 3:00 గం॥ వరకు	నామినేషన్ల ఉపసంహరణ మరియు తుది అభ్యర్థుల పట్టిక ప్రచురించుట	
27-01-2024	ఉ. 9:00 గం॥ నుండి సా. 3:30 గం॥ వరకు	పోలింగ్	
	సా. 4:00 గం॥ నుండి	ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన	

గమనిక:-

1. నామినేషన్ ఫారములను డిప్యూటి రిజిస్ట్రార్ / ఎలక్షన్ ఆఫీసర్ వారి నుండి 19-01-2024 నాడు వరకు వ్రాత పూర్వక అభ్యర్థనపై ఉ. 10:30 గం॥ నుండి మ. 3:00 గం॥ వరకు తెలంగాణ ఎన్.జి.ఓ.ల గృహ నిర్మాణ సంఘం గచ్చిబౌలి హైదరాబాద్ నుండి పొందవచ్చును.
2. నామినేషన్ ఫారలను అభ్యర్థులు నిర్ణీత ఫారం (ఫారం-II) లో భర్తి చేసి దిగువ తెలిపిన ప్రకారం నామినేషన్ ఫీజుతో సహా పైన తెలిపిన కార్యక్రమం ప్రకారం నామినేషన్ కొరకు నిర్ణయించిన తేదిన ఎన్నికల అధికారికి స్వయంగా లేదా అతని ప్రపోజర్స్ ద్వారా దాఖలు చేయాలి.

SC Rs. 500/-, ST Rs. 500/-, BC Rs. 750/-, OC Rs. 1000/-

3. ప్రతి నామినేషన్ పేపరు అభ్యర్థి చేత, ఎన్నికల అధికారిచే ప్రచురించబడి మరియు ఓటు చేయడానికి అర్హులైన సభ్యుల జాబితాలో పేరు కలిగిన ప్రపోజర్స్‌చే సంతకము చేయబడి దాఖలు చేయాలి.

మరిన్ని వివరాల కొరకు ఎన్నికల అధికారిని సంప్రదించగలరు.

ప్రదేశం : హైదరాబాద్ తేది : 11-01-2024

సం./- పి. ప్రవీణ్ కుమార్ డిప్యూటి రిజిస్టర్ / ఎలక్షన్ ఆఫీసర్

హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, రెండో అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. ప్రాంతీయ కార్యాలయం: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రెండో అంతస్తు, టి19 టవర్స్, కస్తూలా సైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ఎల్ఏఎన్	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం (రూ.)
1	... LAN: AP/HDB/LBNG/A000000046 & AP/HDB/LBNG/A000000374 & CO/CPC/CPOF/A000001158	30/11/2023	28-12-2023 & ...
2	... LAN: AP/HDB/MBNR/A000000555	30/10/2023	28-12-2023 & రూ.12,16,015/-
3	... LAN: AP/HDB/HYDB/A000000444	30/11/2023	28-12-2023 & రూ.11,74,697/-
4	... LAN: AP/HDB/HYDB/A000000174	30/11/2023	28-12-2023 & రూ.11,25,154/-

తేది: 13-01-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

క్ర.సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	... LBHYD00005344636/ LBNZM00005056854	... లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 09.01.2024	12.09.2023 Rs. 1,06,40,369.00/-	హైదరాబాద్

తేది: జనవరి 12, 2024 ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Vijay TEXTILES LIMITED

www.vijaytextiles.in

FURNISHINGS | UPHOLSTERY | BED-LINEN

Registered Office: Surya Towers, Ground Floor, 104, Sardar Patel Road, Secunderabad-500 003. Tel: 27848479/ 27844086 Facsimile: +91 40 2784 6849 E-Mail: info@vijaytextiles.in

CIN: L18100TG1990PLC010973

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	328.15	436.14	574.98	764.29	1190.93	2626.53
2.	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(64.45)	(348.87)	(302.67)	(413.32)	(627.13)	(905.99)
3.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	(72.10)	(331.73)	(311.17)	(438.11)	(507.25)	(652.52)
4.	(అసాధారణ ఐటంల తరువాత) కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(72.10)	(331.73)	(311.17)	(438.11)	(507.25)	(642.52)
5.	ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున)	1830.05	1830.05	1830.05	1830.05	1830.05	1830.05
6.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	-
7.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/- చొప్పున) బేసిక్:	(0.39)	(1.81)	(1.70)	(2.39)	(2.77)	(3.56)
	డైల్యూటెడ్:	(0.39)	(1.81)	(1.70)	(2.39)	(2.77)	(3.56)
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/- చొప్పున) బేసిక్:	(0.39)	(1.81)	(1.70)	(2.39)	(2.77)	(3.56)
	డైల్యూటెడ్:	(0.39)	(1.81)	(1.70)	(2.39)	(2.77)	(3.56)

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉన్నాయి. 2) ప్రస్తుతం కంపెనీకి ఒకేఒక సెగ్మెంట్ అనగా "టెక్స్‌టైల్స్" నుండి ఆపరేషన్ నుండి ఆదాయం ఉన్నది.

ప్రదేశం: సికింద్రాబాద్ తేది: 11-01-2024

సం/- విజయ్ కుమార్ గుప్త మేనేజింగ్ డైరెక్టర్ DIN: 01050958

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	... 500038/ 236305500156.	... నెం.302, తూర్పు: ఇంటి నెం.53/ఎం3, పడమర: ఇంటి నెం.51/ఎం1./ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 09,జనవరి,2024.	18-08-2023/ Rs. 44,29,066.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 12 జనవరి, 2024 ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

SUVEN PHARMACEUTICALS LIMITED

SUVEN PHARMA

Registered Office: # 8-2-334 I SDE Serene Chambers I 3rd Floor, Road No.5 I Avenue 7 I Banjara Hills I Hyderabad - 500034 I Telangana I India. Tel: 91 40 2354 9414 / 3311 / 3315 Fax: 91 40 2354 1152 CIN: L24299TG2018PLC128171 Email: investorservices@suvenpharm.com website: www.suvenpharm.com

కంపెనీ యొక్క సభ్యుల యొక్క శ్రద్ధ వహించడం కోసం పోస్టల్ బ్యాలెట్ నోటీసు

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు సెక్షన్ 110లోని నిబంధనల ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల మేరకు, ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలు ('ద యాక్ట్') తో పాటు కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ('ద రూల్స్') లోని నిబంధనల ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జారీ చేసిన ('ఎంసిఎ') సర్క్యులర్స్‌కు సమ్మతిగా జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది.8 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది.13 ఏప్రిల్, 2020 మరియు ఇతర సంబంధిత సర్క్యులర్స్, వీటితో పాటుగా జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది:25,సెప్టెంబర్,2023 ('ఎంసిఏ సర్క్యులర్లు'), ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్ఎస్-2) మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ రెగ్యులేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం మరియు సవరించబడిన నిబంధనలు మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలు, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ (చట్టబద్ధమైన మాడిఫికేషన్లు లేదా రీఎనాక్ట్‌మెంట్‌లు కాలానుగుణంగా సవరించబడిన నిబంధనల ప్రకారం) కంపెనీ వారు ఈ నోటీసును జారీ చేశారు. కంపెనీ యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా పోస్టల్ బ్యాలెట్ నోటీసు తేది:21,డిసెంబర్,2023 ప్రకారం నోటీసులో పేర్కొన్న తీర్మానం/తీర్మానాలకు అనుగుణంగా నోటీసును ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడం జరిగింది...

క్ర.సం.	తీర్మానం యొక్క వివరణ
1.	ప్రత్యేక తీర్మానం: 'సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ ప్లాన్ 2023' యొక్క సమ్మతి
2.	ప్రత్యేక తీర్మానం: ...

ఇ-ఓటింగ్ ప్రారంభం	సోమవారం, 15,జనవరి,2024 ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ ముగింపు	మంగళవారం, 13,ఫిబ్రవరి,2024 సా.గం.5-00 (ఐఎస్‌టి)

... కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ... ఇ-మెయిల్: evoting@kfintech.com ఫోన్ నెం.:+91 40 6716 2222, టోల్ ఫ్రీ నెంబర్: 1800 309 4001

హైదరాబాద్ జనవరి 12, 2024 — బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క ఆదేశాల మేరకు కంపెనీ సెక్రెటరీ అండ్ కాంప్లయెన్స్ అధికారి

బీజేపీ ఓటమితోనే రాజ్యాంగ పరిరక్షణ

మద్దతు పార్టీలకూ గుణపాఠం చెప్పాలి

- భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపు
- ఏపీ సదస్సులో గళమెత్తిన పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు



అమరావతి : రాజ్యాంగానికి, ప్రజల ప్రజాస్వామిక హక్కులకు హాని తలపెట్టిన బీజేపీని, ఆ పార్టీ మిత్రపక్షాలను, మద్దతుదార్లను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపునిచ్చింది. దేశాన్ని అన్ని విధాలా అధోగతి పట్టించిన, సహజ వనరులతో సహా ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్న, ప్రజల్లో మత, కుల వైషమ్యాలకు కారణమైన మోడీ ప్రభుత్వంపై పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేసింది. ప్రమాదంలో పడ్డ దేశాన్ని రక్షించుకొనేందుకు యావత్ పౌర సమాజం ముందుకు రావాలని కోరింది.మోడీ ప్రభుత్వం మూటగట్టుకున్న దుష్పరిణామాలపై సాధారణ ప్రజలకు వివరించి చైతన్యపర్చే కర్తవ్యాన్ని భుజానికెత్తుకోవాలని తీర్మానించింది. 'మోడీ హఠావో- దేశ్ బచావో' నినాదంతో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ శుక్రవారం విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్, రైతు నాయకుడు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, ఆప్, జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు, పలు ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొని సందేశాలిచ్చారు.

మను ఆధారిత రాజ్యాంగం వస్తుంది: వడ్డే హెచ్చరిక

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ గెలిస్తే మను ఆధారిత రాజ్యాంగం తెస్తుందని వడ్డే శోభనాద్రీశ్వరరావు హెచ్చరించారు. ఇంకా ఏమన్నారంటే.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినప్పుడే ఆర్ఎస్ఎస్ ఈ రాజ్యాంగం తమకు అంగీకారం కాదందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. దేశం రాష్ట్రాల సమాహారం అని రాజ్యాంగం పీఠికలో పేర్కొనగా ఫెడరల్ స్ఫూర్తికి మోడీ సర్కారు విఘాతం కలిగిస్తోంది. సోదర భావంతో మెలగాల్సిన ప్రజల్లో మతం చిచ్చుపెట్టి లౌకికతత్వానికి ముప్పు తెచ్చిపెట్టింది. మన రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసింది. ఎన్నికల్లో బీజేపీని, మిత్రపక్షాలను ఓడించేందుకు అవి శ్రాంతంగా కృషి చేయాలి. నియోజకవర్గాల్లో ఆ లక్ష్యం కోసం పని చేయాలి...

అయోధ్యతో ఎన్నికలకు: అజీజ్‌పాషా

అయోధ్య రామాలయాన్ని చూపించి ఎన్నికల్లో గెలవాలని బీజేపీ చూస్తోందని సీపీఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా అన్నారు. గత ఎన్నికల్లో మల్లే పుల్వామా వంటివి ఈసారి లేవు. పూరి శంకరాచార్య వంటి వారు అభ్యంతరం చెప్పినా వినట్లేదు. మూడు రాష్ట్రాల్లో గెలుపు చూసి భారీ మెజార్టీతో కేంద్రంలో వస్తామంటోంది గోడీ మీడియా. గెలిచిన రాష్ట్రాల్లో పెద్ద మెజార్టీ ఏమీ లేదు. 'ఇండియా' బ్లాక్ కలిసి ఉన్నట్లయితే బిజెపికి ఆ గెలుపు సాధ్యమయ్యేది కాదు. అయోధ్య వెళ్లకపోయినా కాంగ్రెస్ కూడా మృదు హిందుత్వ అంటోంది. కాంగ్రెస్ కర్నాటక, తెలంగాణాలో వలే రావాలి తప్ప వేరే విధంగా కాదు. బీజేపీ వలన దేశానికి ప్రమాదం. ప్రజలు ఐక్యంగా పోరాడాలి.

తీర్మానాలు

అంగన్‌వాడీల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ సీఐటీయూ ఏపీ నాయకులు సిహెచ్ నర్సింగరావు, రాజకీయ తీర్మానాన్ని ఏఐటీయూసీ నాయకులు ఓబులేషు, సంతాప తీర్మానాన్ని కెవివి ప్రసాద్ ప్రవేశపెట్టారు. తొలుత అతిథులను ఏపీ వ్యవసాయకార్మిక సంఘం నాయకులు వి వెంకటేశ్వర్లు వేదిక మీదికి ఆహ్వానించారు.

ప్రజా ఉద్యమాలే రక్ష: వి శ్రీనివాసరావు

ప్రజా ఉద్యమాలతో రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీని, ఆ పార్టీ మద్దతుదార్లను ఎన్నికల్లో ఓడించాలన్నారు. 'ఈ రాష్ట్రంలో బీజేపీకి ఒక్క ఎంపీ కూడా లేదు. ఏం చేసిందని వైసీపీ, టీడీపీ, జనసేన బీజేపీ పల్లకి మోస్తున్నాయి. బోయిలుగా ఎందుకు మారాయి? పదవుల కోసం, ఆస్తుల కోసం బీజేపీ వద్ద మోకరిల్లి మీ వెనుక ఉన్న కోట్లాది ప్రజానీకానికి ద్రోహం చేస్తారా? ఓట్ల కోసం వచ్చినప్పుడు ఆ పార్టీలను నిలదీసి ప్రశ్నించండి. రైతు ఉద్యమానికి మోడీ తలవంచారు. ఇది ప్రజల విజయం. ప్రజా ఉద్యమాలకే మోడీ, ఆయన మద్దతుదార్లు భయపడుతున్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ కార్మికుల ఉద్యమం వల్లనే జరగలేదు. ఇది ప్రజల విజయం. అంగన్‌వాడీలు వీరోచితంగా పోరాడుతున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడినా వారి వెంట పార్టీలు నడుస్తాయి...


ఇక్కడా 'ఇండియా' ఉండాలి : జెడి శీలం

బీజేపీ మిత్రులకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో కూడా ఇండియా కూటమి బలపడాలని కాంగ్రెస్ జాతీయ నాయకులు జెడి శీలం అన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పోరాడే వారందరూ ఒక వేదిక మీదికి, కాంగ్రెస్‌తో కలిసి రావాలన్నారు. 'రాష్ట్రంలో బాబు, జగన్, పవన్.. బీజేపీగా నడుస్తున్నాయన్నాయి. బీజేపీ కంటే కాంగ్రెస్ బెటర్. దౌర్భాగ్యంలో మహాభాగ్యం కాంగ్రెస్. మాతో అందరూ కలిసి రావాలి' అని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చెప్పారు.

రైతు ఉద్యమం స్ఫూర్తిగా బలపడాలి : రాకేశ్ తికాయత్

మోడీని ఓడించడానికి ఢిల్లీ రైతు పోరాటం స్ఫూర్తిగా దేశ వ్యాప్తంగా ఉద్యమం బలపడాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ నాయకులు రాకేశ్ తికాయత్ అన్నారు. మతోన్మాదం దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్య. ప్రజలందరూ దుఃఖిస్తున్నారు. రైతులకు ఎంఎస్‌పీ పెద్ద సమస్యగా ఉంది. ఏ రైతూ సంతోషంగా లేడు. పెట్టుబడిదారుల కబంధ హస్తాల్లోకి రైతులను పెట్టేందుకు కుట్ర జరుగుతోంది. వీటన్నింటికీ విరుగుడు మహోద్యమమే. అందుకు అందరూ సిద్ధపడాలి. దేశం ప్రజాస్వామ్య పునాదులపై నడుస్తోంది. కాపాడుకొనేందుకు సమాయత్తం కావాలి..

ప్రజల మద్దతు కూడగట్టాలి : బివి రాఘవులు



బీజేపీని ఓడించేందుకు ప్రజల్లోకి వెళ్లి మద్దతు కూడగట్టే కర్తవ్యాన్ని తీసుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. 'రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, సమాఖ్య వ్యవస్థను బీజేపీ ధ్వంసం చేస్తోంది. ఇప్పుడు అడ్డుకోకపోతే తిరిగి రక్షించుకోవడానికి ఎంతో కష్టపడాలి. స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ద్వారా రాజ్యాంగం వచ్చింది. రాజ్యాంగ ధ్వంసాన్ని నిరోధించకపోతే దేశానికి, స్వాతంత్ర్యానికి ద్రోహం చేసినట్లే. న్యూస్‌క్లిక్‌పై దాడులు, మీడియాపై ఆధిపత్యం, జర్నలిస్టులపై కేసులు బీజేపీ ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనం. సినిమాలపైనా దాడే. నటి నయనతారపై అక్కసు చూస్తున్నాం. సైన్స్ కాంగ్రెస్ జరగకుండా చేశారు. ఫెడరలిజం ఉండటం వల్లనే రాష్ట్రాలు ఇలాగైనా ఉన్నాయి. ఈ సభలో వైసీపీ, టీడీపీ, జనసేన లేవు. ఒక్క సీటు గెలవకపోయినా బీజేపీకి ఏపీలోనే ఎక్కువ బలం. బిజెపి వద్ద మూడు పార్టీలూ సాగిలపడుతున్నాయి. ప్రాంతీయ పార్టీలను బీజేపీ మింగుతుంది. మూడు పార్టీలూ ఆలోచించుకొని ప్రజల వెంట నడవాలి. లేకపోతే సాగిలపడే పార్టీలను పక్కకుతోసేసి ప్రజలు తమను తాము రక్షించుకుంటారు'...

మోసం చేసే బీజేపీ అక్కర్లేదు : తమ్మారెడ్డి



ప్రజలను మోసం చేసే బిజెపి దేశానికి అవసరం లేదని ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ అన్నారు. పద్మావతి సినిమాకు మద్దతిచ్చినందుకు హైదరాబాద్‌లోని ఒక బీజేపీ ఎంఎల్‌ఏ తెలుగు సినీ పరిశ్రమ కుటుంబాల్లోని మహిళలందరూ చెడ్డవాళ్లని కామెంట్ చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిన తరుణంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు చైతన్యం ప్రదర్శించాలని భారత రాజ్యాంగ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె విజయరావు అన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు మంచి వారినే ఎన్నుకోవాలని ఏఐటీయూసీ జాతీయ నాయకులు వహీదా నిజాం సూచించారు. దేశంలో పరోక్ష ఎమర్జెన్సీ ఉందని, ఏపికి ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కమిటీ నాయకులు చలసాని శ్రీనివాస్ అన్నారు. బీజేపీ ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అంటోందని, ప్రజా ఉద్యమాలతో ఆ అధ్యాయాన్ని తిరిగి రాయాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రొఫెసర్ ఆనంద్ కుమార్, ఎఐకెఎస్ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ మాట్లాడారు.



ఎన్నికల వల

(మొదటి పేజీ తరువాయి)

కుమారుడు తేజస్వి యాదవ్, భార్య రబ్రీదేవిపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. తండ్రీ కొడుకులకు ఈడీ తాజాగా సమన్లు సైతం జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి లాలూ ప్రసాద్ కుటుంబానికి చెందిన రూ.6 కోట్ల విలువైన ఆస్తులను ఇటీవలే జప్తు చేసింది. ఈ కేసులో సీబీఐ కూడా త్వరలోనే మరో ఛార్జిషీటు దాఖలు చేస్తుందని సమాచారం. ఐఆర్‌సీటీసీ ఉదంతంలో కూడా లాలూ కుటుంబంపై కేసు బనాయించారు. అయితే న్యాయమూర్తి బదిలీ కావడంతో విచారణ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై గత మార్చిలో లాలూ కుటుంబ సభ్యుల నివాసాలపై ఈడీ దాడులు చేసింది. 2017 జూలైలో ఐఆర్‌సీటీసీ హోటళ్ల టెండర్ నిబంధనలను మార్చారంటూ లాలూ కుటుంబంపై సీబీఐ కేసు నమోదు చేసింది.

వీరిపై కూడా...

బీఆర్‌ఎస్ నేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఇప్పటికే మూడుసార్లు ప్రశ్నించింది. కాగా ఉపాధ్యాయుల నియామక కుంభకోణం, బొగ్గు అక్రమ రవాణా కేసులలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య రుజీనా బెనర్జీలను ఈడీ ప్రశ్నించింది. ఇక లోక్‌సభ నుండి ఇటీవలే సస్పెన్షన్‌కు గురైన టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై సీబీఐ దర్యాప్తు జరుపుతోంది. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌ను మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసు వెంటాడుతోంది. బఘేల్ సీఎంగా ఉన్న సమయంలో గత సెప్టెంబరులో ఆయన రాజకీయ సలహాదారు వినోద్ వర్మ కుటుంబ సభ్యులను ఈడీ విచారించింది. ఇక అక్రమ మైనింగ్ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలకు సంబంధించి జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై కూడా కేసు నమోదైంది. అక్రమ ఆస్తుల కేసులో జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహుకు శిక్ష పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాలకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అబ్దుల్లా ఆస్తులను అటాచ్ చేశారు.

కేజ్రీవాల్ జైలుకు వెళతారా?

ఎక్సైజ్ పాలసీ కేసులో ఆప్‌కు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు... ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఇప్పటికే జైలులో ఉన్నారు. తాజాగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఈడీ మూడుసార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన విచారణకు హాజరయ్యేందుకు నిరాకరించారు. తనకు ఇచ్చిన సమన్లు రాజకీయ ప్రేరేపితం, చట్టవిరుద్ధం అని విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని కూడా ఈ కేసులో ఇరికించాలని దర్యాప్తు సంస్థలు భావిస్తే ఆ పార్టీ నేతలకు మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ కేసులో ఆప్‌ని కూడా నిందితుడిగా చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను స్థానిక కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

పంజరంలో చిలుకలు

పంజరంలో చిలుకలుగా మారిన దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం రాజకీయ అవసరాలకు వాడుకుంటోం దన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఓ వైపు తమ నేతలంతా మిస్టర్ క్లీన్‌లే అన్నట్టు ఫోజులిస్తూ మరోవైపు ప్రత్యర్థి పార్టీల నాయ కులను లక్ష్యంగా చేసు కొని వారిని వివిధ కేసుల్లో ఇరికించి వేధిం చాలని మోడీ బృందం భావిస్తోంది. అయితే బీజేపీ మత రాజకీయాలు, రాజకీయ ప్రత్యర్థులపై జరుపుతున్న వేధింపులను విజ్ఞులైన ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

'తప్పుడు సమాచారం' ప్రమాదం

- వచ్చే రెండేండ్లలో భారత్‌కు పెను ముప్పు
- 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం' నివేదిక హెచ్చరిక



న్యూఢిల్లీ : తప్పుడు సమాచారం విషయంలో భారత్‌ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ హెచ్చరించింది. తప్పుడు సమాచారం, ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం వచ్చే పార్లమెంటరీ ఎన్నికలకు ముందు, రాబోయే రెండేండ్లలో భారత్‌కు పెను ప్రమాదమని తన నివేదికలో పేర్కొన్నది. దీనితో పాటు వచ్చే రెండేండ్లలో భారత్‌కు అంటు వ్యాధులు, అక్రమ ఆర్థిక కార్యకలాపాలు, అసమానత, కార్మికుల కొరత ఇతర ప్రధాన ప్రమాదాలు అని సంస్థ తెలిపింది.


విద్యా, వ్యాపారం, ప్రభుత్వంలో 1,500 మంది నిపుణుల సర్వే ఆధారంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్'ను రూపొందించింది. రాబోయే రెండు నుంచి పది ఏండ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొనే వివిధ రకాల నష్టాలను ఇది అంచనా వేస్తుంది. ఆర్థిక, పర్యావరణ, భౌగోళిక, సామాజిక, సాంకేతికత అనే ఐదు రకాల నష్టాలను నివేదిక పేర్కొన్నది. 'తప్పుడు సమాచారం' అనేది సాంకేతిక ప్రమాదాలలోని ఉప-వర్గం.

భారత్‌తో సహా రాబోయే రెండేండ్లలో ఎన్నికలు జరగనున్న దేశాల్లో తప్పుడు సమాచారం ప్రభుత్వాల చట్టబద్ధతను తీవ్రంగా అస్థిరపరుస్తుందని నివేదిక పేర్కొన్నది. కృత్రిమ మేధస్సుతో నడిచే తప్పుడు సమాచార ప్రచారాలను గుర్తించడం చాలా కష్టంగా మారిందనీ, మైనారిటీ కమ్యూనిటీల వంటి నిర్దిష్ట సమూహాలను లక్ష్యంగా చేసుకుంటుందని కూడా నివేదిక హెచ్చరించింది. ఇటువంటి కంటెంట్ ఓటర్లను ప్రభావితం చేయగలదనీ, నిరసనలకు ఆజ్యం పోసి హింసకు దారితీస్తుందని వివరించింది. అలాగే, ప్రజాస్వామ్య ప్రక్రియల క్షీణతకు దారితీస్తుందని హెచ్చరించింది. విపరీతమైన వాతావరణ సంఘటనలు చాలా దేశాలు ఎదుర్కొనే పెను ప్రమాదంగా ఉంటాయనీ, దీని తర్వాత భూమి వ్యవస్థలలో క్లిష్టమైన మార్పులు, జీవవైవిధ్య నష్టం, పర్యావరణ వ్యవస్థ పతనం, సహజ వనరుల కొరత ఏర్పడుతుందని పేర్కొన్నది.

మోడీ పాలనలో దేశంలో ఇప్పటికే తప్పుడు సమాచారం తీవ్రమైన విషయాన్ని సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు చెప్తున్నారు. ఇది భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఏ మాత్రమూ శ్రేయస్కరం కాదని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వాస్తవాలు, అవాస్తవాల విషయంలో అవగాహనను కలిగి ఉండాలని సూచిస్తున్నారు.

సీఈసీ, ఈసీల నియామక చట్టంపై స్టేకి నిరాకరణ

కేంద్రానికి సుప్రీం నోటీసులు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు ఇతర ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించి గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ఆమోదించిన కొత్త చట్టంపై స్టే ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్, గోపాల్ సింగ్‌తో సహా పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ జయా ఠాకూర్ తరఫున సీనియర్ న్యాయవాది వికాష్ సింగ్ వాదనలు వినిపిస్తూ కేంద్రం తీసుకువచ్చిన చట్టం అధికార విభజనకు విరుద్ధమని అన్నారు. ఈ చట్టంపై స్టే విధించాల్సిందిగా కోరారు. అయితే.. కేంద్రం వాదనలు వినకుండా స్టే విధించలేమని తెలుపుతూ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పిటిషన్ కాపీని కేంద్రం తరపు న్యాయవాదికి అందజేయాల్సిందిగా ధర్మాసనం సూచించింది. ఏప్రిల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లు (ఈసీ)లను ఎన్నుకునే అధికారం కలిగిన ప్యానెల్ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని తొలగించడంపై రాజకీయ వివాదం చెలరేగింది. దీనిపై పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ఎన్నికల సంఘానికి నియామకాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి విస్తృత అధికారాలను కల్పించే ఈ చట్టాన్ని రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ యూనివర్సిటీలు

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

- హైదరాబాద్‌లో యువజన దినోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్



యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించాలనే సంకల్పంతో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లోని బోట్స్ క్లబ్‌లో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం యువజన దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సభలో నిరుద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.

స్వామి వివేకానంద బోధనలను యువత అనుసరించి.. వారు ఎంచుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసి జీవితంలో స్థిరపడాలని సూచించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని సంకల్పించినట్టు తెలిపారు. ప్రయివేటు రంగంలో ఉన్న అవకాశాలను కూడా సద్వినియోగించుకోవడానికి యువతకు శిక్షణ అందిస్తామన్నారు. పెద్దఎత్తున జాబ్ మేళాలు నిర్వహించి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగం చిన్నది, పెద్దది కాకుండా, ముందుగా ఉద్యోగంలో చేరి అనుభవం గడించి అంచలంచెలుగా పైకి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం యువజన సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వివిధ సంక్షేమ కార్యక్రమాలను యువత అభ్యున్నతికి చేపడుతున్నామని చెప్పారు.


రాష్ట్ర యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యదర్శి సభ్యశాచి ఘోష్ మాట్లాడుతూ.. వివేకానంద బోధనలు అనుసరణీయమన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ సంచాలకులు డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈనెల 5, 6 తేదీల్లో రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు నిర్వహించి.. ప్రథమ స్థానం పొందిన వారిని జాతీయ యువజన ఉత్సవాలకు పంపించామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించి యువతను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ స్టెప్ జనరల్ మేనేజర్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

దృశ్యం వెనుక వ్యూహం

ప్రధానమంత్రిగారు తన పదకొండు రోజుల ప్రత్యేక "అనుష్టానం" ప్రకటించారు. రామాలయ ప్రాణప్రతిష్ఠకు ఇంకా పదకొండు రోజులే మిగిలి ఉన్నందున ఆయన ఈ "ప్రత్యేక ఆరాధన" చేపడుతున్నట్టు సెలవిచ్చారు! అవును.. రామమందిర ప్రారంభోత్సవానికి సమయం సమీపిస్తోంది. అయోధ్యలో ఆగమేఘాల మీద ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే మోతాదులో విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఇప్పుడు మందిర నిర్మాణం పట్ల, జరుగుతున్న ప్రాణప్రతిష్ఠ పట్ల ఎవరికీ ఏ అభ్యంతరాలూ లేవు. కానీ రాజకీయపక్షాలు మొదలు ఆధ్యాత్మిక పండితుల వరకూ అనేకులు ఆహ్వానాలను తిరస్కరించడంతో పాటు తమ తీవ్ర నిరసననూ తెలియజేస్తున్నారు. ఎందుకు? ఎందుకంటే.. ఈ దేశానికి ఏ మత ప్రమేయమూ లేని పాలనావిధానాన్ని (సెక్యులర్ స్టేట్) నిర్దేశించింది మన రాజ్యాంగం. కానీ నేడు అయోధ్యలో జరుగుతున్నదేమిటి? ఒక ప్రభుత్వ కార్యక్రమంలా, అధికారపార్టీ వేడుకలా ఈ వ్యవహారం సాగుతున్నది. విగ్రహ ప్రతిష్ఠ చేయబోతున్నది ఏ ఆగమశాస్త్ర పండితులో, ఆధ్యాత్మిక ప్రముఖులో కాదు. స్వయంగా ప్రధానమంత్రే అందుకు పూనుకుంటున్నారు. ఒక అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వారికి ఇది తగునా?

మన రాజ్యాంగం ప్రకారం మతాన్ని రాజకీయాలకు వాడుకోవడం అభ్యంతరకరం. కానీ వీరి ఏలుబడిలో అది సర్వసాధారణమైపోయింది. నిన్న కర్నాటక ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తూ ఈ ప్రధానమంత్రే 'జై బజరంగ్ బలి' అంటూ నినాదాలు చేశారు. నేడు ఈ మందిర ఘట్టానికి స్వయంగా తానే సారథ్యం వహిస్తున్నారు. తమ పార్టీ పదాధికారుల సమావేశంలోనూ ఇదే ప్రధాన ఎజెండాగా చర్చించారు. ఈ ఆలయ నిర్మాణంలో తమ పార్టీ పాత్ర ఎలాంటిదో ఇంటింటికీ ప్రచారం చేయాలని ఆదేశించారు. జనవరి 22న ప్రతి ఇంటా రామజ్యోతులు వెలిగించాలని పిలుపునిచ్చారు. 22 తర్వాత పెద్దఎత్తున మందిర్ దర్శన్ అభియాన్‌ను ఎలా కొనసాగించాలో హోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జె.పి.నడ్డా నిర్ణయించారు. ఒక అధికార పార్టీ ఇంత బాహాటంగా మతాన్నే తన అస్తిత్వంగా మార్చుకుంటున్న తీరుకు రాజ్యాంగ నియమాలు, ప్రజాస్వామ్య విలువలూ చిన్నబుచ్చుకుంటున్నాయి.



మతమేదైనా దాన్ని గౌరవించాల్సిందే. అయితే అది పూర్తిగా వ్యక్తిగతం. ప్రభుత్వమే ఒక మతంతో ఐడెంటిఫై కావడం, మతాన్ని రాజకీయాలతో జోడించడం రాజ్యాంగ విరుద్ధం. ఈ కనీస స్పృహలేకుండా ప్రధానమంత్రే కాదు, ముఖ్యమంత్రి సహా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగమంతా ఇప్పుడు ఇదే పనిలో తలమునకలై ఉంది. అంటే అందరికీ సంబంధించిన వేడుక అధికారపార్టీ వేడుకలా, ఒక ప్రభుత్వ కార్యక్రమంలా మారిపోయింది. దీనినే ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ కారణం చేతే ఆహ్వానాలను తిరస్కరిస్తున్నాయి. వీటికి సమాధానం చెప్పలేని అధికార పక్షం వారిని హిందూ వ్యతిరేకులుగా ప్రచారం చేస్తోంది. మరి హిందూ మతపెద్దల విమర్శలకేం సమాధానం చెపుతుంది?

"ఈ రామమందిర ప్రతిష్టాపన శాస్త్ర విరుద్ధం" అని పలువురు శంకరాచార్యులే ఆరోపిస్తున్నారు. హైందవ పురోహితులో ఆగమశాస్త్ర పండితులో చేయాల్సిన పని ప్రధాని ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. నిజమేకదా? మందిరం నిర్మించింది ఆలయట్రస్టు. నిర్మాణానికి ఆదేశించింది సుప్రీంకోర్టు. మరి ప్రధానికేమిటీ సంబంధం? అందుకే హిందూ ధర్మశాస్త్రాలకు వ్యతిరేకంగా ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్నదని ఉత్తరాఖండ్ జ్యోతిర్ మఠాధిపతి అవి ముక్తేశరానంద సరస్వతి అంటున్నారు. పూర్తికాని నిర్మాణంలో విగ్రహ ప్రతిష్టాపన హిందూ మత విరుద్ధమని విమర్శిస్తున్నారు. దీనికి ముందే పూరీ గోవర్ధన్ పీఠానికి చెందిన నిశ్చలానంద సరస్వతి కూడా ఈ ప్రతిష్టాపన హిందూ మత నిబంధనలు, గ్రంథాలకు విరుద్ధంగా జరుగుతున్నదని, పూర్తిగా రాజకీయమయమైపోయిందని ఆరోపించారు. స్వామి భారతీ కృష్ణాజీ, స్వామి సదానంద మహారాజాజీతో సహా శంకరాచార్యులంతా నిర్మాణమే పూర్తి కాకుండా ప్రారంభోత్సవానికి తొందరేమిటని నిలదీస్తున్నారు. రాజ్యాంగ నియమాలే కాదు, హిందూ మత విశ్వాసాలన్నా వీరికి గౌరవించడానికి ఇంతకు మించి ఉదాహరణలేం కావాలీ?

ఆలయ ట్రస్టు కూడా ప్రస్తుతానికి రామాలయంలో మొదటి అంతస్తు, గర్భగుడి మాత్రమే సిద్ధంగా ఉందనీ, వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేస్తామని చెపుతోంది. మరి అప్పుడే ఈ తొందరెందుకు? ఎందుకంటే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి గనక. ఏం చేసైనా తిరిగి అధికారంలోకి రావాలి గనక. అసలే టార్గెట్ 400. పైగా పదేండ్ల తమ పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలి. మరి దానికేం చేయాలీ. గత ఎన్నికల్లో పుల్వామా, బాలాకోట్‌లు ఆయుధాలైనట్టుగా ఈ ఎన్నికల్లోనూ ఒక శక్తివంతమైన ఆయుధం కావాలి. అది భావోద్వేగాలను రగిలించి, ప్రజలను ఏమార్చి ఓట్లను గంపగుత్తగా తమ గుమ్మిలో కుమ్మరించాలి. అందుకు రామమందిరం ఓ తిరుగులేని ఆయుధం కాగలదని ఏలినవారి నమ్మకం. ఇంకేముంది.. రాముడి ఆదర్శాలను సైతం మంటగలుపుతూ ప్రారంభోత్సవానికి కళ్ళు చెదిరే సన్నాహాలు మొదలయ్యాయి. అందువల్ల... ఇప్పుడు దేశంలో ఎన్ని సమస్యలైనా ఉండనీ.. కనిపించాల్సింది ఒకటే దృశ్యం. అది రామమందిర ప్రారంభోత్సవం. అయితే అందులో రాముడి కంటే మోడీ ఎక్కువగా కనిపించాలి. అదీ విశేషం! ఇదే ఈ దృశ్యం వెనుక వ్యూహం. సాక్షాత్తూ శంకరాచార్యులే స్వయంగా చెపుతున్న సత్యం.

> **ఎందుకంటే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి గనక. ఏం చేసైనా తిరిగి అధికారంలోకి రావాలి గనక. అసలే టార్గెట్ 400. పైగా పదేండ్ల తమ పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలి. మరి దానికేం చేయాలీ. గత ఎన్నికల్లో పుల్వామా, బాలాకోట్‌లు ఆయుధాలైనట్టుగా ఈ ఎన్నికల్లోనూ ఒక శక్తివంతమైన ఆయుధం కావాలి. అది భావోద్వేగాలను రగిలించి, ప్రజలను ఏమార్చి ఓట్లను గంప గుత్తగా తమ గుమ్మిలో కుమ్మరించాలి. అందుకు రామమందిరం ఓ తిరుగులేని ఆయుధం కాగలదని ఏలినవారి నమ్మకం.**

మెయిల్ @ నవతెలంగాణ

జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పరితపిస్తూ ఎందరో పాత్రికేయులు నిస్వార్థ సేవలందిస్తున్నారు. వారి నిజ జీవితంలో ఆర్థిక, సమస్యలతో, ఎన్నో ఒడిదుడుకుల నడుమ జీవిస్తూ, అతి కష్టతరంగా వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురిస్తూ నిధులు, నీళ్లు, నియామకాలే లక్ష్యంగా జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెగేసి కొట్లాడిన వర్గాల్లో జర్నలిస్టులు కూడా ముందు వరుసలో ఉన్నా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భావించి, రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులను ఊరించుడే తప్ప చేసిందేమి లేదు. అన్ని వర్గాల అసంతృప్తి కారణంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో 'కారు' బోల్తాపడి పాలన 'హస్త'గతమైంది. అయితే జర్నలిస్టుల సమస్య అంతటితో తీరిపోయిందనుకుంటే అంతకంటే పొరపాటు మరోటి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయా అనే సందేహం లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పథకంతో అందిస్తున్న ఆరు గ్యారెంటీల్లో జర్నలిస్టులకు ప్రత్యేక కోటాను కేటాయించాలి. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను సేకరించి, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం, ఆయా కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు, ప్రతి నెలా గౌరవ వేతనం, జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య, సబ్సిడీ వాహనాలు, బ్యాంకులు, వివిధ కార్పోరేషన్‌లలో ప్రభుత్వ చొరవతో రుణాలు, హెల్త్ కార్డులను పకడ్బందీగా అమలు చేయాలి. బస్సు, రైళ్ల పాసులను మంజూరీ చేస్తూ, వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ వంటి సౌకర్యాలు కల్పించాలి. కొత్త ప్రభుత్వంలోనైనా నిత్యం ప్రజల కోసం పరితపించే జర్నలిస్టులకు కాపాడుకోవాలి.

- ఈదునూరి మహేష్, 9949134467

యువత సవాళ్లను ఎదుర్కోవాలి

నేటి యువతలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులే ఎక్కువగా ఉంటారు. వీరిలో గ్రామీణ ప్రాంతాలు, రైతు, కూలీ కుటుంబాలనుంచి వచ్చిన వారే అధికం. ప్రధానంగా యువత ఐదు ప్రాధాన్యత రంగాలైన చదువు, ఉపాధి, వ్యవస్థాపకత, యువ నాయకత్వం, అభివృద్ధి, ఆరోగ్యం, క్రీడలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నది. యువత అభివృద్ధి చెందడానికి అవసరమైన జ్ఞానం, అవకాశాలను అందించినప్పుడు అభివృద్ధికి సానుకూలశక్తిగా ఉంటుంది. ముఖ్యంగా, యువకులు ఉత్పాదక ఆర్థిక వ్యవస్థలో సహకరించడానికి అవసరమైన విద్య, నైపుణ్యాలను మెరుగుపరచాలి. వారికి మంచి ఆరోగ్యం, విద్య, శిక్షణ భవిష్యత్తును మార్చే అవకాశాల పరంగా అవసరమైన మద్దతు అవసరం. యువత చాలా రకాల సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. వీటిలో ముఖ్యమైనవి నిరుద్యోగం, పేదరికం, అసమానత, ధరల పెరుగుదల, మానసిక ఒత్తిడి, లింగ వివక్ష, వాతావరణ మార్పులు వంటివాటిని ఎదుర్కోవాలి. రెండు తరాల ఆలోచనల మధ్య ఎప్పుడూ చాలా తేడా ఉంటుంది. వారి అభిప్రాయాలు ఒకరినొకరు తిప్పికొట్టే స్థాయికి జనరేషన్ గ్యాప్ పెరిగింది. ఈ కారణంగా తల్లిదండ్రులు, పిల్లల సంబంధం తరచుగా ప్రభావిత మవుతుంది. దీంతో కొంతమంది యువకులు నిరాశకు గురవుతారు. ఈ సమయంలో వారికి సరైన వనరులు, మార్గదర్శకత్వం, మంచి వాతావరణాన్ని అందించడం పాతతరం బాధ్యతగా గుర్తెరగాలి.

- జనక మోహన రావు, 8247045230

బీజేపీ చెప్పుల్లో కాంగ్రెస్ కాళ్లు

అయినను అయోధ్యకు వెళ్లరాదని కాంగ్రెస్ అధిష్టానం ఎట్టకేలకు నిర్ణయించింది, సంతోషం. కొంత మల్లగుల్లాల తర్వాత, పెయిడ్ యాంకర్ల కవ్వింపు వ్యాఖ్యలకు బెంబేలెత్తకుండా కాంగ్రెస్ సరైన నిర్ణయం తీసుకొంది. మతం అన్నది వ్యక్తిగతమని కూడా చెప్పింది. కాని తాను అధికారంలో ఉన్న కర్నాటకలో కాంగ్రెస్ తీరు భిన్నంగా ఉంది. అక్కడ ప్రభుత్వమే మతాన్ని, ప్రభుత్వాన్ని కలగాపులగం చేస్తోంది.



ఎస్. వినయ కుమార్

"అయోధ్యలో రామ మందిరం రావాలి. ఆ కీర్తి బీజేపీకి కాకుండా కాంగ్రెస్‌కు దక్కాలి". ఇది అప్పటి ప్రధాని పివి నరసింహారావు ఎత్తుగడ. ఆయనకు కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి పివిఆర్‌కె ప్రసాద్ తన ఆత్మకథలో వెల్లడించిన విషయం అది. పివిది లోచనో, దురాలోచనో గానీ కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ని దూరం పెట్టింది. బాబ్రి మసీదు కూల్చివేత పాపాన్ని పివి నెత్తికి చుట్టి తాను బయటపడాలని చూసింది. ఆ ప్రయత్నం ఫలించలేదు. ఆ తర్వాత ఎన్నికల్లో బీజేపీకి, అది ఊహించని సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌లో నెహ్రూ కాలం నుండే సాంప్రదాయ వాదులు భారీ సంఖ్యలో ఉన్నారు. నెహ్రూ ఆలోచనలు వేరు. అనేకమంది ఇతర నాయకుల ఆలోచలు వేరు.

> **పట్టణాలకు సుదూరంగా అడవుల్లో బతుకుతున్న ఆదివాసీలను కూడా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టింది. అహ్మదాబాదు నరమేధంలో వారిని వాడుకొంది. ఆదివాసీ అన్నపేరును వనవాసిగా మార్చింది. అనాది నుండి వారంతా అడవుల్లో జీవించలేదని ముస్లిం పాలకుల బలవంతపు మత మార్పిడులను తప్పించుకోవడానికే వారు అడవుల్లోకి పారిపోయారని, అతుకు పడని కొత్త కథను అల్లి తప్పుడు చరిత్ర చెప్పింది. దాడులకు పాల్పడి అటవీ ప్రాంతాల్లో క్రైస్తవ మిషనరీలు చేపట్టిన చదువు చెప్పే పనికి మోకాలడ్డింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలంటే అదే.**

నెహ్రూ తర్వాత కాలంలో లౌకిక విలువలకు కట్టుబడాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌లో క్రమంగా పలుచబడింది. ఫక్తు ఫ్యూడల్ లక్షణాలు కాంగ్రెస్‌ను ముంచెత్తుతూనే ఉన్నాయి.

బీజేపీ గోదాలోకి వెళ్లి ఓడించాలన్న వృథా ప్రయాస నుండి కాంగ్రెస్ ఇప్పటికీ బయటపడలేదు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడనే చూద్దాం. అయోధ్యలో రాముడికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్న రోజున అదే ముహూర్తాన ఆ రాష్ట్రంలో ప్రభుత్వ నిధులు పొందుతున్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని, మహా మంగళ హారతులివ్వాలని సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. లౌకిక విలువలు అంటే అర్థం మతం వ్యవహారాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండరాదు. కాని కాంగ్రెస్ ఆ విలువలను పాటించడానికి భయపడుతోంది. భయంతో బీజేపీ చెప్పుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాళ్లు దూర్చింది. ఆ ఎత్తుగడతో బీజేపీని ఓడించడం సాధ్యమేనా? అన్న ప్రశ్న వేసుకొనే సాహసం కూడా కాంగ్రెస్ చేయలేక పోతుంది. ప్రజల మెప్పుకోసం మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించింది. అలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరిన్ని చేపట్టవచ్చు. అవినీతి లేని చట్టబద్ధ పాలనను అందించవచ్చు. ఆ మార్గం పై దృష్టి పెట్టకుండా తాను కూడా మత రాజకీయాలకు పాల్పడి బీజేపీని ఓడించాలనుకోవడం వృథా ప్రయాసే కాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా.

కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఏది ఏమైనా మేమందరం హిందువులమే కదా" అని వ్యాఖ్యానించారు. శివకుమార్ హిందువు కావచ్చు. సిద్ధరామయ్య హిందువు కావచ్చు. మంత్రి వర్గంలోనూ హిందువులే మెజారిటీ కావచ్చు. కాని వారు అన్ని మతాల ప్రజల చేత ఎన్నికయిన వారు. అన్ని మతాలకు, తరగతులకు ప్రాతినిధ్యం వహించాల్సిన వారు. మతం వ్యక్తిగతం కాని ప్రభుత్వం వ్యక్తిగతం కాదు కదా? అది రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే ప్రభుత్వం పరిపాలన చేయాలన్నది ప్రాథమిక సూత్రం. ఆ సూత్రాన్ని గాలికి వదిలేసి "ఎంతైనా మేమూ హిందువులమే కదా" అని ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ డి.కె. వ్యాఖ్యానించడం లౌకిక విలువల పట్ల ఆ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు చాటదు.

ఈ నిర్ణయానికి ముందు కర్నాటకలో ఒక సంఘటన చోటు చేసుకొంది. 2023 డిసెంబర్ 23న శ్రీకాంత్ పూజారి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతనో ఆటోరిక్షా డ్రైవర్. బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత 1992 లో జరిగిన హింసాకాండలో పాల్గొన్నవాడు. రామమందిరంలో రాముడి ప్రాణప్రతిష్ఠకు ఒక నెల ముందు అరెస్టు జరిగింది. ఇంకేముంది లోక్‌సభ ఎన్నికలు సమీపంలో ఉండగా బీజేపీకి దాని పరివారానికి ఒక సాకు, ఒక ఆయుధం దొరికింది. రామభక్తున్ని, కరసేవకున్ని అరెస్టు చేస్తారా అంటూ ఆందోళనకు దిగారు. ఇది ముస్లింలను సంతృప్తిపర్చే చర్య ముప్ఫై ఏళ్ల క్రితం నాటి కేసును ఇప్పుడు ఎందుకు తిరగదోడారో? అరెస్టు వెనుక ఎవరి హస్తం? ఎవరి ప్రయోజనం ఉందో? గానీ పోలీసుశాఖ మాత్రం దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా పూజారిని అరెస్టు చేసినట్లు చెప్పింది. సహజంగానే బీజేపీ పరివారం ఆ వివరణను పట్టించుకోలేదు.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా ఎక్స్ (గతంలో ట్విటర్) ద్వారా రంగంలోకి దిగారు. పూజారి అరెస్టును సమర్థిస్తూ అతను జూదరి, అక్రమ సారా సరఫరా చేసేవాడు, దాడులకు పాల్పడిన వాడు అని చెప్పారు. హుబ్లీ ధార్వాడ్ ప్రాంతంలో 26 నేరాలకు సంబంధించి అరెస్టు చేసిన 36 మంది జాబితాను కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని నేరాలకు పాల్పడుతున్న వారిని బిజెపి వెనకేసుకొస్తోందని విమర్శించారు. అయినప్పటికీ బీజేపీ నాయకులు అనుమతి లేని ప్రదర్శనలు నిర్వహించి అరెస్టయ్యారు.

అయోధ్యలో పీఠాధీశ్వర్ జగద్గురు పరమహింస ఆచార్య అనే అతను సిద్ధరామయ్య దిష్టిబొమ్మను తగలబెట్టాడు. ఏకంగా కర్నాటకలో ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అయోధ్యలోని సంతులు అరెస్టులకు వ్యతిరేకంగా కర్నాటక యాత్రకు బయల్దేరతారని హెచ్చరించారు. హుబ్లీ దార్వాడ్ ప్రాంతంలో కొందరు "నేను రామ భక్తున్నే నన్ను అరెస్టు చేయండి" అంటూ ప్లకార్డులు కట్టుకొని తిరిగారు. ఈ నేపథ్యంలో 1992 అల్లర్లలో పాల్గొన్న మరో నిందితుడు ధర్మదాస్ పత్రికా గోష్టిని ఏర్పాటు చేసి ఇప్పటి దాకా తమ గురించి బీజేపీ ఎందుకు పట్టించుకోలేదని న్యాయమైన ప్రశ్న వేశారు. పూజారిని అరెస్టు చేసిన పోలీసు అధికారిని సస్పెండ్ చేయాలన్న బీజేపీ డిమాండ్‌ను కర్నాటక ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే ఈ సమయంలోనే తన తండ్రి అనారోగ్యంగా ఉన్నాడంటూ సదరు అధికారి లీవు పెట్టాడు. ఈలోగా కోర్టు పూజారికి బెయిల్ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమనిగింది. ఈ పూర్వ రంగంలో కర్నాటక ప్రభుత్వం గుడుల్లో జనవరి22న మహా మంగళ హారతి ఇవ్వాలని ఆదేశించింది.

అందుబాటులో ఉన్న పురాణాల ప్రకారం, ఆ పురాణాలపై ఆధారపడి తీసిన సినిమాలు, టీవీ సీరియల్ ప్రకారం రాముడు మర్యాద పురుషోత్తముడు, మృదు స్వభావి. మితభాషి, (అయినా వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించి శూద్రుడైన శంబూకుణ్ణి చంపినాడు) మహర్షి వాల్మీకి రాముడిని ఏ రూపంలో చిత్రించారో ఆ రూపాన్ని మార్చడానికి ఎవరూ అంతగా సాహసించలేదు. కృష్ణునితో ఆడుకొన్నట్లు రాముడితో ఆడుకోవడం కష్టం. బీజేపీ పరివారం మాత్రమే ఆ పని చేసింది. రాముడితో రాజకీయాలాడుతోంది. రాముడి స్వభావాన్నే అది పూర్తిగా మార్చేసింది. రాముడు ఎప్పుడూ భుజంపై విల్లుతో చిరునవ్వుతో కన్పిస్తుంటాడు. బీజేపీ వాళ్లు మాత్రమే విల్లు సంధించిన రాముడిని చూపెడ్తుంటారు. వారి నినాదం జై శ్రీరాం ఉచ్చారణలో భక్తి బదులు కసి కన్పిస్తుంది. రామాయణం త్రేతాయుగం నాటిదని చెప్పడం వల్ల రావణుడు బతికిపోయాడు. లేదంటే రావణ బ్రహ్మకు బదులు ముల్లా ములాయం లా రావణుడు కూడా రావణ్ అలీనో, రావణ్ ఖానో అయిఉండేవాడు.

బీజేపీ రామతత్వం పూర్తిగా వేరు. బిల్కిస్ బానో కేసులో గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ప్రదర్శించిన ఆత్రుతలో దాని "రామతత్వం" గమనించవచ్చు. ఘోరమైన నేరానికి పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ప్రభుత్వం రెమిషన్ ఇచ్చింది. కోర్టు ఆదేశాలపై రెమిషన్ ఇచ్చామని ఆ ప్రభుత్వం చెప్పినా దాని ఆత్రుత వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కాకపోదు. అందులోని చట్టవ్యతిరేకతను గుర్తించింది కనుకే గుజరాత్ ప్రభుత్వం తన అధికారాన్ని, విచక్షణను దుర్వినియోగం చేసిందని సుప్రీం కోర్టు చురక పెట్టింది.

> **బీజేపీ పరివారం మాత్రమే ఆ పని చేసింది. రాముడితో రాజకీయాలాడుతోంది. రాముడి స్వభావాన్నే అది పూర్తిగా మార్చేసింది. రాముడు ఎప్పుడూ భుజంపై విల్లుతో చిరునవ్వుతో కన్పిస్తుంటాడు. బీజేపీ వాళ్లు మాత్రమే విల్లు సంధించిన రాముడిని చూపెడ్తుంటారు. వారి నినాదం జై శ్రీరాం ఉచ్చారణలో భక్తి బదులు కసి కన్పిస్తుంది. రామాయణం త్రేత్రాయుగం నాటిదని చెప్పడం వల్ల రావణుడు బతికిపోయాడు. లేదంటే రావణ బ్రహ్మకు బదులు ముల్లా ములాయం లా రావణుడు కూడా రావణ్ అలీనో, రావణ్ ఖానో అయిఉండేవాడు.**



> **కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఏది ఏమైనా మేమందరం హిందువులమే కదా" అని వ్యాఖ్యానించారు. శివకుమార్ హిందువు కావచ్చు. సిద్దరామయ్య హిందువు కావచ్చు. మంత్రి వర్గంలోనూ హిందువులే మెజారిటీ కావచ్చు. కాని వారు అన్ని మతాల ప్రజల చేత ఎన్నికయిన వారు. అన్ని మతాలకు, తరగతులకు ప్రాతినిధ్యం వహించాల్సిన వారు. మతం వ్యక్తిగతం కాని ప్రభుత్వం వ్యక్తిగతం కాదు కదా? అది రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే ప్రభుత్వం పరిపాలన చేయాలన్నది ప్రాథమిక సూత్రం.**

ఈ సమయంలోనే క్రైస్తవుల విషయంలో బీజేపీ మరో నాటకానికి తెరలేపింది. ప్రస్తుతం మణిపూర్‌లో క్రైస్తవుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయింది. మణిపూర్ మండుతుండగానే మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ అధికార హోదాలో క్రిష్టమస్ సందర్భంగా క్రైస్తవులకు విందు ఏర్పాటు చేసి వారితో ఇష్టాగోష్టి జరిపారు. ఏసుక్రీస్తు బోధనలను కొనియాడారు. ఇస్లాం, క్రైస్తవం రెండూ విదేశీ మతాలని వాటికి దేశంలో స్థానం లేదని తాము చేసే వాదనను కాసేపు అటకెక్కించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ ఆడదల్చిన కొత్త నాటకంలోని ఎత్తుగడ ఏమిటో రెండు రోజుల్లోనే తేలిపోయింది. కేరళలో 200 మంది క్రైస్తవులు తాము బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కేరళలో స్నేహ యాత్ర చేయబోతున్నట్లూ వెల్లడించారు.

వనవాసి కళ్యాణ ఆశ్రమం పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో క్రైస్తవులపై చర్చీలపై బీజేపీ దాడులు చేసింది. అడపాదడపా అలాంటి సంఘటనల వార్తలు ఇప్పటికీ వస్తుంటాయి. ఆ దాడుల గురించి ప్రధానిని ఆయన క్రైస్తవ మిత్రులు ప్రశ్నించారో లేదో తెలియదు. ఒడిషాలో సామాజిక కార్యకర్త గ్రాహం స్టెయిన్‌ను, చిన్నారులైన ఆయన ఇద్దరు పిల్లలను వ్యానుకు గొళ్లెంపెట్టి సజీవంగా దహనం చేసిన ఘోరకృత్యం గురించి క్రైస్తవ మిత్రులు మాట మాత్రమైనా ప్రస్తావించారో లేదో తెలియదు. బహిరంగంగా మాత్రం ఎలాంటి ప్రకటనా రాలేదు. పట్టణాలకు సుదూరంగా అడవుల్లో బతుకుతున్న ఆదివాసీలను కూడా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టింది. అహ్మదాబాదు నరమేధంలో వారిని వాడుకొంది. ఆదివాసీ అన్నపేరును వనవాసిగా మార్చింది. అనాది నుండి వారంతా అడవుల్లో జీవించలేదని ముస్లిం పాలకుల బలవంతపు మత మార్పిడులను తప్పించుకోవడానికే వారు అడవుల్లోకి పారిపోయారని, అతుకు పడని కొత్త కథను అల్లి తప్పుడు చరిత్ర చెప్పింది. దాడులకు పాల్పడి అటవీ ప్రాంతాల్లో క్రైస్తవ మిషనరీలు చేపట్టిన చదువు చెప్పే పనికి మోకాలడ్డింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలంటే అదే. ఆదివాసీలను క్రైస్తవులు ముస్లింలపై రెచ్చగొట్టింది. చదువు వల్ల వారు చైతన్య వంతులు కాకుండా చేసింది. అలాంటి బీజేపీ వాస్తవ రూపాన్ని ప్రజల ముందు ఉంచి ఎండగట్టాలి. దానికి బదులు కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుడుల్లో మహా మంగళహారతులకు పిలుపు నిచ్చింది. బీజేపీ చెప్పుల్లో తన కాళ్లు దూర్చి దాన్ని ఓడిం చాలనుకొంటోంది.

సెల్ : 9989718311

గాజా: అంతులేని యుద్ధం!

కొత్త సంవత్సరం 2024లోనూ గాజాలో సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) ప్రకటించాయి. హమాస్‌ను పూర్తిగా నిర్మూలించే వరకు గాజాలో యుద్ధం కొనసాగి తీరుతుందని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పదే పదే చెబుతూ వస్తున్నారు. ఈజిప్ట్‌తో వున్న గాజా సరిహద్దును ఇజ్రాయిల్ నియంత్రిస్తుందని కూడా ఆయన చెప్పారు. అంటే మొత్తంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్‌కు పూర్తి నియంత్రణ వుంటుంది. గాజా స్ట్రిప్‌లో మూడు మాసాల పాటు వైమానిక, పదాతి, నావికా దళ ఆపరేషన్లు కొనసాగిన తర్వాత కూడా హమాస్‌ను ఇజ్రాయిల్ సాయుధ బలగాలు నిర్మూలించలేక పోయాయి. లేదా హమాస్ కార్యకర్తలు ప్రదర్శించే ప్రతిఘటనను అంతం చేయలేకపోయాయి. అంటే హమాస్‌ను సైనిక బలగాలు నిర్మూలించలేవన్నది వాస్తవం. ఒక వేళ సైనికపరంగా ఓడించినా, ఏదో ఒక రూపంలో మళ్లీ తలెత్తడం ఖాయం.

గాజాలో పూర్తిగా జాతి ప్రక్షాళన జరిగేలా చూడాలన్నదే ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ అంతులేని యుద్ధం వెనుక గల అసలు లక్ష్యం. ఇరుకుగా వుండే ఈ సన్నని ప్రాంతంలో ఎవరూ నివసించకుండా చూడాలని భావిస్తోంది. గాజా నుండి పాలస్తీనియన్లందరినీ తరిమికొట్టి, ఆకలితో మాడ్చి చంపాలని చూస్తోంది. పాలస్తీనా ప్రజల వరకు, ఈ విపత్తు 1948లోనే ప్రారంభమైంది. ఇంకా కొనసాగుతునే వుంది.అక్టోబరు 7 నుండి, ఇప్పటి వరకు (డిసెంబరు మూడో వారం వరకు) గాజాపై ఇజ్రాయిల్ దాదాపు 29 వేల బాంబులతో దాడులు జరిపింది. ఇరాక్‌లో అమెరికా బాంబు దాడులతో దీన్ని పోల్చి చూసినట్లైతే ఇరాక్‌లో 2004-2010 మధ్య కాలంలో 3678 బాంబులను మాత్రమే వేశారు. 85శాతం మంది ప్రజలు ఇప్పటికే నిర్వాసితులయ్యారు. డిసెంబరు 12న ప్రపంచ బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం, 77 శాతం ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, పార్కులు, కోర్టులు, లైబ్రరీలతో సహా 72 శాతం పౌర భవనాలు, 68 శాతం కమ్యూనికేషన్ వసతులు, గాజాలోని పారిశ్రామిక జోన్ యావత్తూ ఇజ్రాయిల్ దురాక్రమణలో తుడిచి పెట్టుకుపోయాయి. గత 88 రోజులుగా సాగుతున్న ఈ మారణహోమంలో 22 వేల మందికి పైగా మరణించారు. అంటే ప్రతిరోజూ దాదాపుగా 250 మంది చనిపోయారన్నమాట. వీరిలో దాదాపు 90 మంది వరకు చిన్నారులే వున్నారు.

గాజా నుండి పాలస్తీనా ప్రజలను సమూలంగా నిర్మూలించాలన్న ప్రకటిత లక్ష్యంతో ఇజ్రాయిల్ సాయుధ బలగాలు ఒక పద్ధతి ప్రకారం సాగిస్తున్న ఊచకోతకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. ఇదేమీ అతిశయోక్తితో చెబుతున్నది కాదు, మితవాద ప్రభుత్వంలోని మంత్రులు దీని గురించి బహిరంగంగానే ప్రకటించారు. ఈ ఘర్షణకు పరిష్కారంగా పాలస్తీనా పౌరులందరూ వలస వెళ్ళిపోవాలని యూదు తీవ్రవాద జాతీయ భద్రతా మంత్రి బెన్-గివిర్, ఆర్థిక మంత్రి స్మాటిచ్‌లు పిలుపిచ్చారు. గాజా ప్రజలు వలస వెళ్లిపోవడాన్ని ప్రోత్సహించడంపై దఅష్టి కేంద్రీకరించేందుకు ఈ యుద్ధం ఒక అవకాశాన్ని కల్పించిందని బెన్-గివిర్ వ్యాఖ్యానించారు. స్మాటిచ్ కూడా దీన్ని సమర్థించారు. గాజా ప్రజలు స్వచ్ఛందంగా వలస వెళ్ళేలా ప్రోత్సహించాల్సి వుందంటూ ఆయన కూడా మాట్లాడారు. సెటిల్‌మెంట్లను ఏర్పాటు చేయడంతో పాటు గాజా స్ట్రిప్ భూభాగాన్ని ఇజ్రాయిల్ శాశ్వతంగా తన అదుపులో వుంచుకుంటుందని జోస్యం చెప్పారు. ఉత్తర సినారు ప్రాంతం (ఈజిప్ట్‌కు సమీపాన గల) పాలస్తీనియన్లకు ఆశ్రయం పొందడానికి ఎంత మంచి ప్రాంతమో అంటూ ఇజ్రాయిల్ మీడియాలో చర్చలు కూడా జరుగుతున్నాయి.



పాలస్తీనా వ్యతిరేక ఆపరేషన్‌ను విస్తృతంగా చేపట్టడానికి నెతన్యాహు మితవాద ప్రభుత్వం, అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడిని అవకాశంగా తీసుకుంది. వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంలో పాలస్తీనియన్లపై దాడులను ఉధృతం చేసిన తీరు చూస్తే ఇది స్పష్టమవుతోంది. ఇజ్రాయిల్ ఆర్మీ దాడుల్లో, సెటిలర్లు జరిపిన దాడిలో వెస్ట్‌బ్యాంక్‌లో 300మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. 4,700 మందికి పైగా అరెస్టయ్యారు, నిర్బంధించబడ్డారు. పాలస్తీనా రైతులు వ్యవసాయ కార్యకలాపాలు చేపట్టకుండా నిలువరించారు. వారి ఆలివ్ చెట్ల దిగుబడులను కోసుకోనివ్వకుండా అడ్డగించారు. వారి భూములను, ఇళ్ళను లాక్కున్నారు. వెస్ట్ బ్యాంక్ అంతటా 7 లక్షలమంది ఇజ్రాయిలీ సెటిలర్లు అక్రమంగా నివాసాలను ఏర్పరచుకున్నారు. అక్కడి పాలస్తీనీయులను బంటుస్థాన్ తరహా ప్రాంతాలకు బలవంతంగా తరిమేస్తున్నారు. 'బంటుస్థాన్' లనేవి దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష ప్రభుత్వం పెత్తనం చేసినప్పుడు ఉనికిలో వుండేవి. ఈ ప్రాంతాలు కటిక దారిద్ర్యానికి, వెనుకబాటుతనానికి, వర్ణవివక్షకు నిలువెత్తు సాక్ష్యంగా వుండేవి. ఇప్పుడు పాలస్తీనీయులు అటువంటి దుర్భర స్థితికి నెట్టబడ్డారు.

ప్రభుత్వ ఆదేశాలతో జరిగే మారణకాండ, జాతి ప్రక్షాళన చర్యలతో ఇజ్రాయిల్ ముందుకు సాగగలుగుతోందంటే దానికి ప్రధాన కారణం అమెరికా సామ్రాజ్యవాదం ఇందుకు పూర్తి మద్దతును అందించడమే. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 150 దేశాలు ఓటు వేసినా, ఈ దిశగా అస్సలు ఎలాంటి కదలిక లేదు. భద్రతా మండలిలో ఇటువంటి తీర్మానాలన్నింటినీ అమెరికా వీటో చేయడమే ఇందుకు ప్రధాన కారణం. మూకుమ్మడి హత్యాకాండను సాగించడానికి ఒకపక్క ఇజ్రాయిల్‌కు మారణాయుధాలను, మందుగుండు సామగ్రిని అందిస్తూ, మరోపక్క గాజాలో పౌర మరణాలను తగ్గించడం గురించి అమెరికా నయవంచనతో మోసపూరితంగా మాట్లాడుతోంది.

ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లకు అందచేయాల్సిన 10.6 కోట్ల డాలర్ల సహాయ ప్యాకేజీ అమెరికన్ కాంగ్రెస్‌లో స్తంభించిన నేపథ్యంలో బైడెన్ ప్రభుత్వం డిసెంబరు మాసంలోనే రెండుసార్లు ఇజ్రాయిల్‌కు అత్యవసర ఆయుధాల అమ్మకాలను ఆమోదించింది. 10.6 కోట్ల డాలర్లకు పైగా మొత్తం విలువ చేసే 14 వేల రౌండ్ల ట్యాంక్ మందుగుండు అమ్మకాలను మొదటిసారిగా ఆమోదించారు. దాని తర్వాత రెండోసారి అత్యవసరంగా 14.75 కోట్ల డాలర్ల విలువ చేసే పరికరాల అమ్మకాలను ఆమోదించారు. వీటిలో ఇజ్రాయిల్ అప్పటికే కొనుగోలు చేసిన 150 ఎంఎం షెల్స్‌ను ఉపయోగించడానికి అవసరమైన పరికరాలు ఫ్యూజులు, చార్జర్లు, ప్రైమర్లు వంటివి వున్నాయి. ఐక్యరాజ్య సమితి నిర్వహించే పాఠశాలలు, ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, పిల్లలు, ఆరోగ్య సిబ్బందిని చంపడానికి ఈ షెల్స్‌ను ఉపయోగిస్తున్నారు. గాజాలో సాగుతున్న మారణకాండ, ఊచకోత పట్ల అమెరికా పూర్తి ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. ఇజ్రాయిల్, అమెరికా సామ్రాజ్యవాదం మధ్యగల సంబంధాన్ని అర్థం చేసుకోలేకపోతే పాలస్తీనియన్ల జాతి ప్రక్షాళన ప్రక్రియ గురించి అర్థం చేసుకోలేం. సెటిలర్, వలసవాద దేశంగా ఇజ్రాయిల్ మనుగడ సాగిస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదం పూర్తి స్థాయి మద్దతుతో దశాబ్దాలుగా అది మరింతగా బలపడుతోంది. ఇజ్రాయిల్ మాదిరిగా మరే ఇతర దేశానికి కూడా అమెరికా ఇంతలా ఆయుధాలను అందచేస్తూ, ఆర్థికంగా మద్దతివ్వలేదు. కేవలం అమెరికా జోక్యం కారణంగానే ఈజిప్ట్‌తో మొదలుపెడితే, ఒక దాని తర్వాత మరొకటిగా అరబ్ దేశాలన్నీ పాలస్తీనా ప్రయోజనాలను మోసగించడం ద్వారా ఇజ్రాయిల్‌తో శాంతి, సహకారానికి ప్రయత్నిస్తూ వచ్చాయి.

లౌకిక అరబ్ జాతీయవాద శక్తులను ఎదుర్కొనడానికి, ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలకు వెసులుబాటు కల్పిస్తూ, రాజకీయ, సామాజిక మార్పును వ్యతిరేకించే రాజ్యాలు (రియాక్షనరీ కింగ్‌డమ్), షేక్‌లకు అమెరికా ఆసరాగా నిలిచింది. వీటిలో తాజాది అబ్రహమ్ ఒప్పందాలు. అరబ్ దేశాల పాలకులు పాలస్తీనియన్లను కించపరిచినప్పటికీ అరబ్ దేశాల ప్రజలు మాత్రం ఎన్నడూ పాలస్తీనాకు తమ మద్దతును, సంఘీభావాన్ని వీడలేదు. మొత్తంగా అరబ్ ప్రాంతంలో గాజా ప్రజలకు పెద్ద ఎత్తున మద్దతును అందిస్తూ ప్రస్తుతం తలెత్తిన ఈ తిరుగుబాటు, ఆందోళనలు అమెరికా-ఇజ్రాయిల్ కూటమి ఏం చేసినా, పాలస్తీనా ప్రజల పోరాటం ఎన్నడూ కూడా ఏకాకి కాదు, అణచివేతకు గురవదని స్పష్టం చేస్తున్నాయి. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయిల్ బలగాలు, హిజ్బుల్లా మధ్య ఘర్షణలు, ఎర్ర సముద్రంలో అన్సార్ హుతి దాడులు ఉధృతం కావడంతో ప్రాంతీయ ఘర్షణలు మరింత విస్తరిస్తున్నాయనడానికి ఇవి కొన్ని సంకేతాలు. ఈ చర్యల ఫలితంగా తలెత్తే పర్యవసానాలు ప్రస్తుతమున్న భౌగోళిక, రాజకీయ సమతుల్యతను దెబ్బతీయవచ్చు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

> **గాజా నుండి పాలస్తీనా ప్రజలను సమూలంగా నిర్మూలించాలన్న ప్రకటిత లక్ష్యంతో ఇజ్రాయిల్ సాయుధ బలగాలు ఒక పద్ధతి ప్రకారం సాగిస్తున్న ఊచకోతకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. ఇదేమీ అతిశయోక్తితో చెబుతున్నది కాదు, మితవాద ప్రభుత్వంలోని మంత్రులు దీని గురించి బహిరంగంగానే ప్రకటించారు. ఈ ఘర్షణకు పరిష్కారంగా పాలస్తీనా పౌరులందరూ వలస వెళ్ళిపోవాలని యూదు తీవ్రవాద జాతీయ భద్రతా మంత్రి బెన్-గివిర్, ఆర్థిక మంత్రి స్మాట్రిచ్‌లు పిలుపిచ్చారు. గాజా ప్రజలు వలస వెళ్లిపోవడాన్ని ప్రోత్సహించడంపై దలష్టి కేంద్రీకరించేందుకు ఈ యుద్ధం ఒక అవకాశాన్ని కల్పించిందని బెన్-గివిర్ వ్యాఖ్యానించారు. స్మాట్రిచ్ కూడా దీన్ని సమర్థించారు. గాజా ప్రజలు స్వచ్ఛందంగా వలస వెళ్ళేలా ప్రోత్సహించాల్సి వుందంటూ ఆయన కూడా మాట్లాడారు.**

వరి దిగుబడి తగ్గితే కాంగ్రెస్ దే బాధ్యత

పోచారం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వరి దిగుబడి తగ్గితే దానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల నీటి వృథా కాకుండా సద్వినియోగం చేయడం ద్వారా 30 లక్షల టన్నుల వరి ధాన్య ఉత్పత్తి రెండు కోట్ల టన్నులకు పెరిగిందని తెలిపారు. అనేక ప్రాజెక్టుల కింద రెండో పంట మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆరోపణలు చేయడం తప్ప ఆలోచన లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల కింద నీటిని సకాలంలో విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నదని తెలిపారు. కాళేశ్వరంలో రిజర్వాయర్లు, మిడ్ మానేరు, నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ వరకు నీటిని వాడుకోవచ్చని చెప్పారు. మహారాష్ట్ర కోయినా ప్రాజెక్టు నుంచి 30 టీఎంసీల నీటిని తీసుకురావాలని ప్రభుత్వం ప్రతిపాదించడం అనాలోచిత చర్య అని విమర్శించారు. 1,300 కిలోమీటర్ల దూరం నుంచి30 టీఎంసీలు నీటిని వదిలితే ఇక్కడికి వచ్చే సరికి 15 టీఎంసీలు కూడా రావని స్పష్టం చేశారు.

'రామ మందిరం' ఆహ్వానం అందలేదు : అఖిలేష్ యాదవ్

లక్నో : అయోధ్యలో ఈ నెల 22న జరగనున్న రామమందిరం వేడుకకు సంబంధించిన ఆహ్వానం వ్యక్తిగతంగానీ, కొరియర్ ద్వారాగానీ తమకు అందలేదని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ శుక్రవారం స్పష్టం చేశారు. 'వారు (బీజేపీ, ఆర్ఎస్ఎస్) మమ్మల్ని అవమానిస్తున్నారు. మాకు ఎలాంటి ఆహ్వానం అందలేదు. మేం ఏదైనా కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు, తెలిసిన వారినే ఆహ్వానిస్తాం. అపరిచితులను ఆహ్వానించం' అని అన్నారు.

ఆదిత్య ఎంప్రెస్ టవర్స్ ఫ్లాట్ ఓనర్స్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ లిమిటెడ్
రి.నం TAB-344, షేక్‌పేట, హైదరాబాద్.

జనవరి 21, 2024న ఉదయం 10.00 గంటలకు హైదరాబాద్ షేక్‌పేటలోని ఆదిత్య ఎంప్రెస్ టవర్స్ జనరల్ బాడీ మీటింగ్ జరగనుంది.

ఎజెండా:
1. లీగల్ అండ్ కోఆపరేటివ్ ఆఫీస్ అప్డేట్స్.
2. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి ఆడిటెడ్ ఫైనాన్షియల్స్ మరియు ఇతర ఆర్థిక సమీకరణల సమర్పణ.
3. ఆమోదం కొరకు తీర్మానాలు.
a. పెయిడ్-అప్ కార్పస్ కొరకు వడ్డీ క్రెడిట్.
b. బిల్డర్ ద్వారా చెక్కు డ్రా చేయబడితే కార్పస్ రీఫండ్ చేయండి.
c. సెప్టెంబర్ 2021 నుంచి GBM యొక్క ₹ 12Lacs క్యాపెక్స్ ని క్రిటికల్ క్లబ్ హౌస్ కు తిరిగి కేటాయించండి పునరుద్ధరణలు మరియు మెరుగుదలలు.
d. 22% తక్కువ పన్ను రేటును పొందడం కొరకు AETFOCMSL యొక్క రిజిస్ట్రేషన్ 115BAD తో ముందుకు సాగండి.

Sd/- డా. సయ్యద్ అబ్దుల్ హకీం, అధ్యక్షుడు
ఆదిత్య ఎంప్రెస్ టవర్స్ ఫ్లాట్ ఓనర్స్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ లిమిటెడ్,
షేక్‌పేట, హైదరాబాద్ - 500008

సీపీఎస్‌ను రద్దు చేయండి

- ఉప ముఖ్యమంత్రికి సీపీఎస్‌టీఈఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా దాదాపు రూ.200 కోట్ల వరకు ఉద్యోగులకు చెల్లిస్తుందని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేస్తే రూ.200 కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వానికి తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ సొమ్ముతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. ఉద్యోగులకు జీపీఎఫ్ ఖాతా తెరవడం వల్ల ఉద్యోగులు జమ చేసుకున్న సొమ్మును వారు ఉద్యోగ విరమణ వరకు వినియోగించుకోచుకునే అవకాశముందని తెలిపారు. ఉద్యోగులకు గుదిబండగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్‌టీఈఏ నాయకులు టివి ప్రసాద్, నాగేశ్వరరావు, వెంకట్ నారాయణరెడ్డి, రామంచ రవీందర్, ప్రకాశ్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కోర్టులో నేడు వాదనలు వినిపించనున్న ఇజ్రాయిల్

జెనీవా : పాలస్తీనియులపై చేపడుతున్న నరమేథంపై ఐరాస అత్యున్నత న్యాయస్థానం (ఐసిజె)లో ఇజ్రాయిల్ శుక్రవారం వాదనలు వినిపించనుంది. పాలస్తీనీయులను తుడిచిపెట్టే లక్ష్యంతోనే ఇజ్రాయిల్ మారణకాండ చేపట్టిందని దక్షిణాఫ్రికా డిసెంబర్‌లో ఐసిజెలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌ను తక్షణమే దాడిని నిలిపివేయాలని ఆదేశించే అత్యవసర చర్యలను చేపట్టాలని గురువారం న్యాయమూర్తులను కోరింది. ఇజ్రాయిల్ వైమానిక, భూతల దాడులతో గాజాను శిథిలం చేసింది. పాలస్తీనా ఆరోగ్య అధికారుల ప్రకారం.. 23,000 మందికి పైగా మరణించారు. గాజా ప్రజలను ఊచకోత కోయాలనే లక్ష్యంతోనే దాడులు చేపట్టిందని వాదించింది.

మారణహోమం వాదనలను ఇజ్రాయిల్ తిరస్కరించింది. ఇవి నిరాధారమైనవని పేర్కొంది.

ఏడేండ్ల తరువాత ఏఎన్-32 యుద్ధవిమానం శకలాల గుర్తింపు

న్యూఢిల్లీ : 29 మందితో అదృశ్యమైన భారత వాయు సేన (ఐఏఎఫ్)కు చెందిన ఏఎన్-32 రవాణ యుద్ధవిమానం శకలాలను దాదాపు ఏడేండ్ల తరువాత చెన్నైకు సమీపంలో బంగాళాఖాతంలో గుర్తించారు. ఈ విషయాన్ని ఐఏఎఫ్ శుక్రవారం వెల్లడించింది. 2016, జులై 22న చెన్నై నుంచి పోర్ట్ బ్లెయిర్‌కు వెళుతున్న ఏఎన్-32 అదృశ్యమయింది. ఈ సమయంలో ఈ విమానంలో ఆరుగురు సిబ్బందితో సహా మొత్తం 29 ఉన్నారు. అప్పటి నుంచి వివిధ విమానాలు, నౌకలు ద్వారా గాలింపు చర్యలు చేపట్టినా ఏఎన్-32 అచూకీని గుర్తించలేకపోయారు. అయితే తాజాగా అటానమస్ అండర్ వాటర్ వెహికల్ (ఎయువి) ద్వారా మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్‌సైన్సెస్ అధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఒటి) విమానం అచూకీని గుర్తించిందని ఐఎఎఫ్ తెలిపింది. చెన్నై తీరానికి సుమారు 310 కిలోమీటర్లు (140 నాటికల్ మైల్స్) దూరంలో సుమారు 3.5 కిలో మీటర్లు లోతున ఎఎన్-32 శకలాలను గుర్తించారు.

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425
Email ID: loanfirst@homefirstindia.com

homefirst — We'll take you home

స్వాధీనతా ప్రకటన

రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) కింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (చట్టం నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇచ్చినట్లుగా దీని సంబంధిత తేదీలపై జారీచేసిన డిమాండ్ నోటీసు అనుసరించి, సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజుల్లో బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని/ రుణగ్రహీతలను కోరబడుచున్నది. మీరు/ రుణగ్రహీతలందరూ, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినందున, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) నియమాల క్రింద దాని రూల్స్‌తో చదువబడే హక్కులను సంక్రమించిన అధికారాలను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** కలిగియుంది మరియు వినియోగిస్తుంది. దిగువ పేర్కొన్నట్లు సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన యొక్క ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదినాటికి పూర్తి బాకీపడినమొత్తం(రూ.లో)	స్వాధీనతా తేది
1.	అంకతి పల్లవి, అంకతి జనార్దన్	హైదర్‌షాకోట్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ 500091 వద్దగల ఈబెస్ టవర్స్‌గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లో సర్వే నెం.35/పార్ట్‌లోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.402	05-01-2023	13,40,354	10-01-2024
2.	కొండల శ్రీనివాస్, కొండల లత	శ్రీనివాసపురం కాలనీ, కర్మాన్‌ఘాట్ గ్రామం, సరూర్‌నగర్, రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి ఎల్. బి.నగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500074 వద్దగల బ్లాక్ నెం.6, వార్డు నెం.8లోని సర్వే నెం.(పాత సర్వే నెం.57పార్ట్)లోని ఫ్లాట్ నెం.216 వెస్ట్‌పార్ట్ (సదరన్ సైడ్).	07-06-2022	18,84,512	08-01-2024
3	సాతురి ఉత్తేజ, తొగరి మోహన్	ఫ్లాట్ నెం.15(వెస్టర్న్ పార్ట్), సర్వేనెం.6/ఎ, గంధంగూడ గ్రామం పీరంచెరువు జీపీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500075	03-11-2023	18,88,312	09-01-2024
4	లక్ష్మీ దోమకొండ, దోమకొండ శివకుమార్	ఇంటి నెం.ఎస్ఐటి నెం.6-43-045, ఫ్లాట్ నెం.12, ఆనంద్‌నగర్ కాలనీ, న్యూబోయిన్‌పల్లి గ్రామం, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500011	03-11-2023	10,08,751	09-01-2024
5	బ్రహ్మయ్యా చారి కె, శోభా కమ్మరి	ఇల్లు నెం.12-2-394, అయ్యప్ప కాలనీ, బండ్లగూడ గ్రామం, ఉప్పల్‌మండలం, ఎల్‌బి నగర్ మునిసిపాలిటీ కింద, హైదరాబాద్, తెలంగాణ-500068	03-11-2023	9,48,927	09-01-2024
6	సయ్యద్ ఇస్తేకర్, రిసియా బేగం	ఇల్లు నెం.12-1-1119/2, శాంతినగర్, నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్, తెలంగాణ, హైదరాబాద్, 500017	03-11-2023	12,46,459	09-01-2024
7	సుద్దబందు వెంకటేష్, సుద్దమందు వీరేష్ కుమార్	ఫ్లాట్ నెం.99పార్ట్, సర్వే నెం.234/4 (న్యూ) పాత సర్వే నెం.234/7, జల్పల్లి గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్, తెలంగాణ-500077	03-11-2023	23,48,404	09-01-2024
8	నరుల కిషోర్, నరుల లావణ్య	ఫ్లాట్ నెం.16 సౌత్ ఈస్ట్ పార్ట్, సర్వే నెం.73, బోడుప్పల్ గ్రామం& మునిసిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా హైదరాబాద్, తెలంగాణ-500039	03-11-2023	19,84,351	09-01-2024
9	షకేరా బేగం, షేక్ ఘౌసియా బేగం	ఫ్లాట్ నెం.ఐ-101, ఎస్.ఎస్.మంజిల్, ఫ్లాట్ నెం.17&18, ఇంటి నెం.3-110/8/3/డి/1 పై నిర్మించినది, సర్వే నెం.92/ఇఇ మరియు 93/ఇఇ, యెర్రకుంట, కొత్తపేట గ్రామం మరియుగ్రామ పంచాయతీ, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500005.	03-11-2023	21,26,388	09-01-2024

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, పై పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీతలు/హామీదారులు మరియు **సాధారణ ప్రజలను** ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, పై పేర్కొన్న ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులు లేదా అందులోని ఏదేని భాగంతో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌తో ఏదేని లావాదేవీలు జరుపుట అనునది పూర్తిగా చెల్లించు వరకు దానిపై తదుపరి వడ్డీతో చెల్లింపుల ప్రాతిపదిక ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్లపై ఎగువ పేర్కొన్న మొత్తాలను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్ విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించ వలసిందిగా కోరబడుచున్నది.

తేది: 13-01-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కరిపేద విలాస్ రెడ్డి/ కె.సత్యనారాయణ రెడ్డి/ LBHYD00003462276	ఆస్తికి సంబంధించి ఆస్తి షెడ్యూల్ ప్రకారం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.403, నాలుగో అంతస్తు "సుభాష్ రెసిడెన్సీ" దీని యొక్క ప్లింత్ ఏరియా 1100చ.అ. (కామన్ ఏరియాస్‌తో పాటుగా) మరియు సెల్లార్‌లో కారు పార్కింగ్, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 40చ.గ. లేదా 33.44చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 1200చ.గ. లేదా 1003చ.మీ. ఫ్లాట్ నెం.128,127,126,107,108&109, సర్వే నెం.774ఎ, 775ఎ, 788& 789. కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం యొక్క హద్దులు: ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెంబర్లు 129&106, తూర్పు:30'-0" వెడల్పు రోడ్డు, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు, పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.403, నాలుగో అంతస్తు, హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టుస్కై, పడమర: కారిడార్ మరియు మెట్లు/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:09-01-2024	04.07.2023 Rs. 9,10,780.00/-	హైదరాబాద్
2.	శ్రీనివాస మూర్తి మునివెంకటప్ప/ రవీందర్ కంబెం/ HPHYD00041267924/ LBHYD00003299370	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.98తో కూడిన స్థలం, విస్తీర్ణం 150చ.గ. "నీలగిరి ఎస్టేట్" ప్రాజెక్ట్, సర్వే నెంబర్లు 75,77,78,79,96&100/2, రాంపల్లి గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) లేఅవుట్ ప్లాన్‌లో పేర్కొనబడింది మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.97, దక్షిణం: ఫ్లాట్ నెం.99, తూర్పు:40'వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.101, షెడ్యూల్ స్థలం ఎ యొక్క హద్దులు: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం ఎ.9.32గుంటలు, సర్వే నెం.100/2, రాంపల్లి గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) మరియు హద్దులు: ఉత్తరం: హుడా ఆమోదించబడిన లేఅవుట్, దక్షిణం: సర్వే నెం.100/1, తూర్పు: యమ్నాపేట్ గ్రామం యొక్క హద్దు, పడమర: పొరుగువారి యొక్క స్థలం& 30 అడుగుల వెడల్పు రోడ్డు, షెడ్యూల్ స్థలం యొక్క 'బి' యొక్క వివరాలు: స్థలం యొక్క విస్తీర్ణం ఎ.0.14గుంటలు, సర్వే నెం.75,77,78,79 & 96 యొక్క భాగం, రాంపల్లి గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) మరియు హద్దులు: ఉత్తరం: హుడా ఆమోదిత లేఅవుట్ & 60'వెడల్పు రోడ్డు, దక్షిణం: పి.బిక్షపతి& ఇతరులకు చెందిన స్థలం, తూర్పు: విక్రేతలకు చెందిన సర్వే నెం.100/2లోని స్థలం, పడమర: షెడ్యూల్ స్థలం 'సి' యొక్క పొరుగువారి యొక్క స్థలం యొక్క వివరణ, షెడ్యూల్ సి ఆస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం ఎ.10.06గుంటలు, సర్వే నెంబర్లు 75,77,78,79,96&100/2, రాంపల్లి గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా) మరియు హద్దులు: ఉత్తరం: హుడా ఆమోదిత లేఅవుట్ & 60'వెడల్పు రోడ్డు, దక్షిణం: 100/1, తూర్పు: యమ్నాపేట్ గ్రామం యొక్క గ్రామ సరిహద్దు, పడమర: పొరుగువారి యొక్క స్థలం & 30అడుగుల వెడల్పు రోడ్డు/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:09-01-2024.	17.08.2023 Rs. 37,44,044.00/-	హైదరాబాద్
3.	ప్రసాద్ మద్ది/ లక్ష్మి ప్రసన్న గుండెబోయిన/ LBHYD00005912013/ LBHYD00005912035/ LBHYD00005919232	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.501, ఐదో అంతస్తు, "లక్ష్మి నివాస్" కాంప్లెక్స్, జిహెచ్ఎంసి ఇంటి నెం.5-5-94/215/ 501, దీని యొక్క ప్లింత్ ఏరియా 770చ.అ. (కామన్ ఏరియాస్‌తో పాటుగా) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 35చ.గ. మొత్తం విస్తీర్ణం 622.00 చ.గ. లేదా 520.00చ.మీ. ఫ్లాట్ నెం.215, సర్వే నెంబర్లు 52 నుంచి 57, 69 మరియు 70, లేఅవుట్ ప్లాన్ హుడా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రిఫరెన్స్ నెంబర్ 4778/80/ ఆమోదం/హుడా ద్వారా ఆమోదించబడింది, తేది:03-07-1980, హిల్స్ కాలనీ, సాహెబ్‌నగర్ కుర్ద్ గ్రామం, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎల్‌బి నగర్ మున్సిపల్ సర్కిల్, జిహెచ్ఎంసి మరియు హద్దులు: మొత్తం స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: 25'వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.216, తూర్పు: ఫ్లాట్ నెం.214, పడమర:30'వెడల్పు రోడ్డు, మొత్తం ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.502, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఆస్తి యొక్క వివరాలు: పైకప్పు యొక్క స్వభావం: ఆర్సీసీ స్థలం యొక్క విస్తీర్ణం: 35చ.గ. (యుడిఎస్) ప్లింత్ ఏరియా:770చ.అ. / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:09-01-2024.	24.08.2023 Rs. 29,80,451.00/-	హైదరాబాద్
4.	పాశం మహీధర్/ లీలా ప్రియాంక/ LBHYD00005728376/ LBHYD00005814764	ఆస్తికి సంబంధించి 3బిహెచ్‌కె రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నెం,105, మున్సిపల్ జిహెచ్ఎంసి డోర్ నెం.1-75/డిఎ/105 (పిటిఐఎన్.1209954758) గ్రౌండ్ ఫ్లోర్, సూపర్ బిల్టప్ ఏరియా 2746చ.అ. కామన్ ఏరియాతో కలుపుకొని, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 76చ.గ. (మొత్తం విస్తీర్ణం 4029చ.గ.) అన్ని అప్పుటెనన్సెస్, ఈస్‌మెంట్స్, లిబర్టీలు, ప్రివిలేజ్‌లు తదితరమైనవి మరియు సెల్లార్‌లో రెండు పార్కింగ్ స్థలాలు, సర్వే నెం.45/1, 'డి' చిరునామా, గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెం.45/1&2కు పక్కన ఉన్న స్థలం మరియు 40 అడుగుల రోడ్డు ఫ్లాట్‌నెం.47, దక్షిణం: ఎస్‌సిసి అర్బన్ ప్రాజెక్ట్ సర్వే నెం.46లో పేర్కొనబడింది, తూర్పు: సర్వే నెం.53లో పక్కకు ఉన్న స్థలం, పడమర: సర్వే నెం.45/1&2కు పక్కకు ఉన్న స్థలం, ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టుస్కై, దక్షిణం: కటౌట్& ఫ్లాట్ నెం.102, తూర్పు: కటౌట్& ఫ్లాట్ నెం.106, పడమర:కారిడార్& ఫ్లాట్ నెం.104/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:10-01-2024.	25.08.2023 Rs. 61,83,592.00/-	హైదరాబాద్
5.	కర్ర క్రిష్ణ వేణి/ కర్ర అనిల్ కుమార్/ LBHYD00005716232/ LBHYD00005820582	ఆస్తి యొక్క షెడ్యూల్‌కు సంబంధించి ఆస్తి:ఎ, ఖాళీస్థలం యొక్క విస్తీర్ణం 1727.88చ.గ. లేదా 1444.507చ.మీ. సర్వే నెం.120/పార్ట్, కొంపల్లి గ్రామం& మున్సిపాలిటీ, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,తెలంగాణ రాష్ట్రంమరియు ఏరి యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెం.120భాగంలోని స్థలం, దక్షిణం: పొరుగువారైన సర్వే నెం.120భాగంలోని బిఆర్‌కె రాజు స్థలం, తూర్పు: 40'వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం, ఆస్తి యొక్క షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.406, నాలుగో అంతస్తు, దీని యొక్క ప్లింత్ ఏరియా 1555.5చ.అ. (కామన్ ఏరియాస్‌తో కలుపుకొని) కారు పార్కింగ్ స్లాట్ నెం.3, దీని యొక్క ప్లింత్ ఏరియా 171.02చఅ దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం 62.85చ.గ. (మొత్తం స్థలం విస్తీర్ణం 1727.88చ.గ.) "ఓం శ్రీ పెరల్" ఓపెన్ , స్థలం యొక్క సర్వే నెం.120/పార్ట్, కొంపల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, దుండిగల్ గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: మెట్లు మరియు దారి/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:09-01-2024.	17.08.2023 Rs. 54,50,760.00/-	హైదరాబాద్
6.	చేకూరి ఆనంద్‌పాల్/ చెరుకూరి శాంతిశ్రీ LBHYD00005048765/ LBHYD00005056798	(లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి యొక్క డాక్యుమెంట్లలోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.385లోని రెసిడెన్షియల్ నివాసం, విస్తీర్ణం 200.0చ.గ. దీని యొక్క ప్లింత్ ఏరియా 880.0చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ (ఆర్సీసీ) సర్వే నెం.41/1, 41/3, 42, 43, 57, 58 మరియు 59, ప్రణయ్ వాటర్ ఫ్రంట్ సిటీ మురహరపల్లి గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.392, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.384, పడమర: ఫ్లాట్ నెం.386/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:09-01-2024.	25.08.2023 Rs. 26,75,305.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 12 జనవరి,2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు నంబరు: యు67190ఎంహెచ్2007పిఎల్‌సి74287
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా: 7వ అంతస్తు, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025.
T: +91 22-66303030. F: +911 22-66303223, www.jmfinancialarc.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

ఏదైతే, పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లింపు తేదీ నాటికి కాంట్రాక్చువల్ రేటున వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. దానికనుగుణంగా, మార్చి 29, 2023 (ఇందు తదుపరి "అసైన్‌మెంట్ అగ్రిమెంట్"గా పేర్కొనబడును)నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఆధారంగా షార్పస్ యాక్ట్ యొక్క నియమాల క్రింద, **అరణ్య ట్రస్ట్ (ఇందు తదుపరి "జెఎంఎఫ్ఎఆర్‌సి"గా పేర్కొనబడును)** యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు వ్యవహరిస్తు, **జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** పేరున దానిపై అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీతోపాటు దాని దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేటెడ్‌తోపాటు రుణగ్రహీతలకు చెందిన వాణిజ్య ఆస్తుల అసైన్యగా **పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో దీవాన్ హౌసింగు ఫైనాన్సు కార్పొరేషను లిమిటెడు). రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్టు ఎన్ఫోర్స్‌మెంటు రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబు సెక్షను (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని జెఎంఎఫ్ఎఆర్‌సి యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏదేని లావాదేవీలు జరుపుట అనునది, చెల్లింపు తేదీ వరకు దానిపై వడ్డీతో ఇందు దిగువ పేర్కొన్న మొత్తాలను జెఎంఎఫ్ఎఆర్‌సికు చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్సు విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబు-సెక్షను (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారుల పేరు	సెక్యూర్డు అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేదీతో మొత్తాలు	స్వాధీనతా తేది
1	**రోహిణి వ్యాపరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)** నివాస చిరునామా: ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. ఆఫీసు చిరునామా: ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. ఆస్తి చిరునామా: ఫ్లాట్ నం.10, 11, 17 & 18, వార్డు నం.2, బ్లాక్ నం.3, న్యూ నాగోల్ కాలనీ, నాగోల్ గ్రామం, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035. **విద్యా సాగర్ రెడ్డి ముద్దసాని ముద్దసాని (సహ-రుణగ్రహీత-1)**, ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. **రమాదేవి ముద్దసాని (సహ-రుణగ్రహీత-2)** ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. **అపూర్వ రెడ్డి అనతుల (హామీదారు-1):** ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. **మకరంద్ ముద్దసాని (హామీదారు-2)**, ఇ.నం. 11-13-793, రోడ్ నం.2, గ్రీన్ హిల్స్ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. **లోన్ అకౌంట్ నంబరు: 0850004004,** బ్రాంచి పేరు: **హైదరాబాద్-కూకట్‌పల్లి.**	న్యూ నాగోల్ కాలనీ, నాగోల్ గ్రామం, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035 వద్ద వార్డు నం.2, బ్లాక్ నం.3 లో ఫ్లాట్ నం.లు 10 విస్తీర్ణం 179 చ.గ.లు, ఫ్లాట్ నం.11 విస్తీర్ణం 179చ.గ.లు, ఫ్లాట్ నం.17 విస్తీర్ణం 179చ.గ.లు& ఫ్లాట్ నం.18 విస్తీర్ణం 179 చ.గ.లు, పూర్తి విస్తీర్ణం 716చ.గ.లు గల ల్యాండ్ యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.9& 19, దక్షిణం: ఫ్లాట్ నం.లు 12&16, తూర్పు: 25'-0 వెడల్పు రోడ్డు, పడమర: 25'-0" వెడల్పు రోడ్డు.	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేదీతో మొత్తాలు: డిమాండ్ నోటీసు తేది: **29.08.2023,** చెల్లింపునాటికి కాంట్రాక్చువల్ రేటున వడ్డీ మరియు దానిపై వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు 31.07.2023 నాటికి **రూ.1,35,01,658/-. ఎన్‌పిఎ తేది: 09.12.2022.**	09-01-2024

ప్రదేశం: నాగోల్, హైదరాబాద్
తేది: 09.01.2024

సం/- అధీకృత అధికారి,
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, అరణ్య ట్రస్ట్ యొక్క దీని సామర్థ్యపు ట్రస్టీగా వ్యవహరిస్తున్నది.

డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యూనల్ III
6వ అంతస్తు, అడిషినల్ కార్యాలయం భవనం, శాస్త్రి భవన్, హడ్డోస్ రోడ్డు, నుంగంబక్కం, చెన్నై-600006

TRC No.667/2023 | Dated: 06-01-2024

ఇ-వేలం విక్రయం
(ఆర్‌డిడిబి అండ్ ఎఫ్ఐ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 25 మరియు 29 తో చదువుతూ సెకెండ్ షెడ్యూల్ టు ది ఇన్‌కంట్యాక్స్ యాక్ట్, 1961 యొక్క రూల్ 52(2) క్రింద)

క్రింద పేర్కొన్న ఆస్తులను "ఎక్కడ ఉంది మరియు ఉలాగే/ఐది ఏమిటో/ఫిర్యాదు లేకుండా" ప్రాతిపదికన ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయం జరుగును. మెసెర్స్.కంధేరి ఫ్రూట్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన వెబ్‌సైట్ : https://www.bankeauctions.com మరియు ఓ.ఓ.నం.68/ 2013 లో బ్యాంక్ ఆఫ్ బరోడకు 31.12.2023 నాటికి చెల్లించవలసిన రూ.4,77,82,215/- (నాలుగు కోట్ల డెబ్బై ఏడు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే) 6 ఇతరుల కొరకు రికవరీ మరియు టిఆర్‌సి నం.403/2022 లో రూ.46,90,70,894/- (నలభై ఆరు కోట్ల తొంభై లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు డిఆర్‌సి నం.139/2019 లో రూ.5,31,38,460/- (ఐదు కోట్ల ముప్పై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే) 31.12.2023 నాటికి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయిలు.

ఆస్తి వివరణ

అంశం నం.1

ఎ.పి., చిత్తూరు జిల్లా, బాలాజీ తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సత్యవీడు రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, సత్యవీడు తాలూక, చిన్నఎట్టిపక్కం గ్రామం వద్ద మామిడి తోటతో స్థలం, ఎస్.నం.లు. 96-ఎ, 88-2, 96-సి, 94-1బి, 96-బి, 100-బి, 88-1 కొలిచే **27.50** ఎకరాలు.

శ్రీమతి. కవితకు చెందిన 1-(ఎ) : ఎస్.నం.88/1 స్థలం విస్తీర్ణం 4.67 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : ఎస్.నం.88/2లో స్థలం, **తూర్పు** : ఎస్.నం.102లో స్థలం, **పడమర** : ఎస్.నం.96లో స్థలం.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(బి) : ఎస్.నం.94/1-బి స్థలం విస్తీర్ణం : 3.34 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : పొంతవక్కం రోడ్డు, **దక్షిణం** : కెనాల్ మరియు రవీంద్రన్ మరియు ఇతరుల స్థలం, **తూర్పు** : కెనాల్ మరియు పోరంబోకు, **పడమర** : శ్రీ.రామచంద్రన్ మరియు ఇతరుల సొంత స్థలం మరియు కామన్ పాసేజ్.

శ్రీమతి.కవిత కు చెందిన 1-(సి) : ఎస్.నం.88/2 స్థలం విస్తీర్ణం : 1.85 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : ఎస్.నం.88/1లో స్థలం, **దక్షిణం** : ఎస్.నం.98 లో స్థలం, **తూర్పు** : ఎస్.నం.101 లో స్థలం, **పడమర** : ఎస్.నం.96 లో స్థలం.

శ్రీమతి. కవితకు చెందిన 1-(డి) : ఎస్.నం.100-బి-స్థలం విస్తీర్ణం : 2.24 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : ఎస్.నం.101లో స్థలం, **దక్షిణం** : ఎస్.నం.100ఎ లో స్థలం, **తూర్పు** : ఎస్.నం.102 లో స్థలం, **పడమర** : ఎస్.నం.98 లో స్థలం.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(ఇ) : ఎస్.నం.96-సి స్థలం విస్తీర్ణం : 5.40 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : ఎస్.నం.96ఎ స్థలం, **తూర్పు** : ఎస్.నం.88/1 లో స్థలం, ప్రస్తుతం శ్రీమతి. కవిత సొంతం, **పడమర** : ఇరిగేషన్ కెనాల్.

శ్రీ.కె.మదన్ మోహన్ కు చెందిన 1-(ఎఫ్) : ఎస్.నం.96-బి స్థలం విస్తీర్ణం : 5.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : ఎస్.నం.96/ఎ, **దక్షిణం** : తేవరం సొంత స్థలం, **తూర్పు** : జయకుమార్ సొంత స్థలం, **పడమర** : ఇరిగేషన్ కెనాల్ పోరంబోకు.

శ్రీ.కె.మదన్‌మోహన్ కు చెందిన 1-(జి) : ఎస్.నం.96-ఎ స్థలం విస్తీర్ణం : 5.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : ఎస్.నం.96/సి, **దక్షిణం** : ఎస్.నం.96/బి లో సెవెంతియ సొంత స్థలం, **తూర్పు** : ఎస్.నం.88/2 లో స్థలం, **పడమర** : ఇరిగేషన్ కెనాల్.

అంశం : 2

మెసెర్స్.దండముడి అన్నని ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన : ఎ.పి., కృష్ణాజిల్లా, పుట్రెల గ్రామం వద్ద మామిడి తోట తో స్థలం కొలిచే 50..37 ఎకరాలు.

1) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో ఆర్ఎస్.నం.709 విస్తీర్ణం 4.56 ఎకరాలు. **హద్దులు : ఉత్తరం** : వేమిరెడ్డిపల్లి గ్రామం యొక్క సరిహద్దులో రోడ్డు, **దక్షిణం** : మాదపాటి రామిరెడ్డి మరియు కె.గణపతి రెడ్డి స్థలం, **తూర్పు** : మద్దిరెడ్డి సీతారామిరెడ్డి మరియు మద్దిరెడ్డి ప్రభాకరరెడ్డి స్థలం, **పడమర** : కె.సత్యనారాయణరెడ్డి స్థలానికి వెళ్లడానికి 3 గజాల వెడల్పు మార్గం.

2) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధిలో 23.80 ఎకరాలు. ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 2.39 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : జి.శ్రీనివాసరావు మామిడి తోట, **దక్షిణం** : 3 గజాల వెడల్పు మార్గం, **తూర్పు** : మండపాటి రామిరెడ్డి మరియు శ్రీనివాస రెడ్డి మామిడి తోట, **పడమర** : పులగం లక్ష్మీకాంతం మామిడి తోట.

3) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధిలో 23.80 ఎకరాలు. ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 2.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : కొప్పుల సత్యనారాయణ రెడ్డి స్థలం, **దక్షిణం** : 3 గజాల వెడల్పు మార్గం, **తూర్పు** : పులగం లక్ష్మీకాంతమ్మ మామిడి తోట, **పడమర** : మండపాటి రామిరెడ్డి మరియు ఇతరులు.

4) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 3.58 ఎకరాలు., ఆర్.ఎస్.నం.711/2 విస్తీర్ణం : 2.79 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : వీరం వెంకటేశ్వరరావు మరియు రాములు స్థలం, **దక్షిణం** : రేగళ్ల సీతారామిరెడ్డి మామిడి తోట, **తూర్పు** : రేగళ్ల సీతారామిరెడ్డి మామిడి తోట, **పడమర** : దండముడి అన్నని ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసిన స్థలం.

5) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం ఆర్.ఎస్.నం.711/1 విస్తీర్ణం : 3.20 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : నారెడ్ల మాధవి మామిడితోట, **దక్షిణం** : నారెడ్ల సత్యనారాయణ రెడ్డి మామిడి తోట, **తూర్పు** : దండముడి అన్నని ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసిన స్థలం, **పడమర** : నారెడ్ల శైలజ మామిడి తోట.

6) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 5.88 ఎకరాలు., ఆర్.ఎస్.నం.709 విస్తీర్ణం : 1.32 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : వేమిరెడ్డిపల్లి సరిహద్దు, **దక్షిణం** : ఆర్ఎస్.నం.707లో దండముడి అన్నని ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జి.శ్రీనివాసరావు నుండి కొనుగోలు చేసిన మామిడి తోట, **తూర్పు** : దండముడి అన్నని ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జి.శ్రీనివాసరావు నుండి కొనుగోలు చేసిన మామిడి తోట, **పడమర** : కొప్పుల లక్ష్మారెడ్డి మామిడి తోట.

7) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 8.61 ఎకరాలు., ఆర్.ఎస్.నం.710 విస్తీర్ణం : 6.25 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : మద్దిరెడ్డి సీతారామిరెడ్డి, మొదలైనవారు, **దక్షిణం** : పి.నాగరత్నం స్థలం, **తూర్పు** : మద్దిరెడ్డి దామోదరరెడ్డి స్థలం, **పడమర** : కొప్పుల రామమోహన్‌రెడ్డి నుండి నేరెడ్ల సత్యనారాయణ రెడ్డి ద్వారా కొనుగోలు చేసిన స్థలం.

8) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 8.61 ఎకరాలు., ఆర్.ఎస్.నం.710 విస్తీర్ణం : 2.36 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : పంచినారాయణ స్థలం, **దక్షిణం** : నారెడ్ల సత్యనారాయణ రెడ్డికి అమ్మిన స్థలం, **తూర్పు** : నారెడ్ల మాధవి ద్వారా కొనుగోలు చేయబడిన స్థలం, **పడమర** : మద్దిరెడ్డి దామోదర రెడ్డి మరియు ప్రభాకరరెడ్డి స్థలం.

9) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో ఆర్.ఎస్.నం.710 విస్తీర్ణం :4.50 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : పంచి నారాయణ మొదలైనవారి స్థలం, **దక్షిణం** : రేగళ్ల కృష్ణారెడ్డి మామిడి తోట, **తూర్పు** : వీరంకి రాములు మామిడి తోట, **పడమర** : నారెడ్ల సత్యనారాయణ రెడ్డి మరియు నారెడ్ల శైలజ కు అమ్మిన స్థలం.

10) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం :2.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : కొప్పుల మల్లారెడ్డి పంచి నారాయణ మొదలైనవారి స్థలం, **దక్షిణం** : కొప్పుల లక్ష్మారెడ్డి స్థలం, **తూర్పు** : నారెడ్ల శైలజ స్థలం, **పడమర** : 2 గజాల ప్రైవేటు స్థలం మరియు 4 గజాల కామన్ పాసేజ్.

11) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 23.80 ఎకరాలు., ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 1.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : ఎస్.సత్యనారాయణరెడ్డి మామిడి తోట స్థలం, **దక్షిణం** : సత్యనారాయణ రెడ్డి స్థలం కొంత మేరకు మరియు 4 గజాల వెడల్పు మార్గం కొంత మేరకు, **తూర్పు** : ఎస్.శైలజ మామిడి తోట, **పడమర** : మండపట్టి రామిరెడ్డి మామిడి తోట.

12) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 34.00 ఎకరాలు., ఆర్.ఎస్.నం.710 విస్తీర్ణం : 10.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : నారెడ్ల శైలజ ద్వారా కొనుగోలు చేసిన స్థలం, **దక్షిణం** : నారెడ్ల శైలజ మామిడితోట కొంత మేరకు మరియు మాదపట్టి రామిరెడ్డి మామిడితోట కొంత మేరకు, **తూర్పు** : రాగళ్ల కృష్ణారెడ్డి మామిడి తోట, **పడమర** : కె.బుచ్చిరెడ్డి స్థలం.

13) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 34.00 ఎకరాలు., ఆర్.ఎస్.నం.710 విస్తీర్ణం : 6.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : మెస్సెర్స్.దండముడి అన్నని ప్రై.లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేసిన నారెడ్ల శైలజ స్థలం, **దక్షిణం** : రేగళ్ల సీతారామిరెడ్డి స్థలం, **తూర్పు** : రేగళ్ల సీతారామిరెడ్డి స్థలం, **పడమర** : కొప్పుల లక్ష్మారెడ్డి స్థలం.

14) ఎ.పి., కృష్ణాజిల్లా, విస్సన్నపేట తాలూక లోని పుట్రెల గ్రామం మరియు పంచాయతీలో మామిడి తోటతో స్థలం మొత్తం బయట పరిధి 23.80 ఎకరాలు., ఆర్.ఎస్.నం.707 విస్తీర్ణం : 2.00 ఎకరాలు., **హద్దులు : ఉత్తరం** : కొప్పుల సత్యనారాయణరెడ్డి మామిడి తోట, **దక్షిణం** : 3 గజాల వెడల్పు మార్గం, **తూర్పు** : గోలి శ్రీనివాసరావు మామిడి తోట, **పడమర** : గోలి శ్రీనివాసరావు మామిడి తోట.

మొత్తం : 50.37 ఎకరాలు.

అంశం నం.3

మెస్సెర్స్.కందేరి ఫ్రూట్ ప్యాక్ ప్రై.లిమిటెడ్ కు చెందిన : ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పుత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా పరిధిలో ఉన్న నారాయణవనం మండలం, సముదాయం గ్రూప్, కాశీమిట్ట గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న ఎస్.నం.392/1 లో కలిగి ఉన్న ఫ్యాక్టరీ, స్థలం మరియు భవనంతో విస్తీర్ణం 12.23 ఎకరాలు. **హద్దులు : ఉత్తరం** : సర్వే నం.లు. 390 మరియు 393లో రోడ్డు మరియు స్థలం, **దక్షిణం** : ఎస్.నం.400/2ఎ లో ఆస్తి, **తూర్పు** : ఎస్.నం.394 మరియు 395 లో ఆస్తి, **పడమర** : ఎస్.నం.391లో ఆస్తి.

ఇ-వేలం తేది మరియు సమయం	**21.02.2024 (బుధవారం) ఉ.11.00 గం. మరియు 12.00 గం.** అమ్మకం ముగిసే వరకు ఒక్కొక్కటి 3 నిమిషముల అపరిమిత పొడిగింపుతో
అప్‌సెట్ ధర	**అంశం నం.1 : రూ.4,00,00,000/-** (నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే) **అంశం నం.2 : రూ.5,00,00,000/-** (ఐదు కోట్ల రూపాయలు మాత్రమే) **అంశం నం.3 : రూ.3,50,00,000/-** (మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
బయానా మొత్తం	అప్సెట్ ధర యొక్క 10 శాతం
ఇఎమ్‌డితో బిడ్ ఫారం సమర్పణకు చివరి తేది	"ది రికవరీ ఆఫీసర్, డిఆర్‌టి-3, చెన్నై" కు అనుకూలంగా క్రెడిట్ కరెంట్ ఎకౌంట్ నం.**163302000000200**, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, కెథెడ్రల్ శాఖ, చెన్నై-600 002. శాఖ కోడ్ : 0109; ఐఎఫ్ఎస్‌సి కోడ్ : **IOBA0000109** కు ఇఎమ్‌డితో **EFT/NEFT/RTGS** ద్వారా **19.02.2024 (శుక్రవారం)**న లేదా అంతకు ముందు బదిలీ చేయగలరు.
బిడ్ గుణకము	అంశం నం.1 : రూ.5,00,000/- అంశం నం.2 : రూ.5,00,000/- అంశం నం.3 : రూ.5,00,000/-
ఆస్తి తనిఖీ	అంశం నం.1 మరియు 3 కొరకు 29.01.2024 (సోమవారం) ఉ.11.00 గం. నుండి మ.3.00 గం. మరియు అంశం నం.2 కొరకు (31.01.2024)

ఏ పరిస్థితులలోనైనా భౌతిక రూపంలో వేలం ట్రిబ్యునల్ ఆమోదించబడదు మరియు ఎటువంటి విచారణలు స్వీకరించబడవు.

పై వేలం మరియు ఇ-వేలం బిడ్ ఫారమ్ మరియు డిక్లరేషన్ ఫారమ్ మరియు వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల గురించి ఇతర వివరాలు వెబ్‌సైట్ : **https://www.bankeauctions.com** లో అందుబాటులో ఉన్నాయి/ సర్వీస్ ప్రొవైడర్ సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ.ప్రభాకరన్-7418281709,** ఆస్తి వివరాలు, ఏవైనా ఉంటే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇంటర్నేషినల్ బిజినెస్ శాఖ,** నం.45, మూర్ వీధి, 4వ అంతస్తు, చెన్నై-600 001 నుండి పొందగలరు. (సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ.వివేక్ రమేష్ కుల్కర్ణీ, బ్యాంక్ ఆఫ్ బరోడ యొక్క చీఫ్ మేనేజర్ (సెల్ నం.: 9620429007) ఇ మెయిల్ : madove@bankofbaroda.com** మరియు **శ్రీ.వినోద్ కుమార్, డిప్యూ.మేనేజర్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ (సెల్ నం.9940656723)** సంప్రదించవచ్చు.

(రమేష్ మన్నార్)
రికవరీ ఆఫీసర్



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,950	▲	120
22 క్యారెట్లు	57,700	▲	100
కిలో వెండి	77,500	-	---



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	87
రిటైల్ (లైవ్)	రూ.	109
స్కిన్‌తో	రూ.	158
స్కిన్‌లెస్	రూ.	180

పార్లమెంట్ ఎన్నికల్లో అమిత్ రెడ్డి పోటీ

- వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదు : చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో నా తనయుడు అమిత్ రెడ్డి పోటీలో ఉంటాడని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. నల్లగొండ లేదా భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తాడని తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలన్నారు. మిషన్ భగీరథ పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేక ఏఎంఆర్పీకి నీరు రావడం లేదన్నారు. ఈ సంవత్సరం ప్రతి పంటా బాగా దెబ్బతిన్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 14 లోక్‌సభ స్థానాలు గెలుస్తామనడం సహజమన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థనూ చులకనగా చూడొద్దని.. సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలిపై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు లాంటి రాజకీయాలు తెలంగాణలోకి రావద్దని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామన్నారు.

భువనగిరి రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- లంచం తీసుకుంటూ పట్టుబడిన జిల్లా అధికారి సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం లంచం తీసుకుంటూ జిల్లా అధికారి సురేందర్ రెడ్డి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పోచంపల్లి మండలం కప్రాయిపల్లికి చెందిన ప్రవీణ్‌కుమార్ నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ కోసం దరఖాస్తు చేయగా.. జిల్లా రవాణాశాఖ అధికారి రూ.12 వేలు లంచం డిమాండ్ చేశారు. మరోసారి కలవగా రూ.5000 ఇస్తేనే నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ చేస్తానని చెప్పడంతో అతను ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ సూచనలో భాగంగా శుక్రవారం ప్రవీణ్ కుమార్ రూ.5000 తీసుకొని జిల్లా రవాణా కార్యాలయానికి వెళ్లాడు. సురేష్, అనిల్‌కు ఇవ్వాలని సురేందర్‌రెడ్డి చెప్పడంతో వాళ్లకు డబ్బులు ఇచ్చాడు. వారు ఆ డబ్బులను జిల్లా అధికారి సురేందర్ రెడ్డికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పలు ఫైళ్లను పరిశీలించి సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కార్యాలయంతో పాటు సురేందర్ రెడ్డి హైదరాబాదు హబ్సిగూడలోని ఆయన ఇంటిపై దాడులు చేసినట్టు ఏసీబీ నల్లగొండ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. సురేందర్‌రెడ్డిని హైదరాబాదు లోని ఏసీబీ కోర్టుకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధమున్న మల్లికార్జున్, సిబ్బంది, ఏజెంట్లు పరారీలో ఉన్నట్టు తెలిసింది.

వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలి

- ఎమ్మెల్యేకు గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నేతల వినతి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రి భువనగిరి జిల్లాలో డీడీలు తీసిన గొల్ల, కురుమలకు నగదు బదిలీ ద్వారా ప్రభుత్వం వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహా, మద్దెపురం రాజు కోరారు. జీఎంపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. గొంగడి బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 342 మంది లబ్దిదారులు రూ.43,750 చొప్పున మొత్తం రూ.1,49,62,500 యాక్సిస్ బ్యాంక్ యాదాద్రి జిల్లా కలెక్టర్ ఖాతాలో నగదు జమ చేశారని, 8 నెలలుగా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇంకా 13,715 మంది లబ్దిదారులకు గొర్రెలు అందాల్సి ఉందన్నారు. వారందరికీ నగదు బదిలీ ద్వారా గొర్రెలు పంపిణీ చేయాలని, 50 ఏండ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నర్సింహ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జోగు శ్రీనివాస్, కొండె శ్రీశైలం, ఎల్లముల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

వైద్యారోగ్యశాఖ మంత్రిని కలిసిన ఫార్మా సొసైటీ సభ్యులు

- అవకతవకలపై చర్యలకు వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఫార్మా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర, సేవలు చాలా ప్రధానమైనవని మంత్రి కొనియాడారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో అవకతవకలు, కరప్షన్ ప్రాక్టీసెస్, ఫేక్ ఫార్మసీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో అవకతవకలు, ఫార్మసిస్టుల సమస్యల గురించి మంత్రికి విన్నవించారు. అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ఆనంద్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ కల్యాణ్ తదితరులు ఉన్నారు.

హౌతీ స్థావరాలపై అమెరికా, బ్రిటన్ వైమానిక దాడి



అమెరికా, బ్రిటన్‌ల వాయుసేనలు యెమెన్‌లోని హౌతీ నియంత్రిత ప్రాంతాలపైన బాంబుల వర్షం కురిపించాయి. గాజాలో పాలస్తీనా ప్రజలపైన ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననంపైన నిరసన తెలపటంలో భాగంగా హౌతీ మిలిటెంట్లు ఎర్ర సముద్రంలో రవాణా నౌకలపైన దాడులు చేస్తున్నారు. ఎర్ర సముద్రంలో నౌక రవాణా సజావుగా సాగేందుకు అమెరికా, బ్రిటన్ తమ తమ నౌకాదళాలను ఎర్ర సముద్రంలో మోహరించాయి. యమెన్‌లోని 60 హౌతీ స్థావరాలపైన అమెరికా, బ్రిటన్‌ల నౌకాదళాలు భీకరంగా దాడులు చేశాయి.

యెమెన్ పైన అమెరికా నాయకత్వంలో జరిగిన దాడులను ఇరాన్, సోవియట్ యూనియన్లు ఖండించాయి. యెమెన్‌పైన జరుగుతున్న ఈ దాడులు యెమెన్ సార్వభౌమాధికారంపైన జరుగుతున్న దాడిగా తాము భావిస్తున్నామని, ఇలా దాడులు చేయటం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి నాస్సర్ కనాని ప్రకటించారు. లెబనాన్‌లోని ప్రముఖ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా కూడా ఈ దాడులను ఖండించింది. ఎర్ర సముద్రంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘర్షణలకు నేపథ్యం ఇలా ఉంది.

హౌతీ మిలిటెంట్లు ఎర్ర సముద్రంలోని నౌకా మార్గాల పై పెద్ద ఎత్తున మిస్సైళ్లను, డ్రోన్లను ప్రయోగించారు. ఇది చాలా సంక్లిష్టమైన దాడి అని, అయినప్పటికీ తాము తిప్పికొట్టామని అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ పెంటగన్ ప్రకటించింది. మధ్యప్రాచ్యం, మధ్య ఆసియాల్లో అమెరికా కార్యకలాపాలను నిర్వహించే యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) వివరించినట్టు మంగళవారంనాడు అనేక యాంటీ షిప్ మిస్సైళ్లను, డ్రోన్లను దక్షిణ ఎర్ర సముద్రంలోకి యెమెన్‌లోని హౌతీ నియంత్రిత ప్రాంతం నుంచి ప్రయోగించటం జరిగింది. 18 డ్రోన్లను, రెండు క్రూయిజ్ మిస్సైళ్లను, ఒక బాలిస్టిక్ మిసైల్‌ను అమెరికన్ ఎఫ్-18 యుద్ధ విమానాలు, అమెరికా, బ్రిటిష్ యుద్ధనౌకలు కూల్చివేశాయని అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

నవంబర్ 19 నుంచి ఎర్ర సముద్రంలోని వాణిజ్య నౌకలపైన హౌతీ మిలిటెంట్లు 26సార్లు దాడి చేశారు. గాజాలో పాలస్తీనా వాసులపైన ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను ఆపేవరకూ తాము ఇజ్రాయిల్ వాణిజ్య నౌకలపైన దాడులు చేస్తూనే ఉంటామని హౌతీ మిలిటెంట్లు ప్రకటించారు. ప్రపంచ వాణిజ్యంలో ఎర్ర సముద్రానికి వ్యూహాత్మక ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో 10శాతం చమురు ఎగుమతులు, ఒక ట్రిల్లియన్ డాలర్ల విలువైన సరుకులు ఇరుకైన బాబ్ ఎల్-మన్డేబ్ జలసంధి గుండా నౌకల ద్వారా రవాణా అవుతాయి.

ఈ సంక్షోభం కారణంగా ప్రపంచంలోని 10 అత్యంత పెద్దవైన నౌకా రవాణా కంపెనీ ల్లో ఏడు కంపెనీలు సూయజ్ కాలువ, ఎర్ర సముద్రం మార్గం గుండా తమ నౌకలను నడపటాన్ని నిలిపివేశాయి. ఇలా నిలిపివేయటం వల్ల నౌకా రవాణా దక్షిణ ఆఫ్రికాను చుట్టి రావటం జరుతుంది. దానితో నౌకలు గమ్యం చేరటా నికి మరో వారం, పది రోజులు అదనంగా పయనించ వలసిన పరిస్థితి ఏర్పడింది. ఇలా జరగటం వలన రవాణా చార్జీలు మూడు రెట్లు పెరుగుతాయి. గాజా లోకి మానవతా సహాయాన్ని అనుమతించనంత కాలం, ఇజ్రాయిల్ గాజా పై దాడులను ఆపనంత కాలం అమెరికా ఎంతగా బల ప్రయోగం చేసి నా తాము ఎర్ర సముద్రం గుండా పయ నించే రవాణా నౌకలపై దాడులను చేస్తూనే ఉంటా మని హౌతీలు బహిరంగంగా ప్రకటించారు.

నిర్వహణ, మరమ్మతులు సమర్ధవంతంగా పూర్తి చేయండి

వినియోగదారుల శ్రేయస్సే మొదటి ప్రాధాన్యత : టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న వేసవి, రబీ పీక్ సీజన్లలో ఏర్పడే అధిక విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేలా పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సీజీఎం, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో శుక్రవారం సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారుల శ్రేయస్సుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే పలు సూచనలు చేశారు.



సూచనలు ఇలా..

- అన్ షెడ్యూల్డ్ విద్యుత్ అంతరాయాలను నివారించాలి. ఒక వేళ అంతరాయాలు కలిగితే కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలి.
- అన్ని 11 కేవీ ఫీడర్ల ఎనర్జీ ఆడిట్ చేయాలి. ఒక వేళ సప్లై చేసిన విద్యుత్‌కు బిల్లింగ్‌కు వ్యత్యాసం ఉంటే ఆ పరిధిలోని సర్వీసులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.
- ఖచ్చితమైన విద్యుత్ వాడకానికి బిల్లులు జారీ చేయాలి. ఏవైనా బిల్లింగ్ సంబంధిత ఫిర్యాదులు నమోదైతే వెంటనే పరిష్కరించాలి.
- విద్యుత్ నష్టాల తగ్గింపు కోసం అనధికార విద్యుత్ వాడకం నివారించాలి. దీని కోసం ప్రతి సర్వీసునూ పరిశీలించాలి.
- విద్యుత్ వినియోగదారుల అవసరాలు దృష్టిలో పెట్టుకుని మునపటిలా కాకుండా అతి తక్కువ సమయంలో 2 గంటల్లోనే 11 కేవీ, 33 కేవీ ఫీడర్ల, సబ్ స్టేషన్ల నిర్వహణ పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించు కోవాలి.
- సెక్షన్ స్థాయిలో నిర్వహణ, మరమ్మతు చేపట్టే ప్రాంతాల సమాచారం, విద్యుత్ నిలిపివేసే సమయం వివరాలను మెసేజ్‌ల ద్వారాగానీ ప్రాంతీయ వార్తా పత్రికల ద్వారా గానీ ఒక రోజు ముందుగానే వినియోగదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశమున్నందున ఆ లోగానే నిర్వహణ పనులను పూర్తి చేయాలన్నారు.

గతేడాది 9860 మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్

గతేడాది దక్షిణ డిస్కం పరిధిలో 9860 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉన్నట్టు సీఎండీ తెలిపారు. రాష్ట్రంలో 15497 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదైంది, ఈసారి కూడా అదే స్థాయిలో డిమాండ్ నమోదయ్యే అవకాశమున్నదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలో గతేడాది మే నెలలో 3756 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో, 79.33 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని, ఈ ఏడాది కూడా మే నెలలో దాదాపు 4000 మెగావాట్ల గరిష్ట డిమాండ్, 83-85 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదయ్యే అవకాశమున్నదని వివరించారు.

రాష్ట్రపతి నిలయంలో 'కాల్ టు ది నేషన్'

- యూత్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన
- నేడు, రేపు ముగ్గులు, వంటలు, సాంప్రదాయ దుస్తుల పోటీలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయంలో కాల్ టు ది నేషన్ పేరుతో విద్యార్థులకు స్లోగన్ పోటీలు నిర్వహించారు. అందులో వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల చేత సాంస్కృతిక ప్రదర్శనలు ఇప్పించారు. రామకృష్ణ మఠ్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ కె.ధర్మారావు, రామకృష్ణ మఠ్ ప్రతినిధి బాలాజీ సుకుమార్ పాల్గొన్నారు. చిన్న వయస్సులోనే వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటిన విద్యార్థులను "యంగ్ అచీవర్స్" పేరుతో అతిథులు సన్మానించారు. "కాల్ టు ది నేషన్" పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ వృత్తి స్వీకరించినా పూర్తి నిబద్ధతతో పనిచేయాలనీ, యువత శారీరకంగానూ, మానసికంగానూ దృఢంగా ఉండాలని ఉద్బోధించారు. రాష్ట్రపతి నిలయ అధికారి కె.రజిని ప్రియ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగను పురస్కరించు కుని శని, ఆదివారాల్లో రంగోలి ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, సాంప్రదాయ దుస్తుల వస్త్రధారణ వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పుస్తక ప్రదర్శన 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. మరిన్ని వివరాలకు 040-29560518 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మోడీ హటావో డ్రైవర్స్‌కో బచావో..

- కరీంనగర్ జిల్లా కేంద్రంలో డ్రైవర్ల భారీ ర్యాలీ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ - భగత్‌నగర్

హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్స్‌కి 10ఏండ్ల జైలు, రూ.7లక్షల జరిమానా విధిస్తూ బలవంతంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో డ్రైవర్లు శుక్రవారం సీఐటీయూ, ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. మోడీ హటావో.. డ్రైవర్స్‌కో బచావో అంటూ నినదించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారానే ఈ చట్టం రద్దవుతుందని, అందుకు డ్రైవర్స్ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా డ్రైవర్లందరూ ఆందోళనకు దిగారన్నారు. ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సీఐటీయూ, ఇతర రవాణా రంగ ఫెడరేషన్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ.. ప్రముఖ ప్రొఫెసర్ గీతం తివారి అధ్యయనం ప్రకారం.. 90 శాతం మానవేతర కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఢిల్లీ ఐఐటీ రిపోర్టు తెలిపిందన్నారు. దేశంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణాలు సాగుతున్నాయని, అందులో లోపాల కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. డ్రైవర్లదే తప్పిదమనే భావన తీసుకొచ్చి వారి జీవితాలతో ఆడుకోవడం సరికాదన్నారు. ధర్నాలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి, లారీ డ్రైవర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె.ఆరిఫ్ మోహినాయుద్దీన్, ఇసుక టిప్పర్ డ్రైవర్లు యూనియన్ నాయకులు, జై ఇండియన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి చందు, వైస్ ప్రెసిడెంట్ రాజ్ నాయక్, రెడీమిక్స్ వాహన డ్రైవర్ రామచంద్రన్, డ్రైవర్లు పాల్గొన్నారు.

బిల్లు కడితేనే మృతదేహం ఇస్తాం

- డబ్బుల కోసం ప్రయివేట్ ఆస్పత్రి యాజమాన్యం నిర్వాకం
- కుటుంబ సభ్యుల ఆందోళనతో అప్పగింత
- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘటన



నవతెలంగాణ- కంఠేశ్వర్

ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మరణించగా.. పెండింగ్ బిల్లు మొత్తం కడితేనే మృతదేహాన్ని ఇస్తామని యాజమాన్యం దారుణంగా వ్యవహరించింది. దాంతో మృతుడి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటన శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగింది.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రానికి చెందిన సిద్ధి నయుమ్(38) ఈ నెల 5న పొతంగల్ వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలైన నయుమ్‌ను కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రూడెన్స్ ఆస్పత్రిలో చేర్పించారు. తలకు తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. అయితే, ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని చెప్పిన వైద్యులు.. గురువారం నుంచి పేషెంట్‌ను చూయించేందుకు నిరాకరించారు. అనుమానం వచ్చిన బాధిత కుటుంబ సభ్యులు తమకు నయుమ్‌ను చూపించాలని పట్టుబట్టడంతో చివరకు అతను చనిపోయినట్టు చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు కంగుతిన్నారు. ఇదిలా ఉండగా.. రూ.2లక్షలన్నర బిల్లు చెల్లించాలని.. లేకుంటే మృతదేహాన్ని ఇవ్వబోమని ఆస్పత్రి యాజమాన్యం స్పష్టం చేయడంతో బంధువులు ఆందోళన చేపట్టారు. దీంతో ఆస్పత్రి యాజమాన్యం దిగొచ్చి మృతదేహాన్ని వారికి అప్పగించింది.

పర్యావరణం, అడవుల ప్రాధాన్యత అందరూ తెలుసుకోవాలి

- నుమాయిష్‌లో అటవీ శాఖ స్టాల్ ప్రారంభంలో పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణం, అడవుల ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీ ఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న నుమాయిష్ ప్రదర్శనలో అటవీశాఖ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవుల సంరక్షణ, పునరుద్ధరణ కోసం అటవీ శాఖ చేపట్టిన పనులు అందరికీ అర్థమయ్యే రీతిలో స్టాల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎగ్జిబిషన్‌ను సందర్శించే పర్యాటకులు, పిల్లలు, పెద్దలు అడవుల ప్రాధాన్యతను తెలుసుకునే విధంగా డిస్ ప్లే ఏర్పాటు చేశారు. హస్తకళలు, ఔషధ మొక్కల స్టాల్, ప్రత్యేకంగా పిల్లల కోసం మినీ జూను కూడా అందుబాటులో ఉంచారు. ఫారెస్ట్ యుటిలైజేషన్ ఆఫీసర్ డీ.వీ. రెడ్డి అటవీ శాఖ స్టాల్ ఏర్పాటును పర్యవేక్షించారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ (ఎస్ఎఫ్) సువర్ణ, చీఫ్ కన్జర్వేటర్ (ఆర్ అండ్ డీ), ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్ హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ సైదులు, డీఎఫ్ఓ ఎం.జోజి, ఇతర అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

లేబర్‌కోడ్ల రద్దు..వేతనాల పెంపు, పర్మినెంట్ కోసమే

- కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రతిఘటిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ, వేతనాల పెంపు, పర్మినెంట్, కనీస వేతనం రూ.26వేలు డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఫిబ్రవరి 16న మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేయనున్నట్టు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్ ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లో పాలడుగు భాస్కర్, గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైళ్ల గణపతిరెడ్డి అధ్యక్షతన మున్సిపల్, గ్రామపంచాయతీ యూనియన్ల సమావేశాలు జరిగాయి. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ -2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలనీ, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాల్టీలు, పంచాయతీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కాని ఈఎస్ఐ, పీఎఫ్, తదితర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. మున్సిపల్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్‌లో చెల్లిస్తున్నట్టుగా కనీసం రూ.21 వేల వేతనం, హైదరాబాద్ కార్పొరేషన్‌లో రూ.24 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరుగ్యారంటీ పథకంలో మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 23న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలిచ్చి ఫిబ్రవరి ఐదో తేదీన మండల, మున్సిపల్ కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలనీ, 16న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి పి. సుధాకర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు 31 వరకు పొడిగింపు : ఇంటర్ బోర్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థులకు అందిస్తున్నదని తెలిపారు. జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం తాజాగా దరఖాస్తు చేసుకోవడంతోపాటు పునరుద్ధరణ దరఖాస్తులను ఈనెల 31 వరకు సమర్పించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. విద్యాసంస్థలు పరిశీలన చేసే గడువును వచ్చేనెల 15 వరకు పొడిగించామని వివరించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు http://scholarship.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన 53,107 మంది విద్యార్థుల జాబితాను tsbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు.

వివేకానందుడు ప్రపంచానికే స్ఫూర్తిదాత : రాజాసింగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వామి వివేకానంద ప్రపంచానికే స్ఫూర్తిదాత అనీ, ఆయన ధర్మం, దేశం గురించి ఇచ్చిన సందేశాన్ని యావత్ భారత్ పాటిస్తోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి రాజాసింగ్ సింగ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు.బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జి.ఉమారాణి, బండారి శాంతికుమార్ పాల్గొన్నారు.

ఎన్ఈపీని తిరస్కరిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తోందో సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శుక్రవారం నాడిక్కడ ఎస్ఎఫ్ఐ సహా పదహారు విద్యార్థి సంఘాలు నిర్వహించిన స్టూడెంట్ యునైటెడ్ ఫ్రంట్ పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొనేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి విద్యార్థులు దేశ రాజధానికి తరలివచ్చారు. ఉమ్మడి విద్యార్థుల మార్చ్‌ను అడ్డుకునేందుకు బీజేపీ ప్రభుత్వం తమ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను ఆయా రాష్ట్రాల నుండి బయలుదేరే ముందు పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థులు మార్చ్‌లో పాల్గొనకుండా నిరోధించడానికి బీజేపీ వివిధ విశ్వవిద్యాలయ పరిపాలనలను ఉపయోగించింది. ఢిల్లీ పోలీసులు తమ యంత్రాంగాన్ని ఉపయోగించి అనుమతి నిరాకరించి సభ జరగకుండా అడ్డుకున్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రయత్నాలన్నింటినీ తిరస్కరించడంతో పాటు వేలాది మంది విద్యార్థులు ఎన్ఈపీ, బీజేపీలకు వ్యతిరేకంగా కవాతు నిర్వహించారు.



మోడీ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను సహించం

జంతర్ మంతర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీకి ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వి.పి సాను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని విమర్శించారు. విద్యార్థులను, ప్రజలను మతపరమైన మార్గాల్లో విభజించడమే వారి ఎజెండా అని దుయ్యబట్టారు. దేశ లౌకిక, సమాఖ్యవాదాలను ధ్వంసం చేసే ఏ చర్యనూ విద్యార్థులు అంగీకరించబోరని అన్నారు. విద్యను పెట్టుబడిదారులకు అమ్మాలని భావిస్తున్న ఈ బీజేపీని తాము అంగీకరించబోమని అన్నారు. ఫిబ్రవరి 1న చెన్నైలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాముడు పేరుతో బీజేపీ దేశాన్ని దోచుకుంటోందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ విమర్శించారు. ఎన్ఈపీ వంటి వాటితో విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేస్తోందని ధ్వజమెత్తారు. ఫెలోషిప్, స్కాలర్‌షిప్‌ల రద్దుతో పేదలకు విద్యను దూరం చేసే కుట్రను మోడీ సర్కార్ పన్నుతోందని విమర్శించారు.

ఎన్ఈపీ, బీజేపీ దుష్ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యామ్నాయ విద్యా విధానాల ఆవశ్యకతను ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజ్ వివరించారు. ఏఐఎస్ఏ ప్రధాన కార్యదర్శి ప్రసేన్‌జిత్ బోస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థులు బీజేపీకి వ్యతిరేకంగా నోరు విప్పాలని అన్నారు. విద్యార్థులను ఆత్మహత్యలకు పురికొల్పే నీట్ పరీక్షను నిలిపివేయాలని డీఎంకె విద్యార్థి విభాగం నేత, ఎమ్మెల్యే ఎజిలరసన్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సౌమ్యదీప్ సర్కార్ (ఏఐఎస్బీ), ప్రియాంక భారతి (సీజేఆర్డీ), అనురాగ్ నిగమ్ (సీవైఎస్-ఎస్), ప్రిన్స్ ఎన్నారెస్ పెరియార్ (ద్రవిడియన్ స్టూడెంట్స్ ఫెడరేషన్), అనఘ ప్రదీప్ (డీఎస్ఎఫ్ కార్యదర్శి), చిన్న తంబి (ఎన్ఎస్ యుఐ) , రాందాస్ ప్రిని శివానందన్ (పిఎస్ఎఫ్), నౌఫల్ సైఫుల్లా (పిఎస్ యు), అమన్ పాండే (ఆర్ఎల్డి ఛత్రసభ), ఇమ్రాన్ (సమాజ్‌వాదీ ఛత్రసభ), దేవవ్రత సైకియా (సత్రో ముక్తి సంగమ సమితి), సుజిత్ త్రిపుర (టీఎస్‌యూ) కూడా ప్రసంగించారు.

డిమాండ్లు

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి దీప్సితా ధర్ డిమాండ్ చార్టర్‌ను చదివి వినిపించారు.
- "ఫీజుల పెంపును ఉపసంహరించాలి.
- పీజీ వరకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించాలి.
- రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలి.
- కుల, ఆర్థిక ఆధారిత వివక్షను ఆపాలి.
- విద్య, ఉపాధిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇతర అట్టడుగు వర్గాల హక్కులు,అవకాశాలను పరిరక్షించాలి.
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.
- అందరికీ విద్య, ఉపాధి హామీ కోసం భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలి.
- అన్ని క్యాంపస్‌ల్లో జిఎస్ క్యాస్‌ని ఏర్పాటు చేయాలి, అన్ని విద్యా సంస్థల్లో లైంగిక వేధింపులు, లింగ వివక్ష లేకుండా చేయాలి.
- లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అన్ని విద్యా సంస్థల్లో కమిటీలను ఏర్పాటు చేయాలి.
- అన్ని క్యాంపస్‌లలో విద్యార్థి సంఘ ఎన్నికలను నిర్వహించాలి.
- విద్యార్థి సంఘాల ప్రజాస్వామిక హక్కులను కాపాడాలి.
- అగ్నిపథ్ పథకాన్ని ఉపసంహరించుకోవాలి" అని పార్లమెంట్ మార్చ్ డిమాండ్ చేసింది.

కేంద్రంలోనూ మార్పు రావాలి

- 21న విభజన హామీలపై రాష్ట్ర సదస్సు
- పోస్టర్ ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చినట్టుగా కేంద్రంలోనూ మార్పు రావాల్సిన అవసరముందని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్ర విభజన హామీల అమలు - కేంద్ర ప్రభుత్వ వివక్షత అనే అంశంపై నిర్వహించనున్న సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలపై గత పదేండ్లలో బీఆర్ఎస్ ఎప్పుడూ పార్లమెంటులో మాట్లాడలేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా ఇంకా విభజన హామీలు అమలు కాకపోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్ ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం లేదనీ, కాంగ్రెస్ పాలన కొనసాగదంటూ మాట్లాడటం సరికాదన్నారు. ఏదైనా చేసి మళ్లీ అధికారంలోకి వస్తామనే ధోరణి బీఆర్ఎస్ అవలంభిస్తున్నదని తెలిపారు. కృష్ణ నదీ జలాల పంపిణీ లో రాష్ట్రానికి న్యాయమైన వాటా కల్పించాలని కోరారు. కాజీపేటలో కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ,తెలంగాణ ఉద్యోగుల పంపిణీ చేయాలని కోరారు. భద్రాచలంలో రాముల వారి గుడికి రక్షణ లేదు. భద్రాచలంను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది కానీ వాళ్ళు ఆ పని చేయలేదు. రాష్ట్రం వచ్చాక బనాయించిన అక్రమ కేసులను ఎత్తేయాలని సూచించారు. నామినేటెడ్ పోస్టుల విషయంపై సీఎం రేవంత్ రెడ్డి సమయం కోరారనీ, త్వరలోనే సమావేశమవుతామని తెలిపారు. మీడియా సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు పీఎల్. విశ్వేశ్వర్ రావుతో పాటు నాయకులు అంబటి శ్రీనివాస్, బైరీ రమేష్, శంకర్ రావు, రాజ మల్లయ్య సర్దార్ వినోద్, వినయ్, నర్సయ్య, ఆశప్ప, లక్ష్మి, సత్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వాహనంపై వెళ్తున్న వారిపై గొడ్డలితో దాడి

- ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-నిర్మల్

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిపై గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేశారు. దాంతో ఒకరు మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శుక్రవారం నిర్మల్ జిల్లాలో కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామానికి చెందిన పోలీసు బుచ్చన్న, ఆదిలాబాద్‌కు చెందిన తన అల్లుడు వెంకటేష్‌తో కలిసి నిర్మల్ నుంచి అనంతపేట్ గ్రామం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. నిర్మల్ పట్టణం శివారు ప్రాంతమైన జంగల్ హనుమాన్ ఆలయం వద్ద మాటు వేసిన గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో బుచ్చన్న, వెంకటేష్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు. పోలీసు బుచ్చన్న(55) అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి అక్కడికి చేరుకునేలోపే దుండగులు పరారయ్యారు. వెంకటేష్‌ను నిర్మల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలంలో పోలీసులు పరిశీలించి విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తులో ఉంది.

'బిల్ట్' పునరుద్ధరణపై ఆశలు

- రెవెన్యూ రికార్డులను పరిశీలించిన 'ఐటీసీ'

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్‌లోని బిల్ట్ పరిశ్రమ పునరుద్ధరణలో భాగంగా ఐటీసీ కంపెనీ(ఇండియన్ టొబాకో కంపెనీ) ప్రతినిధులు పరిశ్రమకు సంబంధించిన రెవెన్యూ రికార్డ్స్‌ను పరిశీలించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ములుగు జిల్లాకు వచ్చిన ఐటీసీ కంపెనీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చాంబర్‌లో చర్చించారు. అనంతరం బిల్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమకు సంబంధించిన వివరాలు, సర్వే నంబర్‌లు ఇతర అంశాలను ఐటీసీ కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈ పర్యటనలో ఐటీసీ బృందం ప్రతినిధులు ఫైనాన్స్ జీఎం అవినాష్ జౌరి, లీగల్ జీఎం అమిత్ కుమార్, డిప్యూటీ జీఎం డాక్టర్ ఉషారాణి, లీగల్ ఆకాష్ జైన్, కలెక్టరేట్ కార్యాలయ ఇన్‌చార్జి ఏవో ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో నేటి నుంచి సోమవారం వరకు 'అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్-2024' జరగనుంది. పంటల పండుగలతో పాటు సరదాగా జరుపుకునే పతంగుల పండుగను ఉత్సాహంగా నిర్వహించుకునేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇండోనేషియా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్‌లాండ్,థాయిలాండ్, కొరియా, ఫిలిప్పిన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్ దక్షిణాఫ్రికా, నెదర్‌లాండ్ వంటి 16 దేశాలనుంచి నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ కైట్ ప్లేయర్లు 40 మంది, ఇతర రాష్ట్రాల నుంచి జాతీయ కైట్ ప్లేయర్లు 50 మంది పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని స్థానిక సంస్కృతిని వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. వివిధ వంటకాలతో ఫుడ్‌కోర్టు, హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ప్రదర్శించనున్నట్టు పేర్కొన్నది. మెట్రో రైలు, అదనపు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు పర్యాటక శాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

పంతంగి టోల్గేట్ వద్ద భారీగా ట్రాఫిక్

- బారుల తీరిన వాహనాలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి సొంతూర్లకు ప్రజలు వెళుతుండటంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ ఉంటోంది. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం విజయవాడ -హైదరాబాద్ జాతీయ రహదారి పంతంగి టోల్గేట్ వద్ద శుక్రవారం ఉదయం నుంచి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉండటంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జనం భారీగా తరలి వెళుతున్నారు.

పందెం కోడి వేలంలో ట్విస్ట్

- కోడి నాదేనంటూ ఓ వ్యక్తి వీడియో రిలీజ్
- వేలాన్ని రద్దు చేసి జంతుసంరక్షణ శాఖకు అప్పగించిన ఆర్టీసీ

నవతెలంగాణ - కరీంనగర్



నాలుగు రోజుల కిందటం టీఎస్ఆర్టీసీ కరీంనగర్ బస్సులో పందెం కోడిని ప్రయాణికుడు మరిచిపోగా.. దాన్ని శుక్రవారం సాయంత్రం వేలం వేద్దామకున్న అధికారులకు ఓ వ్యక్తి ట్విస్ట్ ఇచ్చాడు. 'ఆ కోడి పుంజు నాదే.. ఇచ్చేయండి సారూ..' అంటూ అధికారులకు మొర పెట్టుకోవడంతో పందెకోడి వేలం ఎపిసోడ్ ముగిసినట్టయింది. అయితే సదరు కోడిని మాత్రం జంతు/పక్షి సంరక్షణ శాఖకు అప్పగిస్తున్నట్టు ఆర్టీసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

నాలుగు రోజులుగా కరీంనగర్ బస్టాండ్ రెండో డిపోలో ఓ కోడిపుంజు బందీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఎవరూ రాకపోవడం, దానికి తోడు రెండ్రోజుల్లో సంక్రాంతి పండుగ ఉండటంతో ఆర్టీసీ అధికారులు దానిని వేలం వేసేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కోడిని వేలం వేస్తున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. ఈ విషయం సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ సమయంలో ప్రకాశం జిల్లా రుద్రంగికి చెందిన మహేష్ ఓ వీడియోను రిలీజ్ చేశాడు. కరీంనగర్ బస్సులో మరిచిపోయిన పందెం కోడి తనదేనని, దాన్ని తనకు అప్పగించాలని కోరాడు. రుద్రంగిలో మేస్త్రీ పని చేసుకునే మహేష్.. ఆ కోడి తన పెరట్లో తిరిగిన వీడియోనూ జత చేశాడు. అయితే ఆర్టీసీ అధికారులు మాత్రం ఆ కోడిని తిరిగి ఇచ్చేందుకు ససేమిరా అన్నారు. 'ఇన్ని రోజుల నుంచి లేనిది.. వేలం వేస్తున్నామనగానే గుర్తుకొచ్చిందా?' అంటూ ప్రశ్నించారు. కోడిని ఇచ్చేదే లేదని స్పష్టం చేసి జంతు/పక్షి సంరక్షణ శాఖకు అప్పగించారు.

ఎస్సార్‌లో అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థిని ఆత్మహత్య

- వసతి గృహంలో ఉరేసుకున్న దీప్తి
- సెమిస్టర్స్‌లో బ్యాక్‌లాగ్స్..!
- కన్నీరు పెట్టుకున్న తోటి విద్యార్థులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రాథోడ్ దీప్తి(21) వసతిగృహంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలాన్ని ఎస్సార్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటర్ శరత్, ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పరిశీలించారు. వర్సిటీ సిబ్బంది, తోటి విద్యార్థినులు తెలిపిన వివరాల ప్రకారం..

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మోహన్‌సింగ్ మంచిర్యాలలో డిప్యూటి కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు ఇద్దరు కూతుళ్లు. చిన్నకూతురు దీప్తి (21) హసన్‌పర్తి మండలం అనంతసాగర్ ఎస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. దీప్తి చదువులో వెనుకబడింది. కానీ, ఆమెలో చిత్రకళ నైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆమె వేసిన చిత్రాలలో జీవం ఉన్నట్టు కనిపిస్తుంది. అందులో నిగూఢమైన అర్థాన్ని చిత్రం ద్వారా తెలుసుకోవచ్చు. అయితే, దీప్తికి 8 బ్యాక్‌లాగ్ సబ్జెక్టులున్నట్టు విశ్వవిద్యాలయం యాజమాన్యం చెబుతోంది. ఇటీవల పరీక్షల్లోనూ సబ్జెక్టులు తప్పాయి. బ్యాక్‌లాగ్స్‌పై దీప్తి మనస్తాపానికి గురైంది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లాల్సి ఉండగా.. గురువారం రాత్రి వరకు స్నేహితులతో సంతోషంగా గడిపింది. అర్ధరాత్రి వరకు అందరితో చాటింగ్, వీడియో కాల్‌లో మాట్లాడిన దీప్తి తెల్లవారే సరికి తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొంది. కొంత మంది మిత్రులకు 'ఐ మిస్‌యూ' అని మెసేజ్ చేసినట్టు సమాచారం. ఉదయం తోటి విద్యార్థులు, సిబ్బంది గమనించారు. ఎస్సార్ అడ్మినిస్ట్రేటర్ శరత్, ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దీప్తి వేసిన చిత్రాలను, సెల్‌ఫోన్, ఉరివేసుకునేందుకు వినియోగించిన చీరను, ఇతర వస్తువులను సేకరించారు. తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. ఎంతో నైపుణ్యం కలిగిన విద్యార్థిని దీప్తి ఆత్మహత్య చేసుకోవడంతో తోటి విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం స్థానికులను కలిచివేసింది. అయితే, విద్యార్థిని చివరి క్షణంలో వేసిన చిత్రాలను బట్టి ప్రేమ విఫలంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

బేటీ బచావో బేటీ పడావో లోగోను పెట్టండి

- అన్ని యూనివర్సిటీ, కాలేజీలకు యూజీసీ ఆదేశం
- విద్యాయేతర ఆదేశాలపై విద్యావేత్తల విమర్శలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నరేంద్ర మోడీ ప్రభుత్వ బేటీ బచావో బేటీ పడావో (బీబీబీపీ) లోగోను తమ ప్రాంగణంలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అలాగే తమ వెబ్‌సైట్, స్టేషనరీ వస్తువులపై కూడా ఉపయోగించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలను ఆదేశించింది.

ప్రధాని మోడీ కటౌట్లతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని గతంలో ఉన్నత విద్యా సంస్థలను కోరిన విషయం తెలిసిందే. తాజాగా యూజీసీ అన్ని విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సెలర్లు, అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు బీబీబీపీ లోగోలను ఉపయోగించి బాలికల విలువపై అవగాహన కల్పించాలని లేఖ రాసింది. లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు మహిళ మంత్రిత్వ శాఖ బీబీబీపీ పథకాన్ని అమలు చేస్తోంది.

'మహిళ, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆడపిల్లల విలువపై అవగాహన కల్పించాలని ప్రతిపాదించింది. బీబీబీపీ లోగో, ట్యాగ్‌లైన్‌ను కూడా జత చేసింది. వెబ్‌సైట్, పోర్టల్‌లు, స్టేషనరీ వస్తువులు, ఈవెంట్‌లు, హెచ్ఈఐల ప్రాంగణంలో ఉన్న ప్రముఖ ప్రదేశాల్లో బీబీబీపీ లోగోను ఉపయోగించాలని ఉన్నత విద్యా సంస్థలకు సూచించాం. ఇది ఆడపిల్లల హక్కులు, మహిళల సాధికారత నిబద్ధతను తెలియజేస్తుంది' అని యూజీసీ కార్యదర్శి మనీష్ జోషి విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

"అంతేకాకుండా, నిర్వహించే కార్యకలాపాల వివరాలను https://uamo.uec.ac.in లో యూనివర్సిటీ యాక్టివిటీ మానిటరింగ్ పోర్టల్ (యూఏఎంపీ)లో ఫొటోలు, వీడియోలతో పాటు అప్‌లోడ్ చేయవచ్చు" అని లేఖలో పేర్కొన్నారు.

'ఈ ప్రక్రియలో విద్యా సంస్థలు నష్టపోతున్నాయి. ఎందుకంటే వారి దృష్టి ఈవెంట్లను నిర్వహించడంపై కేంద్రీకృతమై ఉంటుంది. ప్రాధాన్యత బోధన, పరిశోధన నుంచి విద్యాయేతర కార్యకలాపాలకు మారుతుంది' అని అన్నారు. ఇటువంటి చర్యలతో డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆమె చెప్పారు.

యూజీసీ చట్టం ప్రకారం యూనివర్సిటీలు అకడమిక్ ప్రమాణాల నిర్వహణను నిర్ధారించడమేనని ఒక సీనియర్ విద్యావేత్త చెప్పారు. 'యూజీసీ దాని ప్రధాన ప్రాధాన్యత నుంచి తప్పుకుంది.

దాని డొమైన్‌కు మించిన పనులను చేస్తోంది. భావజాలం, ఇతర అకడమిక్ పరిగణనల ఆధారంగా వైస్-ఛాన్సలర్లను నియమిస్తున్న విధానం, ప్రభుత్వ రాజకీయ ప్రచార ఆదేశాలను వారు పాటించడం వంటి వాటి వల్ల యూజీసీ స్వతంత్రతను కోల్పోతుంది' అని ఆయన అన్నారు. ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకునేందుకు యూనివర్సిటీలకే వదిలేయాలని అన్నారు.

'యూజీసీ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తోంది. ఇలా విద్యాసంస్థల వ్యవహారాల్లో విద్యాయేతర కార్యకలాపాల్లో జోక్యం చేసుకోకుండా నిరోధించడానికి దీనిని కోర్టులో సవాలు చేయాలి. క్షీణిస్తున్న విద్య నాణ్యతను ఎలా మెరుగుపరచాలో యూజీసీ సూచించాలి' అని ఆయన అన్నారు. యూజీసీ గత నెలలో యూనివర్సిటీలు, కాలేజీల్లో ప్రధాని కటౌట్‌లతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరింది. సంస్థలు సూచనలను పాటిస్తున్నాయి.

విద్యావేత్తల విమర్శ

అవగాహన కార్యక్రమాల గురించి విద్యా సంస్థలు ఏమి చేయాలో యూజీసీ నిర్దేశిస్తోందని విద్యావేత్తలు విమర్శించారు. ఢిల్లీ యూనివర్శిటీ (డీయూ) అకడమిక్ కౌన్సిల్ (ఏసీ) సభ్యురాలు మాయా జాన్, యూజీసీ లేఖను ప్రభుత్వానికి రాజకీయ ప్రచారాన్ని సృష్టించిన శాసనంగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు టీచింగ్, రీసెర్చ్ వంటి క్లిష్టమైన రంగాల నుంచి సంస్థ దృష్టిని మళ్లిస్తాయని అన్నారు. 'జీ20పై అవగాహన, స్వచ్ఛతా ప్రచారం వంటి కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం, యూజీసీ విద్యా సంస్థలను క్రమం తప్పకుండా నడపడం ఒక నమూనాగా మారింది. ఇవి పూర్తిగా రాజకీయ ప్రచారమే" అని ఆమె అన్నారు. విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తికి ఆటంకం కలిగించడానికి నిరంతర ప్రయత్నం జరుగుతోందని ఆమె విమర్శించారు.

గోపాలపూర్ గుడిసెవాసులపై దాడి అమానుషం

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ - హన్మకొండ

హన్మకొండ గోపాలపూర్ గుడిసెవాసులపై పోలీసుల దాడి అమానుషమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. శుక్రవారం హన్మకొండ న్యూశాయంపేట పరిధిలోని కందులబండ ప్రాంతాన్ని సీపీఐ(ఎం) నాయకులు బొట్ల చక్రపాణి, ఎం.చుక్కయ్య తదితరులతో కలిసి పోతినేని సందర్శించారు. అనంతరం ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 30న రాత్రి పోలీసులు 100 మంది గుడిసెవాసులపై దాడి చేసి గుడిసెలను తగలబెట్టారని చెప్పారు. అలాగే ఈనెల 10న గోపాలపూర్ గుడిసేవాసులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను తొలగించడం అన్యాయమన్నారు. నగరంలో విలువైన భూములను కబ్జా చేస్తున్న బాడాబాబులను వదిలి పేదలపై పోలీసులతో కలిసి అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారన్నారు.

ఇల్లు లేని ప్రతి పేదవారికీ స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. నగరంలో విలువైన ప్రభుత్వ భూములను, గుట్టలను చెరబట్టే భూకబ్జాదారులను వదిలి గుడిసెలు వేసుకున్న వారిపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకం అమలు చేస్తామని హామీలు ఇచ్చారని.. తీరా అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 31న నూతన సంవత్సరం కానుకగా గుడిసెల్ని తగలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎర్రజెండా అండతో ఇప్పటివరకు పేదవారికి 17600 పట్టాలు ఇప్పించామని పోతినేని చెప్పారు. హన్మకొండలోని పలు ప్రాంతాల్లో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పట్టా ఇప్పించే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గోపాలపూర్, న్యూ శాయంపేట గుడిసెవాసులపై జరిగిన దౌర్జన్యంపై హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను కలిశామని, ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు న్యాయం చేయాలని కోరామని చెప్పారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. గుడిసె వాసులకు పట్టాల కోసం సంక్రాంతి పండుగ తర్వాత మొదటగా రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుడతామని చెప్పారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే ఆమరణ నిరహార దీక్షలకు కూడా వెనుకాడేది లేదన్నారు. సీపీఐ(ఎం) హన్మకొండ కన్వీనర్ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. నగరంలో గుడిసె వేసుకున్న ప్రతి నిరుపేదకూ ప్రభుత్వం పట్టా ఇచ్చేవరకు పోరాడుతామని చెప్పారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య, కాజీపేట మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, భూ పోరాట కమిటీ సభ్యులు జంపాల మురళి, బచ్చు భాగ్యలక్ష్మి, విమల, రజిత, ఉమా, లలిత, రేణుక, మదన్, లక్ష్మి, స్వరూప, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ గౌరవాన్ని ప్రపంచం ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి వివేకానంద

- మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ గౌరవాన్ని ప్రపంచం ముందుకు తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో స్వామి వివేకానంద చిత్ర పటానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వివేకానంద స్వామి దేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేశారని అన్నారు. నేటి యువకులు స్వామి వివేకానంద చరిత్ర తెలుసుకుంటే బాగుంటుందన్నారు. స్వామి వివేకానంద చిన్న వయసులోనే అనేక అంశాలపై మేధా సంపత్తి సంపాదించుకున్నారని, ఆయన ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని చదవాలని అన్నారు.

పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రపంచానికి దేశ ఔన్నత్యాన్ని వివేకానంద చాటి చెప్పారని, ప్రపంచ దేశాల్లో ఒక పరివర్తన తీసుకొచ్చారని అన్నారు. సామాజిక స్ఫూర్తి ఉన్న ఎవరైనా స్వామి వివేకానంద చరిత్రను చదువాలని కోరారు. అంతే కాక వయస్సు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆయన చరిత్ర తెలుసుకోవాలని అన్నారు.

బిజినెస్

ఎఫ్‌డీఐల్లో తగ్గుదల

= డిసెంబర్‌లో సగం పతనం



న్యూఢిల్లీ : భారత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో తగ్గుదల చోటు చేసుకుంది. 2023 డిసెంబర్‌లో కేవలం 2.25 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 4.12 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు నమోదయ్యాయి. 2023 నవంబర్‌లోనూ 4 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. ఎఫ్‌డీఐలను ప్రధానంగా మూడు విభాగాలుగా విభజించారు. ఇందులో ఈక్విటీ, రుణాలు, హామీలు. ఈక్విటీ కమిట్‌మెంట్‌లు డిసెంబర్ 2022లో 1.38 బిలియన్లుగా ఉండగా.. 2023 డిసెంబర్‌లో 646.7 మిలియన్లకు క్షీణించాయి. ఇది నవంబర్ 2023లో నమోదైన 1.09 బిలియన్ల కంటే కూడా గణనీయంగా తగ్గడం గమనార్హం.

గతేడాది డిసెంబర్‌లో రుణ హామీలు 625.91 మిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ విభాగంలో 2022 డిసెంబర్‌లో 1.15 బిలియన్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. 2023 డిసెంబర్‌లో విదేశీ గ్యారంటీలు 978.19 మిలియన్ డాలర్లకు తగ్గాయి. 2022 డిసెంబర్‌లో 1.58 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. భారత ఎఫ్‌డీఐల్లో తగ్గుదల ఉందని ఇటీవల ఓ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంగీకరించారు. వైబ్రెంట్ గుజరాత్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయంలో భారత్ ఎఫ్‌డీఐల ఆకర్షణలో దూసుకుపోతుందన్నారు. దీనికి భిన్నంగా గణంకాలు నమోదు కావడం గమనార్హం.

బైజూస్ విలువలో 95శాతం కోత

= ఆ సంస్థ విలువ రూ.8200 కోట్లే

= అమెరికన్ సంస్థ బ్లాక్‌రాక్ అంచనా

= ఎడ్‌టెక్ సంస్థకు మరింత గడ్డుకాలం..!



న్యూఢిల్లీ : కరోనా కాలంలో ఒక వెలుగు వెలిగిన ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ విలువ ఇప్పుడు అమాంతం పడిపోయింది. ఆర్థిక సంక్షోభం వైపు అడుగులేస్తున్న బైజూస్ ప్రస్తుత విలువ ఒక్క బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8,200 కోట్లు)కు పడిపోయిందని అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, అసెట్ మేనేజర్ బ్లాక్‌రాక్ అంచనా వేసింది. 2022లో నిధులు సమీకరించిన సమయంలో బైజూస్ విలువ ఏకంగా 22 బిలియన్ డాలర్లు (దాదాపు 1.82 లక్షల కోట్లు)గా ఉంది. ఈ అంచనాతో పోలిస్తే 95 శాతం విలువ తగ్గిపోయింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు.. తాజాగా 210 డాలర్లకు కుదించింది. బైజూస్‌లో తమ వాటాల ఆధారంగా మార్కెట్ క్యాపిటలైజేషన్ అంచనా వేసినట్టు బ్లాక్‌రాక్ వెల్లడించింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గింపుపై బైజూస్ స్పందించలేదు.

కొత్తగా పెట్టుబడులు సమీకరించడంతో పాటు ఆర్థిక ఫలితాల వెల్లడిలో జాప్యం, రుణ దాతలతో న్యాయ పరమైన వివాదాలు తదితర అంశాలపై బైజూస్ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంది. క్లిష్ట సమయంలో బ్లాక్ రాక్ విలువ తగ్గించడంతో బైజూస్ పరిస్థితి మరింత గందరగోళంగా మారనుంది. మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టబడనుంది. 2021లో బిలియన్ డాలర్ల పెట్టుబడులతో 1 శాతం వాటాను బ్లాక్‌రాక్ కొనుగోలు చేసింది. బైజూస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గించడం బ్లాక్‌రాక్ సంస్థకు ఇది తొలిసారి కాదు. 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు సైతం తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన ప్రోసస్ ఎన్‌వి సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకుముందు అమెరికాకు చెందిన బారన్ క్యాపిటల్ సైతం కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. కరోనా తర్వాత ఆన్‌లైన్ విద్యకు ఆదరణ తగ్గడంతో పాటు బైజూస్ విలువ పడిపోతోంది. బైజూస్ ఆర్థిక ఫలితాల వెల్లడిలోనూ తీవ్ర జాప్యం చేస్తోంది. దీంతో ఇన్వెస్టర్లకు ఆ సంస్థపై విశ్వాసం తగ్గడంతో కొత్త నిధులు పుట్టడం లేదు. తాజాగా విలువ తగ్గింపు ఆ సంస్థకు మరిన్ని ఆర్థిక కష్టాలను తెచ్చి పెట్టనున్నాయి.

ఒప్పో నుంచి రెనో11 సీరిస్ విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు ఒప్పో కొత్తగా రెనో11 సీరిస్‌ను విడుదల చేసింది. ఇందులో ఒప్పో రెనో11 ప్రో 5జి, రెనో11 5జి ఫోన్లను ఆవిష్కరించింది. 50ఎంపి, 8ఎంపి, 32 టెలిఫోటో ఎంపీ కెమెరాలు సహా సెల్ఫీ కోసం 32 ఎంపీ కెమెరాను ఇందులో అమర్చింది. జనవరి 25 నుంచి లభ్యమవుతాయని తెలిపింది. ఒప్పో రెనో11 ప్రారంభ వేరియంట్ 8జీబీ, 128 జీబీ ధరను రూ.29,999గా నిర్ణయించింది.

ఎంజీ మోటార్ కొత్త ఆస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ : ఎంజీ మోటార్ ఇండియా కొత్త ఆస్టర్ 2024ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.9.98 లక్షలుగా నిర్ణయించింది. ఈ కొత్త వేరియంట్‌ను గురువారం హైదరాబాద్‌లో ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా విడుదల చేశారు. ఈ కొత్త వేరియంట్‌లో స్ప్రింట్, షైన్, సెలెక్ట్, షార్ప్ ప్రో, సావీ ప్రో మోడళ్లను అధునాతన యూజర్ ఇంటర్‌ఫేస్‌తో అప్‌డేట్ చేయబడిన ఐఎస్ఎంఎఆర్‌టీ 2.0తో అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంజి ఆస్టర్‌ను 49 ఆధునిక బద్రతా ఫీచర్స్‌తో రూపకల్పన చేశామన్నారు.

మళ్లీ ధరల సెగ

= నాలుగు నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం

= పడిపోయిన పారిశ్రామికోత్పత్తి

ముంబయి : ప్రజల జేబులకు అధిక ధరలు చిల్లులు పెడుతున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ ఎగిసిపడి.. నాలుగు మాసాల గరిష్ట స్థాయికి చేరింది. మరోవైపు డిమాండ్ లేమితో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ పడిపోయింది. కేంద్ర గణంకాల శాఖ రిపోర్ట్ ప్రకారం.. 2023 డిసెంబర్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 5.69 శాతానికి పెరిగింది. ఇంతక్రితం నవంబర్‌లో 5.55 శాతంగా ఉండగా.. 2022 డిసెంబర్‌లో 5.72 శాతంగా నమోదయ్యింది. వరుసగా నాలుగో నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ నిర్దేశిత స్థాయి కంటే ఎక్కువగా నమోదు కావడం ఆందోళకరం. గడిచిన నెలలో ముఖ్యంగా ఆహారోత్పత్తుల ధరలు అధికంగా పెరిగాయి. 2022 డిసెంబర్‌లో ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం 4.19 శాతంగా ఉండగా, గత నెలలో 9.53 శాతానికి ఎగబాకాయి. 2023 నవంబర్‌లో 8.7 శాతంగా నమోదయ్యాయి. ఆహార వస్తువుల ధరల్లో అనిశ్చితి రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుదలకు ప్రధాన కారణమని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. రోజు వారీగా వినియోగించే కీలక కూరగాయల ధరల్లో పెరుగుదలతో భవిష్యత్‌లో ద్రవ్యోల్బణం సూచీ మరింత పెరిగే సంకేతాలు కనబడుతున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పంచదార ధరలు పెరగడం కూడా ఆందోళనకరమేనన్నారు.

పారిశ్రామికోత్పత్తి డీలా..

దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, డిమాండ్ లేమి ప్రభావాలతో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ప్రతికూలతను ఎదుర్కొంటుంది. 2023 నవంబర్‌లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) 2.4 శాతానికి క్షీణించి.. ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయింది. 2023 మార్చి తర్వాత ఇదే అత్యల్పం. ఆ మాసంలో కేవలం 1.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గడిచిన నవంబర్‌లో విద్యుత్ రంగం 5.8 శాతం, గనుల రంగం 6.8 శాతం వృద్ధిని కనబర్చాయి. దుస్తులు, ఫర్నీచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ అండ్ ఆప్టికల్ ప్రొడక్ట్ పరిశ్రమల్లో ఏకంగా 20 శాతానికి పైగా ప్రతికూల వృద్ధి చోటు చేసుకోవడం ఆందోళనకర అంశం.

అసలు మాకు సరైన వేదికనిచ్చారా..?

= ఎమ్మెల్యేలే పార్టీ కొంప ముంచారు...

= భువనగిరి ఎంపీ స్థానంపై సమీక్షలో బీఆర్ఎస్ నేతల ఆక్రోశం

= లోక్‌సభ సీటు కోసం పలువురి ప్రయత్నాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'దేశంలో వివిధ రంగాల్లో రాణించిన వారందరూ ఒక్కో వేదిక ద్వారా పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆ రంగంలో తమకు ఎదురు లేకుండా ఎదిగారు. కానీ మీరు అసలు మాకు అలాంటి వేదికలను ఇస్తే గదా..?' అంటూ పలువురు బీఆర్ఎస్ నేతలు ఆక్రోశం వెళ్లగక్కారు. స్థానికంగా ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత పార్టీకి తీరని నష్టం చేకూర్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భువనగిరి ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులు, కార్యకర్తలు అగ్రనేతలు కేటీఆర్, హరీశ్‌రావు తదితరుల ముందు గోడు వెళ్లబోసుకున్నారు. సంస్థాగతంగా పార్టీ నిర్మాణం సరిగా లేదంటూ వారు ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. దళిత బంధు లాంటి పథకాలు కొందరికే లబ్ది చేకూర్చటంతో మిగతా వారు అసహనంతో పార్టీకి వ్యతిరేకమయ్యారని నేతలు చెప్పారు. కార్యకర్తల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే పథకాలు చేరటంతో పార్టీ క్యాడర్‌కు, ఓటర్లకు లింకు తెగిందని అభిప్రాయపడ్డారు. నాయకులు లేవనెత్తిన అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ... పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అవసరముందని అంగీకరించారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి సరైన గుర్తింపునివ్వలేకపోయామంటూ ఆయన చెప్పినట్టు తెలిసింది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దీనికి తానే పూర్తి బాధ్యత వహిస్తానంటూ కేటీఆర్ పేర్కొన్నట్టు ఓ సీనియర్ నేత తెలిపారు.

మరోవైపు భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు పలువురు నేతలు తహతహలాడుతున్నారు. వీరిలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మేకల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్, క్యామ మల్లేశ్ పేర్లు ప్రముఖంగా వినబడుతున్నాయి. టిక్కెట్ దక్కించుకునేందుకు వీరు ఎవరికి వారుగా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తే ఉద్యమిస్తాం

= ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఖమ్మంలో విద్యావైజ్ఞానిక మహాసభలు : టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, నాగిరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్‌ను తప్పనిసరి చేస్తే ఉద్యమిస్తామని టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అశోక్‌కుమార్, పి నాగిరెడ్డి చెప్పారు. టెట్ లేకుండానే పదోన్నతులు ఇచ్చేందుకు ప్రభుత్వం మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సామ్రాట్ కాంప్లెక్స్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క హాజరవుతారని చెప్పారు. కామన్ స్కూల్ విధానాన్ని తేవాలని కోరారు. విద్యారంగంలో అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రయివేటు విద్యారంగాన్ని ప్రోత్సహించారని విమర్శించారు. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. 6,678 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయని చెప్పారు. సర్కారు బడులపై నమ్మకం లేనందు వల్లే ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపిస్తున్నారని అన్నారు. విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్షను స్వాగతిస్తున్నామనీ, విద్యామంత్రిని కేటాయించాలనీ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని సూచించారు. విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న హామీని అమలు చేయాలని చెప్పారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలన్నారు. 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలను చేపట్టాలని అన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌సీఈఆర్టీ, డైట్‌లలో డిప్యూటేషన్‌పై ఉన్న వారు ఉపాధ్యాయులపై పెత్తనం సాగిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు మూడు డీఏలను మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులు మార్చిలోగా చెల్లించాలని చెప్పారు. తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి కె లక్ష్మీనారాయణ మాట్లా డుతూ పాఠ శాలలు, కాలేజీలు, విశ్వవిద్యా లయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు నన్నెబోయిన తిరుపతి, డి శ్రీనివాస్, పి నారాయ ణమ్మ, పాతూరి మహేందంర్‌రెడ్డి, ముప్పాని క్రిష్ణారెడ్డి, ఎ భాస్కర్‌రెడ్డి, ఎస్ కనకయ్య, రావుల రమేష్, గుంటి ఎల్లయ్య, ఆత్రం భుజంగరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా నకిలీ మందులు

= వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి

= డ్రగ్ కంట్రోల్ అథారిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నకిలీ మందులు ప్రజారోగ్యానికి ప్రమాద కరంగా పరిణమించాయని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) హెచ్చరించింది. ఈ మేరకు శుక్రవారం డీసీఏ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. సంఘ వ్యతిరేక శక్తులు ప్రముఖ ఫార్మా కంపెనీలకు చెందిన బ్రాండ్లను అసలువాటిని పోలినట్టుగా ఉండేలా భ్రమింపజేస్తూ వీటిని సరఫరా చేస్తున్నాయని తెలిపారు. నకిలీ ఔషధాల్లో పూర్తిగా ఔషధాలు లేకపోవడం, సుద్ద, మొక్కజొన్న పిండి, బంగాళాదుంప వంటివి ఉండడం లేదా పైన పేర్కొన్న ఔషధ మూల పదార్థం కాకుండా ఇతరమైనవి ఉండటం, పేర్కొన్న మోతాదు మేరకు లేకపోవడం, కొన్నింటిలో విష రసాయనాలు ఉంటున్నాయని తెలిపారు. ఇలాంటివి రోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయని తెలిపారు. ఇవి రోగాన్ని నయం చేయకపోగా మరింత క్షీణింపజేస్తాయని పేర్కొన్నారు. వీటి కారణంగా ఆరోగ్య వ్యవస్థ, ఆరోగ్యసంరక్షులు, ఔషధాలపై ప్రజల్లో నమ్మకం పోయే పరిస్థితి ఏర్పిందని తెలిపారు. నకిలీ ఔషధాలు అసలు ఔషధాలను పోలినట్టుగా ఉండటంతో వాటిని గుర్తించడం ఇబ్బందిగా మారుతుందని హెచ్చరించారు.

నకిలీ ఔషధాల రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చే క్రమంలో ఇప్పటికే డిసెంబర్‌లో మచ్చబొల్లారంలో నకిలీ క్యాన్సర్ ఔషధాల గోడౌన్‌ను గుర్తించి సీజ్ చేశారు. అదే విధంగా ఉత్తరాఖండ్ కాశీపూర్, ఘజియాబాద్ కేంద్రంగా రాష్ట్రంలోకి కొరియర్ ద్వారా సరఫరా అవుతున్న నకిలీ ఔషధాలను డిసెంబర్, జనవరి మాసాల్లో అడ్డుకట్ట వేశారు. సన్ ఫార్మా, గ్లెన్ మార్క్ ఫార్మా, అరిస్టో ఫార్మాస్యూటికల్స్ టొరెంట్ ఫార్మా వంటి ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ మోసం చేసే ప్రయత్నాన్ని దాడి చేసి నిలువరించినట్టు కమలాసన్ రెడ్డి తెలిపారు. చాలా సార్లు ప్రయోగశాలల్లో టెస్ట్ చేస్తే తప్ప అసలుకు, నకిలీకి తేడా గుర్తించడం కష్టమని తెలిపారు.

ప్రజలు ఇలా గుర్తించాలి

కొన్ని మందులను మనం తరచుగా ఉపయోగిస్తుంటాం. ఇలాంటి ఔషధాలకు సంబంధించి ఒక ఫోటో తీసుకుని పెట్టుకుని వాటితో సరిపోల్చి గుర్తించే ప్రయత్నం చేయవచ్చు. తయారీదారు, ఉత్పత్తి, ఔషధ పదార్థాల పేర్లలో తప్పులుంటే అనుమానించాలి. ఔషధం ఆకృతి, సైజు ద్వారా కూడా అనుమానించవచ్చు. ధర తక్కువగా ఉండటం, పెద్ద ఎత్తున డిస్కౌంట్ ఇవ్వడం కూడా నకిలీవి కావడానికి అవకాశముంది. 2023 ఆగస్టు తర్వాత తయారైన డీసీఏ వెబ్‌సైట్‌లో 300 టాప్ బ్రాండ్ పేర్లకు సంబంధించిన వివరాలుంటాయని తెలిపారు. లైసెన్స్ లేని ఇంటర్నెట్ ప్లాట్ ఫాంల ద్వారా కొనుగోలుచేస్తే ప్రమాదం.

ఫిర్యాదు చేయండి

ప్రజలు నకిలీ ఔషధాలుగా అనుమానిస్తే 1800 599 6969కు అన్ని పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదు చేయవచ్చు. రాష్ట్రంలోని ప్రతి మెడికల్ షాపులో స్థానిక డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పేరు, సంప్రదించాల్సిన నెంబరు, చిరునామా, డీసీఏ టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ రూపంలో కనిపించేలా పెట్టాలని తెలిపారు.

బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదు

= ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఓటమిని అంగీకరించే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మిషన్ భగీరథ అతిపెద్ద కుంభకోణమనీ, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అనీ, కేవలం కమీషన్ల కోసమే రీడిజైన్ చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్‌ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. దీనిపై చర్చ రాకుండా చేసేందుకు దళితబంధును తెరపైకి తెచ్చారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులను నిండా ముంచిందని తెలిపారు. అందుకే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వారు మద్దతు ఇచ్చారని చెప్పారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ బంధుల పేరుతో ఎన్నికల ముందు బీఆర్ఎస్ నేతలు హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పరోక్ష మిత్ర పక్షంగా భావిస్తున్న బీజేపీ పక్కలో బల్లెంలా కాచుకుని ఉందని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రావన్నారు.

మోడీ పాలనలో దేశ ప్రజలు స్వచ్ఛగా బతికే పరిస్థితి లేదు
టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి

మోడీ పాలనలో దేశ ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రపై బీజేపీ అధ్యక్షులు నడ్డా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మోడీని ప్రశ్నించిన ప్రతి పక్షాలను సైతం ఈడీ, సీబీఐ పేరుతో అణిచివేసే కుట్ర జరుగుతున్నదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 60 ఏండ్ల స్వతంత్ర ఫలాలను దేశ ప్రజలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే హిందూత్వం ఉందన్నారు. హిందూత్వం పేరుతో బీజేపీ పార్టీ భారతదేశాన్ని విడదీయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. ఓట్ల కోసం బీజేపీ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

ప్రజలను బీఆర్ఎస్ పట్టించుకోలేదు
అధికార ప్రతినిధి శ్రీనివాస్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకపోవడం వల్లే లక్షలాది దరఖాస్తులు వచ్చాయని టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి ఇది నిదర్శనమన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాపాలనపై బీఆర్ఎస్ నేతలు అవాకులు, చెవాకులు పేలుతున్నారనీ, తమ తీరు మార్చుకోకపోతే బీఆర్ఎస్ నేతలను, కార్యకర్తలను చెప్పులతో కొట్టే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అభయహస్తం కింద కోటి 30 లక్షల దరఖాస్తులు వచ్చాయంటేనే బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చనన్నారు. రేవంత్ పాలనకు వస్తున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. .

వేయి దాటిన జేఎన్ 1 కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ సబ్-వేరియంట్ జెఎన్.1 కేసుల సంఖ్య 1000 దాటింది. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో కూడా ఈ కేసులు బయటపడ్డంతో ఇప్పటివరకూ 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కేసులు వెలుగుచూశాయి. ఈ విషయం ఇండియన్ సార్స్-కరోనావైరస్-2 జెనోమిక్స్ కన్సార్టియం (ఐఎన్ఎస్ఏసీఓజీ) సంకలనం చేసిన సమాచారం ద్వారా వెల్లడయింది. శుక్రవారానికి దేశవ్యాప్తంగా మొత్తంగా 1,013 కేసులు గుర్తించారు. అత్యధికంగా కర్ణాటకలో 214 కేసులు నమోదు కాగా, తరువాత ఆంధ్రప్రదేశ్‌లో 189, మహారాష్ట్రలో 170, కేరళలో 154, గుజరాత్‌లో 76, గోవాలో 66 కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, రాజస్థాన్‌ల్లో చెరో 32, ఛత్తీస్‌గఢ్‌లో 25, తమిళనాడులో 22, ఢిల్లీలో 12, ఉత్తరద్రేశ్‌లో 6, హర్యానాలో 5, ఒడిషాలో 3, పశ్చిమ బెంగాల్‌లో 2, ఉత్తరాఖండ్‌లో ఒక్క కేసును కనుగొన్నారు. జెఎన్.1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నిరంతరం నిఘా ఉంచాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్రం కోరింది. కరోనా వైరస్ నియంత్రణ కోసం కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. కాగా, శుక్రవారం ఉదయానికి గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 609 కరోనా కేసులు గుర్తించారు. దీంతో ప్రస్తుతానికి దేశంలోని క్రియాశీల కేసుల సంఖ్య 3,368కు చేరుకుంది.

నిమ్స్‌లో వంద రోబోటిక్ సర్జరీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో 100 రోబోటిక్ సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ (35), యూరాలజీ (48), సర్జికల్ ఆంకాలజీ (17) విభాగాల వైద్యులు శుక్రవారం నాటికి 100 సర్జరీలను పూర్తి చేసినట్టు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్పకు నివేదిక అందజేశారు. ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు గతేడాది జులైలో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి మూడు విభాగాల వైద్యులు అత్యంత సంక్లిష్టమైన చికిత్సలను పూర్తి చేశారు. అత్యంత క్లిష్టమైన సర్జరీ అయిన రోబోటిక్ సర్జరీలో కేవలం రంధ్రాలను వేసి చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పరికరాలతో పాటు, కెమెరా.. సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. శరీరంలోని ఏ ప్రదేశాన్ని అయినా వైద్యుడు స్పష్టంగా చూసేందుకు వీలుంటుంది.

వైద్యులకు అభినందనలుఅతి తక్కువ సమయంలోనే వంద శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన యూరాలజీ వైద్యులు ప్రొఫెసర్ రాహుల్ దేవ్‌రాజ్, ప్రొఫెసర్ రాంరెడ్డి, డా.విద్యాసాగర్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డా.వేణు మాధవ్, డా.వర్మ అనస్థీషియా ప్రొఫెసర్ నిర్మల, నర్సింగ్, ఇతర సిబ్బందిని డైరెక్టర్ భీరప్ప అభినందించారు.

రెండేండ్లలో నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

= నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులను రెండేండ్లలో పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో ఆ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష ఎకరాలకు సాగునీరందించే ఉదయసముద్రం బ్రహ్మణవెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌తో పాటు, పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఈ కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహణ కూడా చేయక పోవడంతో పూడిక పెరిగిందని అన్నారు. వీటి మరమ్మత్తులను ఏడాదిలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద మొదటిదశలో 50 వేల ఎకరాలకు, రెండో దశలో మరో 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. భూసేకరణకు రెండు విడతలుగా రూ.200 కోట్లు విడుదల చేస్తామనీ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మెజారిటీ పనులు పూర్తయిన ఎస్ఎల్‌బీసీని సైతం నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, ఈఎన్‌సీ మురళీధర్, సీఈ అజయ్ కుమార్, డిప్యూటీ ఈఎన్‌సీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

010 పద్దు ద్వారా వేతనాలివ్వండి

= ఉప ముఖ్యమంత్రికి టీఎంఎస్టీఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, ప్రధాన కార్యదర్శి కె నగేశ్ నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. పదేండ్లుగా బదిలీలు, పదోన్నతుల్లేకపోవడం, ఆరోగ్య కార్డులను మంజూరు చేయలేదని తెలిపారు. కారుణ్య నియామకాలు లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారనీ, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో

సీరియల్ షూటింగ్

= మండిపడ్డ ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్ : ప్రజాప్రతినిధుల చర్చలు, చట్టాల రూపకల్పన జరిగే పవిత్రమైన అసెంబ్లీని సీరియల్ షూటింగ్‌కు అనుమతి ఇచ్చి అసెంబ్లీ ప్రతిష్టను దిగజార్చే విధంగా జమ్ముకాశ్మీర్‌లోని బీజేపీ అడ్మినిస్ట్రేటివ్ ప్రవర్తించింది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో షూటింగ్ జరుగుతున్న ఫొటోలు, ట్రెజరీ, ప్రతిపక్ష సభ్యుల స్థానాల్లో ఉన్న నటీనటులు ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో ఒక సీరియల్ షూటింగ్‌కు బీజేపీ అనుమతించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జమ్ముకాశ్మీర్‌లో 2018 నుంచి అసెంబ్లీ ఎన్నికల జరగడం లేదు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్ కేంద్రంలో బీజేపీ నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉంది. అసెంబ్లీలో సీరియల్ షూటింగ్‌కు అధికారులు అనుమతించారు. అసెంబ్లీ లోపల షూటింగ్‌కు అనుమతి ఇవ్వడంపై జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా మండిపడ్డారు. 'ఇక్కడ (అసెంబ్లీ) ఒకప్పుడు అన్ని పార్టీలు, మతాలు, నేపథ్యాలు, జమ్ముకాశ్మీర్‌లో వివిధ ప్రాంతాల నుంచి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అధిక ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరిపారు. చట్టాలను రూపొందించారు. ప్రస్తుతం దీనిని టీవీ డ్రామాలకు సెట్‌గా నటీనటులు, జూనియర్లు ఉపయోగిస్తున్నారు' అని అబ్దుల్లా పేర్కొన్నారు. అసెంబ్లీలో షూటింగ్ జరపటం 'అవమానకరం' అని ఆయన విమర్శించారు. 'జమ్ముకాశ్మీర్‌లో ప్రభుత్వాన్ని నడిపిన బీజేపీ ప్రజాస్వామ్యం చిహ్నాన్ని ఈ విచారకరమైన స్థితికి దిగజార్చడం ఎంత అవమానకరం' అని వ్యాఖ్యానించారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు కాంట్రాక్టర్ దృష్టి సారించాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని దుర్గ నగర్, న్యూ అంబేద్కర్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజలు అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లి కార్జున్, వాసు కుమారస్వామి, హరీష్, మధు, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

అదరహో సితార్.. ఝుంకర్..

పాండురంగ ముతాలిక్‌కు ప్రముఖుల ప్రశంసలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రముఖ సితార్ వాద్యకారుడు, రాంకోఠి లోని త్యాగరాయ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న పాండురంగ్ ముతాలిక్ తన శిష్యులతో కలిసి కులీ కుతాబ్ షాహీ ప్రాంగణంలో సితార్ ఝుంకర్ కచేరీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సితార్ విద్వాసులు పాండురంగ ముతాలిక్ సితార్ ఝుంకర్ సంగీతంతో మంత్ర ముగ్ధుల్ని చేశారు. పలువురు ముతాలిక్ బృందాన్నినీ ప్రశంసించారు.

జలమండలి శాఖ టీఎన్జీవో డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, జలమండలి శాఖ మొదటి డైరీ ఆవిష్కరణ జరిగింది. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీఎన్జీవో అధ్యక్షుడు మహేశ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ నూతన డైరీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. మొదటి సారిగా టీఎన్జీవో జలమండలి శాఖ డైరీ తయారు చేయడం ఆనందంగా ఉందన్నారు. కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించాలన్నారు. ఈ సందర్భంగా బోర్డులో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన పలువురు ఉద్యోగుల్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీవో జలమండలి శాఖ జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ హరిశంకర్, టీఎన్జీవో జనరల్ సెక్రటరీ అజయ్ సింగ్, ట్రెజరర్ నవీన్, ప్రతినిధులు భరత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించండి

అబిడ్స్ ఇన్ స్పెక్టర్ టి.నరసింహారాజు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సంక్రాంతి సెలవుల్లో పండక్కి ఊరు వెళ్తున్న వారు జాగ్రత్తలు పాటించాలని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహా రాజు అన్నారు. శుక్రవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లోని ఆయన చాంబర్‌లో మాట్లాడు తూ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాల ని సూచించారు. సెలవుల్లో బయటికి వెళ్తున్నప్పుడు సెక్యూరి టీ అలారం ఏర్పాటు చేసుకోవాలని, ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం అమర్చుకోవడం మంచిదన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఇంట్లో లైట్ వేసి ఉంచుకోవాలని సూచించారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తప్పనిసరిగా డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. వాహనాల ను ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలని, నమ్మకమైన వారిని మాత్రమే వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డ్ నియమించుకోవా లన్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఫోన్‌లో ఎప్పటిక ప్పుడు చూసుకుంటూఉండాలని తెలి పారు. అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కార్మికుల కృషి, ప్రజల సహకారంతో జీహెచ్ఎంసీకి 5 అవార్డులు

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అధికారులు, కార్మికుల కషి, ప్రజల సహకారంతో జీహెచ్ఎంసీకి అవార్డులు వచ్చాయని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023 కింద హైదరాబాద్ నగరానికి 5 అవార్డులు సాధించిన నేపథ్యంలో ఈ నెల 11న న్యూ ఢిల్లీ లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కేంద్ర మున్సిపల్ పట్టణ అభివద్ధి మంత్రి హర్ దీప్ సింగ్ పూరీ చేతుల మీదుగా అవార్డును అందుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం అవార్డులను శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ప్రధాన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో సిబ్బంది, అధికారులు, కార్మికుల కషి, ప్రజల సహకారంతో అవార్డులు సాధించుకున్నామని, రానున్న సంవత్సరంలో జీహెచ్ఎంసీకి మరిన్ని అవార్డులు రావాలని, అందుకు అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజల సహకారం అవసరమన్నారు.

జేఏసీపై తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు గ్రాంటీన్ ఏయిడ్ జీతాలకు ఓ దిన పత్రికలో 'కొత్త పేర్లు డబ్బులు వసూళ్లు' అనే వార్తను తెలంగాణ దేవాదాయ అర్చక, ఉద్యోగ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయమై శుక్రవారం బొగ్గులకుంటలోని దేవాదాయ, ధర్మాదాయ కమిషనరేట్ ముందు ఆందోళన నిర్వహించి అనంతరం తమపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో జేఏసీ బృందం ఫిర్యాదు చేశారు. జేఏసీ కన్వీనర్ పరశురామ్ రవీంద్రచార్యులు, అర్చక ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రం చంద్రశేఖర శర్మలు మాట్లాడారు. కొందరు కావాలనే తమ సంఘాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలువనున్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఇప్పటికైనా తమపై దృష్ప్రచారం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు బండారి జగపతి, శ్రీకాంత్ గౌడ్, సురేష్, తారక రాముడు, యాదగిరి, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీజేఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సీఎల్పీ నాయకులు స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వద్ద పి. జనార్దన్ రెడ్డి చిత్రపటానికి ఆయన కుమార్తె, ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయ కులు, డివిజన్ ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నేతలు, అధిక సంఖ్యలో పీజేఆర్ అభిమానులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఇసామియ బజార్ కమ్యూనిటీ హాల్ వద్ద స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బి.సతీష్ గౌడ్. ఆర్ఎ.వినోద్ కుమార్, నాగరాజు గుప్తా, హెచ్ కుమార్, తదితరులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ధర్మ సమా జ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశా రదన్ మహరాజ్ కు కాంస్యంతో తయారు చేసిన అశోక స్తంభం జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ తదితరులు..



వివేకానంద స్వామి జయంతి వేడుకలో పాల్గొన్నా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మ వెంకట్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి



- బలహీనవర్గాలు పనిచేసే పారిశుధ్య విభాగ కార్మికులను క్రమబద్ధీకరించాలి
- ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్
- ఫిబ్రవరి 29న పోరు గర్జన
- కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, బలహీనవర్గాలు పనిచేసే పారిశుధ్య విభాగ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు బంగారు శీను, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకటేష్ హాజరై ఫిబ్రవరి 29న పోరు గర్జన కరపత్రన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిజాయితీతో పని చేస్తూ విలువలు పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. సామాజిక న్యాయం జరగాలంటే ఉద్యమించాలన్నారు. పనిచేసి బతుకుతూ సమాజంలో ఉత్తమ స్థాయికి చేరుకోవాలని తెలిపారు. గతంలో డప్పు చెప్పు కులవృత్తులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశామని గుర్తు చేశారు చెప్పు, డప్పు వృత్తి కులాల వారికి నేలకు ఐదు వేలు రూపాయలు పింఛన్లు అందించాలని కోరారు. న్యాయం కోసం కృషి చేస్తూ, పోరాటం కొనసాగిస్తామన్నారు. వర్గీకరణతోనే సామాజిక న్యాయం జరుగుతుందని , అన్ని ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని మంత్రివర్గంలో మాదిగలకు సమూచిత స్థానం కల్పించాలని, ట్యాంకు బండ్‌పై సదాలక్ష్మి విగ్రహాన్ని పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు పసలాది యాదగిరి చాప కృష్ణ, సిహెచ్ ఎల్లయ్య ,యూ అండాలు ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నంద కిషోర్ ,కాదాసి రాహుల్ , ,కాసర్ల సురేష్ ,బోటిక మహేష్, కల్లేపెల్లి సురేష్ , గడుసు సాయిలు, దయాకర్, ఎర్ర నగేష్ మంద పాండు, పాలడుగు గణేష్, బలరాం, పందిరి బాబురావు, పోల పల్లి చంద్రశేఖర్, విశాల్, ముక్కెర్ల రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ పరిధిలో సీనియర్ నాయకులు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానందు జయంతి వేడుకలో పాల్గొన్నా మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్ గౌతమ్ రావు, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై అమృత యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



హైదరాబాద్ జిందాబాద్ క్యాలెండర్ ఆవిష్కరణ



కౌన్సిలర్ మురళీకృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ జిందాబాద్ పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న కృషి అభినందనీయమని వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ రీజనల్ కౌన్సిలర్ మురళీకృష్ణ అన్నారు. హైదరాబాద్ జిందాబాద్ సంస్థ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, సాంస్కృతిక కార్యక్రమాల చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలని, నగర అభివృద్ధికి హైదరాబాద్ జిందాబాద్ చేసే కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సమస్యగా కాలుష్యం తయారవుతున్నదని, దాని కారణంగా ప్రపంచంలో ప్రతి సంవత్సరం 95 లక్షల మందికి పైగా చనిపోతున్నారన్నారు. మనదేశంలో 25 లక్షలకు పైగా చనిపోతున్నారని, మొదటి, రెండు స్థానాల్లో మనదేశం ఉందని తెలిపారు. ప్రభుత్వాలు, సంస్థలతో పాటు ప్రతి ఒక్కరు మారాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్రావు, వాకర్స్ నాయకులు బబ్బులు, స్కైలాబ్ బాబు, కిషన్ రావు, రవి, చందు, రఘురాం రెడ్డి, రమేష్, మాణిక్ రావు, సత్యనారాయణ, సునీల్, గిరిధర్, శ్రీదేవి, పద్మ, హైదరాబాద్ జిందాబాద్ నగర నాయకులు వీరయ్య, నాగేశ్వరరావు, మోహన్ నాయుడు, నాగేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీవో 46తో కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం

- పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

జీవో 46తో గ్రామీణ ప్రాంతాల పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ తెలంగాణలోని 24 , 25 జిల్లాల నుంచి పోలీస్ కానిస్టేబుల్ మెరిట్ అభ్యర్థులు జీవో 46 వల్ల నష్టపోయామని తమ గోడును విన్నవించేందుకు అన్ని జిల్లాల నుండి సుమారు 1600 మంది మంత్రినీ కలిశారు. టీఎస్ఎస్పీ బెటాలియన్ కానిస్టేబుల్‌ను భర్తీ చేశారో అదేవిధంగా 2022-23 నోటిఫికేషన్‌లో కూడా టీఎస్ఎస్పీ బెటాలియన్ పోస్టులను భర్తీ చేయాల్సిందిగా గ్రామీణ ప్రాంతా అభ్యర్థులు విన్నవించుకున్నారు. ఈ సమస్య పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి సమస్య యొక్క తీవ్రతరం చాలా ఎక్కువగా ఉందని దీన్ని తక్షణమే పరిష్కరించాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఆదేశించారని తెలిపారు. ఈ జీవో 46తో అన్ని గ్రామీణ జిల్లాల అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఈ సమస్యపై అన్యాయం జరిగిన అభ్యర్థులను న్యాయం చేకూర్చే విధంగా అక్కడ ఉన్న అధికారులను ఈ జీవో 46ని త్వంతగతిన పరిగణలోకి తీసుకొని పరిష్కారం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

నారాయణ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నారాయణగూడలోని నారాయణ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి వేడుకల ను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలిసి సాంప్రదాయ దుస్తులను ధరించి ముగ్గుల పోటీలు, గాలిపటాల తయారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ హర్ నీత్ కౌర్, వైస్-ప్రిన్సిపాల్ మోహీ ఉన్నీసా చేతుల మీదుగా మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. ధను ర్మాసంలో జరిగే ఈ సంక్రాంతి పండుగ విశిష్టత ను విద్యార్థులకు తెలియజేస్తూ భోగి పండ్లు పోశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం బాల పరమేశ్వర్, కో-ఆర్డినేటర్ భవాని, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొని ఒకరినొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, మాజీమంత్రి సీ కష్ణ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు కొనియాడారు. బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చికాగో వేదికగా భారతదేశ సాంస్కతిక, సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. నేటి ఆధునిక సమాజం లో అనేక సమస్యలు ఎదురవుతున్నప్పటికీ యువ త స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను అను సరించి విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి కష్ణ యాదవ్, సీనియర్ నేతలు వీరెల్లి చంద్రశేఖర్, నంద కిషోర్, సూర్య ప్రకాష్ సింగ్, అజయ్, శ్యామ్ రాజ్, నాగభూషణ్ చారి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందుని బోధనలను అందరూ ఆచరించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

యువత స్వామి వివేకాందను స్ఫూర్తిగా తీసుకుని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం బీజేపీ స్టేట్ ఆఫీసులో స్వామి వివేకాంద 161వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



సురేష్ మాట్లాడు తూ ఇనుపకండలు, ఉక్కునరాలున్న యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. సనాతన ధర్మ పూర్వ వైభవాన్ని తిరిగి స్థాపించ డానికే ఆయన భూమిపైకి తెంచారన్నారు. స్వా మి వివేకానంద బోధనలను అందరూ ఆచరిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, ప్రధానకార్యదర్శి ప్రేమేంద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ హాజరైవివేకానంద. ఆలోచన, ఆచరణ, విజయం వివేకానందుని విధానం. వివేకానందు డే యువతకు మార్గదర్శి, యువతలో మంచి ఆలోచనలతో భవిష్యత్తుని నిర్మిస్తే దేశమే ప్రపం చానికి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, దైవజ్ఞ శర్మ, ఎన్‌సిసి వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రపంచానికి మార్గదర్శకులు వివేకానంద స్వామి

కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రపంచానికి యువతకి సమాజానికి వివేకానంద స్వామి మార్గదర్శకులని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని గంగ నగర్ లో వివేకానంద జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథి హాజరై ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ చికాగో వేదికగా భారతదేశం యొక్క సాంస్కృతిక, భారతదేశ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని నేటి ఆధునిక సమాజంలో అనేక సమస్యలు ఎదురవుతున్నప్పటికీ యువత స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను అనుసరించి విజయాలు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్కే బాబు, చందర్, సురేష్ గౌడ్, మల్లికార్జున్, వాసు, కుమార స్వామి, హరీష్, మధు, రాజు, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి నృత్యోత్సవానికి మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-అంబర్‌పేట

సికింద్రాబాద్‌కు చెందిన కళాకతి నత్యాలయ వ్యవస్థాపక ప్రిన్సిపాల్ ఎం. భారతి సారథ్యంలో ఫిబ్రవరి 6,7 తేదీలలో యాదాద్రి నత్యోత్సవ్ పేరిట జాతీయ నృత్యోత్సవం రవీంద్రభారతి ఆడిటోరియంలో జరుగనుంది. ప్రతిష్ఠాత్మకమైన ఈ రెండు రోజుల ఉత్సవాన్ని ప్రారంభించాల్సిందిగా మంత్రి జూపల్లి కష్ణారావును సెక్రెటేరియట్‌లో నిర్వాహకులు శుక్రవారం స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. పద్మశ్రీ, సంగీత నాటక అకాడెమీ అవార్డులు పొందిన సుప్రసిద్ధ నాట్య నిపుణలతో నిర్వహించే ఈ రెండు రోజుల ఉత్సవం తొలి రోజైన 6వ తేదీ సాయంత్రం న్యూ ఢిల్లీకి చెందిన ప్రతిభా ప్రహ్లాద్ భరతనాట్యం, గీతా నారాయణ్ కూచిపూడి, ఒడిషాకు చెందిన మల్కామ్ ఫోక్ డ్యాన్స్ బంద ప్రదర్శన ఉంటాయి. అనంతరం కేరళకు చెందిన చిత్ర సుకుమారన్ మోహినీయాట్టం, న్యూఢిల్లీకి చెందిన అను, కాశ్ మాలిక్ బందం జానపద నత్యం ఉంటాయి. రెండో రోజైన ఏడో తేదీ సాయంత్రం న్యూఢిల్లీకి చెందిన భారతి శివాజీ మోహినీయాట్టం, తమిళనాడుకు చెందిన మాధవపెద్ది మూర్తి బందం కూచిపూడి నాట్యం, ఒడిషాకు చెందిన సుజాతా మహాపాత్రా వంటి ఉద్దండుల ప్రదర్శనలు ఉండనున్నాయి. భావితరాల మదిలో భారతీయ సంస్కతి, కళలు పరిఢవిల్లాలంటే ఈ తరహా ఉత్సవాల నిర్వహణ అనివార్యమని మంత్రి పేర్కొన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడిన జాతీయ నత్యోత్సవ నిర్వహణ గురుతర బాధ్యత భుజస్కంధాలపై వేసుకొన్న భారతిని మంత్రి మనస్ఫూర్తిగా అభినందించారు. ఒక మహా క్రతువులా నిర్వహించే ఈ ఉత్సవానికి తాను తప్పక హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | జనవరి 13 2024 | www.navatelangana.com


నవతెలంగాణ 2024 నూతన క్యాలెండరును ట్రాన్స్‌కోచీఫ్ మెట్రోజోన్ ఇంజనీర్ చిరం జీవి, అమీర్‌పేట జోన్‌ఇన్‌ఛార్జి రమేష్, లికవరీ ఎగ్జిక్యూటివ్ గిరిలు కలిసి విడుదల చేశారు.
-నవతెలంగాణ-జూబ్లీహిల్స్


నవ తెలంగాణ 2024 నూతన క్యాలెండర్‌ను డిప్యూటీ డీఇఓ సామెల్‌రాజ్, అమీర్‌పేట జోన్ ఇన్‌చార్జి రమేష్, ఎగ్జిక్యూటివ్‌గిరిలు కలిసి శుక్రవారం ప్రారంభించారు.
- నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రెయిన్-బో పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




నవతెలంగాణ-కంటోన్మెంట్

పాత బోయినపల్లి డివిజన్ పరిధిలో రెయిన్ బో పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోలాహలంగా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని, రంగురంగుల దుస్తులు ధరించి ప్రదర్శనలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం ఈ సంద ర్భంగా రంగోలికార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో నాగబాబుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యా ర్థులకు ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్‌నాగబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదు వులతోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హిం చ డంలో కూడా ముందంజలో ఉండాలని, తమ పాఠశాలలో విద్యార్థులకు చదువు తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తూ ఉంటామన్నారు. పిల్లలకు పం డుగలు సాంప్రదాయాన్ని గురించి తెలియ జేయాలని, సంక్రాంతి, దసరా, దీపావళి పండుగల ప్రత్యే కతను ప్రాధాన్యతను తెలిపేందుకు విద్యార్థులకు సాం స్కృతిక ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వామి వివేకానంద జయంతి పరిష్కరించుకొని శు క్రవారం వేడుకలను బోయినపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరి గిన వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ అధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలతో కలిసి జంపన ప్రతాప్ స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భ ంగా ఆయన మాట్లా డుతూ స్వామి వివేకానందను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన చూపిన బా టలో నడవాలని జపన ప్రతాప్ సూచించారు అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ జైన్ కుమార్తె దిశ జైన్ పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు భాస్కర్‌రెడ్డి శశి రాజ్,, గౌరా కుమార్, జ్ఞాన ప్రకాష్ యాదవ్,ప్రకాష్ యాదవ్ మల్లేష్, జితేందర్ ముత్యాలు జితేందర్ తదితరులు పాల్గొన్నారు,

వాహన చట్టంపై అవగాహన తప్పనిసరి

- ట్రాఫిక్ ఏసీపీ ఎన్ బి.రత్నం



నవతెలంగాణ-బంజారాహిల్స్

వాహన చట్టం తెలియని వారందరికీ అవగాహన కల్పించాలని ట్రాఫిక్ ఏసీపీ ఎన్ బి.రత్నం తెలియజేశారు. శుక్రవారం స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా, జాతీయ యువజన దినో త్సవం, నేషనల్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ తరుపున డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి నెక్లెస్ రోటరీ మీదుగా లుంబినీ పార్క్ వరకు ట్రాఫిక్ నియమాలు నిబంధనలు పాటిం చాలన్నా రు. వహనా చట్టంపై అవగాహన లేని వారికి అవగాహన కల్పించడం ఎంతో అవసం"మని డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా కొలతల గురించి తెలిసి ఉండాలనే సదుద్దే శంతో వాకథాన్ నిర్వహింమన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులందరినీ వై.రాజశేఖర్ , సీఐ సైఫాబాద్ అభినందించారు.

జీవో 46ను రద్దు చేయాలి.. నిరుద్యోగులు నిరసన



- పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి
- మధ్యాహ్న భోజన కార్మికులు విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారాహిల్స్

జీవో 46ను రద్దు చేసి నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టాలని వివి ధ జిల్లాలకు చెందిన నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను, వెంటనే చెల్లించాలని, అదే విధంగా పెంచిన మూడువేల జీతాన్ని ప్రతినెల 10వ తేదీ లోపే వేసే విధంగా చర్యలు చెల్లించాలని ప్రజాభవన్‌కు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరా యం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టడంతో పాటు పంజాగుట్ట పోలీసులు వారందరిని రాతపూర్వక మైన దరఖాస్తు కోసం ప్రగతి భవన్ లోపలికి సభ్యుల్లో కొంతమంది లోపలికి అనుమతించి రాతపూర్వకమైన ఫిర్యాదు అందజే యాలని సూచించడంతోపాటు అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

విద్యార్థుల జీవితాలను మార్చడానికి ప్రభుత్వం కృషి



- విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ-ఓయూ

పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలను మార్చ డానికి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన మౌళిక వస తులు కల్పించటానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఉన్న త విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నా రు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యా ర్థులకు అంతర్జాతీయ దృక్పథం, శాస్త్రీయ అధ్యయన పద్ధ తులపై విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో అమెరికా లోని హార్వర్డ్ కళాశాల, ఓయూతో కలిసి రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ప్రోగ్రాం ఫర్ సైంటిఫికల్ ఇన్‌స్పైర్డ్ లీడర్ షిప్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థుల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళి కాబద్దంగా కష్టపడాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. హార్వర్డ్ లాం టి అత్యున్నత విద్యాసంస్థల అధ్యాపకులు ఇక్కడికి వచ్చి బోధించటం ద్వారా విద్యార్థులకు విస్తృత అవగాహన ఏర్పడుతుందన్నారు.

ఈ సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు, శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆతిథ్యం కల్పించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ చొరవను అభినందించారు. హార్వర్డ్, ఓయూ అధ్యాపకులతో కూడిన ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రిని కలిశామని కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారని గుర్తు చేశారు. విద్యా ర్థులు బల మైన విజ్ఞాన పునాదిని ఏర్పాటు చేసుకోవాలని పాఠ శాల విద్యాశాఖ కమిషనర్ ఎ. దేవసేన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అవగాహనా స్థాయి అద్భు తంగా ఉంటుందని ఇందుకు సంబంధించిన పలు ఉదా హరణ లు చెప్పారు. వారంరోజుల పాటు జరిగిన ఈ కార్యక్ర మం ద్వారా విద్యార్థులు అనేక అంశాలపై పట్టు సాధిం చారని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్.లింబాద్రి అభిప్రాయపడ్డారు. విద్యా ర్థులకు శిక్షణ ఇవ్వటం ద్వారా వారి నుంచి ఎన్నో విషయాలను తాము కూడా నేర్చుకు న్నామని హార్వర్డ్ నుంచి శిక్షణకు నాయకత్వం వహించిన ప్రోగ్రాం డైరెక్టర్ ప్రొఫెసర్ డొమినిక్ మావో అభిప్రాయ పడ్డారు. అందరికీ విజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తోందని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ అన్నారు. అంతకు ముందు కార్యక్రమానికి స్వాగతోపన్యాసం చేసిన ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ఆచార్య జి. మల్లేశం పీఎస్ఐఎల్ ద్వారా గ్రామీణ పేద విద్యార్థులు భవిష్యత్తు పట్ల సానుకూల విశ్వా సాన్ని పెంపొందించుకుంటార న్నా రు. ఈకార్యక్రమానికి ప్రొఫెసర్ మల్లేశం పర్యవేక్షిం చా రు. సమన్వయ కర్తలుగా ప్రొ.బి.మంగు, డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సయ్యద్ అజీమ్ ఉన్నీసా, డాక్టర్ కొండా నాగేశ్వర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హా ర్వర్డ్ కళాశాల డీన్ డా.ఆండ్రియా రైట్, తెలంగాణ ప్రభు త్వ పాఠశాల విద్యాశాఖ నుంచి ప్రోగ్రామ్ నోడల్ అధికారి పి. మదన్ మోహన్, మంగారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనాలకు స్పందన

ఓయూ సమస్యలపై నివేదిక ఇవ్వాలి

నివేదిక కోరిన ప్రభుత్వం

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం లేడీస్ హాస్ట ల్స్ సమస్యలపై, పీహెచ్డీ విద్యార్థినీలకు భద్రత కల్పించాలని జనవరి 4న, రాస్తారోకో నిర్వ హించారు. అదే విధంగా లేడీస్ హాస్టల్ ఆహా రంలో క్వాలిటీ లేదని, నాసిరకమైన మెస్, ఇతర సమస్యలు పరి ష్కరించాలని లేడీస్ హాస్టల్ పీజీ విద్యార్థినీలు 9న, రాస్తారోకో చేసిన విషయం తెల్సిందే. దీనిపై జనవరి 5న, " కృతిమించు తు న్న ఆగంతుల చేష్టలు " పీహెచ్డీ గర్ల్స్ సమ స్య లపై, 12న, సమస్యలకు నిలయాలు లేడీస్ హాస్టళ్లు " పీజీ గర్ల్స్ సమస్యలపై కథనం వచ్చిన సంగతి తెలిసిందే. దీనితో స్పందించిన రాష్ట్ర ప్ర భుత్వం సమగ్ర నివేదికను ఇవ్వాలని ఓయూ అధికారులను కోరారు. దీనితో శుక్రవారం ఓ యూ లేడీస్ హాస్టల్ అధికారులు సమగ్ర రిపో ర్టును శుక్రవారం సాయంత్రం వరకు రాష్ట్ర ప్ర భుత్వ సంబంధించిన అధికారులు అందజేశా రని సమాచారం. ఇప్పటికై మంత్రి సీతక్క, మం త్రి కొండ సురేఖ లాంటి వారిని ఓయూ అధికారులు, ఇతర ప్రభుత్వ ప్రతినిధులు లేకుండా ఎవరైనా ఒక మహిళ మంత్రి ఇక్కడికి వచ్చి సమస్యలు స్వయంగా పరిశీలిస్తే బాగుం టుందని, తమ మాట్లాడాలని విద్యార్థినీలు కోరుతున్నారు. అప్పుడే వారికి అసలు నిజాలు వారికి తెలుస్తాయని విద్యార్థినీలు ప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదికను కోరిన నైపథ్యం శుక్రవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారాయణ లేడీస్ హాస్టల్స్ మెస్‌లు తనిఖీలు చేయడం విశేషం.

ఓయూ లేడీస్ హాస్టల్‌లో రిజిస్ట్రార్ తనిఖీలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ బాలికల వసతి గృహాల్లోని మెస్‌లను శుక్రవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీ నారాయణ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అధికారులకు సమాచారం ఇవ్వకుండానే మెస్‌లను పరిశీలించి విద్యార్థినిలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని ఇటీవల విద్యార్థినిలు ఆందోళనకు దిగటంతో రిజిస్ట్రార్ ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విష యంలో రాజీపడొద్దని ఆదేశించారు. ముున్ముందు ఆహారంలో విషయంలో విద్యార్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్య లు తప్పవని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులకు చెప్పినా సమస్యలు పరిష్కరించకపోతే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని రిజిస్ట్రార్ విద్యార్థులకు సూచించారు.

సాంకేతికమే సర్వత్ర కోరుకుంటున్నారు

- డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్త



నవతెలంగాణ-బంజారాహిల్స్

సాంకేతికమే సర్వత్ర కోరు కుంటున్నరని ఎంజీ మోటార్ ఇండియా ఆస్టర్-2024 పరిచయ వేదికలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్త తెలిపారు. శుక్రవారం బంజారా హిల్స్‌లోని షోరూంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన నూతనంగా సరికొత్త వేరియం ట్‌లు- స్ప్రింట్, షైన్, సెలెక్ట్, షార్ప్ ప్రో, సావీ ప్రో అధునాతన యూజర్ ఇంటర్‌ఫేస్‌తో అప్‌డేట్ చేసిన ఐ, ఎస్ఎంఏఆర్ టి 2.0తో (ఎక్స్- షోరూమ్) 9,98,000 రూపాయల నుండి ప్రారంభమవుయ్యే మోడల్స్‌ను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రవేశపెట్టారన్నారు. మోరిస్ గెరేజెస్ (ఎంజీ),అనేది 100 సంవత్స రాల చరిత్ర ఉన్న ఒక ఆటోమొబైల్ బ్రాండ్‌గా పేర్కొంటూ అత్యంత ఆధునిక సాం కేతిక కలిగి సాధారణ ప్రజానీకానికి అందుబాటు ధరల్లో అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న ఈ వేరి యంట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మా సేవ లు అన్ని వర్గాల ప్రజలకు అందజే యడమే లక్ష్య ంగా అందరికీ సౌకర్యవంతంగా రహదారులపై నడపగలేగే సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వాహనాలను అందుబాటులో ఉంచా మని ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజల గుండెల్లో పదిలంగా పీజేఆర్

- మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో గుర్తిం డిపోయే నాయకుడిగా కీర్తి గడించిన నాయకు ల్లో పీజేఆర్ ఒకరని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తాలో పీజేఆర్ విగ్రహం వద్ద దివం గత ప్రజా నేత పి.జనార్ధన్‌రెడ్డి జయంతి సం దర్భంగా కేక్ కట్ ఇతర సేవా కార్యక్రమాలకు హాజరై మాట్లాడుతూ కీర్తిశేషులు మాజీ మంత్రి సీఎల్పీ నాయకులు పి.జనార్ధన్ రెడ్డి దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గనికి మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా కొనసాగారన్నారు. ఆయన ప్రజల నాయకుడిగా ప్రజల మదిలో గూడు కట్టుకొని ప్రజా సేవలో అరుదైన నాయకుడిగా పేరుగాం చారన్నారు. పేదవాడికి అండగా నిలబడ్డ గొప్ప నాయ కుడు అధికారం ఉన్న లేకున్నా పార్టీ మారకుండా సిద్ధాం తక విలువలను పాటించిన గొప్ప నాయకుడని కొని యాడారు. పిజెఆర్ ఫౌండేషన్ పేరట అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి తండ్రికి తగ్గ తనయగా పేరు సంపాదించడమే కాకుండా ఆయన సేవ మార్గంలో కొనసాగడం గొప్ప ఆలోచన అని అన్నారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ చౌరస్తాలో పిజెఆర్ విగ్రహానికి మాజీ ఎంపీలు మల్లురవి, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి,హైదరాబాద్ నగరమేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని డివిజన్ల అధ్య క్షులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలొ ని పి.జె.ఆర్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆయన తనయుడు జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ యాదవ్, ప్రవీణ్ కుమార్, చంద్ర శేఖర్,రాజ్‌కుమార్,సందీప్‌రాజ్, గోపి పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ కృషి



- ప్రొ.జి.నాగరాజు

నవతెలంగాణ-ఓయూ

స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి చొరవ ఎనలేనిదని హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ.జి.నాగరాజు అన్నారు. శుక్రవారం ఓయూ అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రీసెర్చ్‌సెంటర్- ఉస్మానియా యూని వర్సిటీ, మహాత్మా జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్, మహ లకా బాయి చందా సెంటర్ ఫర్ ఉమె న్ స్టడీస్, బీసీసెల్, మైనారిటీస్ సెల్, ఎస్. సి/ఎస్.టీసెల్‌ల సం యుక్త ఆధ్వ ర్యంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబె ద్కర్ ఓయూ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన రోజు ను పురస్క రించుకుని " డా.బి.ఆర్ అంబేద్కర్ - గ్లోబల్ ఇంటలేచ్చు వాలిటి "అనే అంశంపైఏర్పాటు చేసిన ప్రసంగంలో తెలి పారు.డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.మంగు ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో ఓయు వీసీ ప్రొ. రవీందర్, డా. బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని విద్యార్థు లకు సూచించారు. రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, డీన్, డెవలప్‌మెంట్ అండ్ యూజీ సీ వ్యవహారాల ప్రొ.జి.మల్లే శం తమ అభిప్రాయాలను పం చు కున్నారు.ఈ కార్యక్ర మంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, మైనారిటీస్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సయ్యదా ఉన్నీసా, ప్రొఫెసర్ సీహెచ్. శ్రీనివాస్, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమా నికివిద్యార్థులు,రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా.. అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-బేగంపేట్



అక్షరవాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ 10వ సాంస్కృతిక వార్షిక దినోత్సవ మ హోత్సవాన్ని 11వ తేదీన హైదరాబాద్ నాంపల్లి, పబ్లిక్‌గార్డెన్స్ గార్డెన్స్ లలిత కళా తోరణంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయనను స్కూల్ మండలి సభ్యులు ముఖ్య అతిథులందరూ ఘనంగా సన్మానించారు. అనంతరం మిడిల్ బ్లాక్ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగత నృత్యం చేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ జి.వనజ వార్షిక నివేదికతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించి, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రయాణం, 2023-24లో రాష్ట్ర,జాతీయ స్థా యిలో విద్యార్థులు సాధించిన అ వార్డులు, విజయాల గురి ంచి వివరించారు. హెడ్‌గర్ల్ రస జ్ఞ కో-స్కాలస్టిక్ వివరా లను పంచుకున్నారు. హెడ్ బాయ్ భరద్వాజ్ 2023-24 స్కా లస్టిక్ విజయాలను వివరిం చారు.ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథులుగా ప్రభు త్వ సంస్కృతి, భాషా సంచా లకులు డాక్టర్ మామిడి హరి కృష్ణ, భారత ప్రభుత్వ ఆదా యపు పన్ను శాఖ ఐఆర్ ఎస్ ఆఫీసర్ బాలకృష్ణ ఈ వేడు కకు విచ్చేశారు. పల్లవిగ్రూప్‌ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ మల్కా కొమరయ్య ఈవార్షికోత్సవానికి హాజరై వివిధ కేట గిరీల హౌస్ కెప్టెన్లకు రోలింగ్ ట్రోఫీలు అందించా రు. అలాగే అకాడమిక్ స్పోర్ట్స్ రెండింటిలోనూ రాష్ట్ర, జాతీయ స్థాయి ఛాంపియన్లకు ట్రోఫీలు ప్రదానం చేశారు. అక్షర వాగ్దేవి, ఆర్జీఆర్ సిద్ధాంతి గ్రూప్ ఆఫ్ కాలే జెస్ ఫౌండర్ అండ్ వైస్ చైర్మెన్ పీఎల్ శ్రీనివాస్, డైరెక్టర్ సుశీల్ కుమా ర్, డైరెక్టర్ నిఖిల్, ట్రెజరర్ మురళి జనం పల్లి, శ్రీ హరి దంపతులు హాజరయ్యారు. నేషనల్ స్కేటిం గ్‌లో సాత్విక్ (గ్రేడ్ 4బి), వంశిక (గ్రేడ్ 5ఎ) అవార్డులు అందుకున్నారు. అలాగే రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడాకారులు శేఖర్, రోషన్ (గ్రేడ్ 9 హెచ్),తమన్నా(గ్రేడ్8ఎ), ఫలక్(గ్రేడ్ 9ఎ) విజేతలుగా నిలిచారు. విద్యార్థులందరూ 100శాతం భాగస్వామ్యంతో భారతీయ సంస్కృతిని ప్రదర్శించే నృత్యం, నాటకంతో సహా వివిధ ప్రదర్శన లతో ప్రేక్షకులను మం త్రముగ్ధులను చేశారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి.సుధ తో పాటు శిక్షణ డైరెక్టర్ పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డాక్టర్ రాధా సింగ్‌తో సహా ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠ శాల కార్యక్రమాలకు మద్దతునిస్తూ, ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ వనజ, వైస్ ప్రిన్సిపల్ రచన సింగ్, నిర్వహించినందుకు పాఠశాలను అభినందించారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవ తెలంగాణ-బంజారా హిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లో వివాదాస్పద స్థలంలో నిర్మించిన వైన్‌షాప్‌ను షేక్‌పేట తహసీల్దార్ అనిత రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కి కూతవేటి దూ రంలో ఉన్న ఈ స్థలంలో గతంలో ప్రభుత్వ భూమి అంటూ బోర్డును ఏర్పాటు చేశారని, సదరు భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడమే కాక వైన్‌షాప్ నిర్వహించనున్నట్లు కొంతకాలంగా తీవ్రస్థాయిలో వివాదం నెలకొంది. ఈ నేప థ్యంలో పూర్తి వివరాలను పరిశీలించి షేక్‌పేట రెవెన్యూ అధికారులు శుక్రవా రం ఉదయం జేసీబీ సాయంతో నిర్మాణాలను కూల్చివేశారు. ఈ చర్యతో స్థలా న్ని లీజుకు తీసుకున్న వారు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎక్సైజ్ అనుమతులు పొందిన తాము యజమాని భరోసాతో నిర్మాణాలు చేపట్టి స్టా కున్ సైతం భద్రపరిచినట్లు చెప్పారు.ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్మాణాల నుంచి కూల్చివేయడంతో తీవ్రంగా నష్టపో యామని వాపోయారు.

నా సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

షేక్ పేట తహసీల్దార్ అనిత రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

తన సంతకాన్ని ఫోర్జరీ చేసి కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర సర్టిఫి కెట్లను జారీ చేసిన మీసేవ సెంటర్ నిర్వా హకుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవా లని షేక్‌పేట తహసీల్దార్ అనిత రెడ్డి బం జారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్ నెంబర్ 3లోని షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న జిరాక్స్ సెంటర్‌లోని మీసేవ సైతం కొనసాగుతుంది. రెవిన్యూ శాఖ నుంచి దరఖాస్తులు కోసం వచ్చేవారు ఇక్కడి నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేవారు. ఇలా దరఖాస్తు చేసుకున్న అనంతరం రెవెన్యూ అధికారులు పరిశీలించి సర్టిఫికెట్లను జారీ చేస్తారు. కాగా రెవిన్యూ అధికారులు రిజెక్ట్ చేసిన వారు కూడా సర్టిఫికెట్లు పొందినట్లు తెలుసుకున్న తహసీల్దార్‌తన సంతకానికి కాపీ చేసి సర్టిఫికెట్ జారీ చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదులు అందుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.



స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వ ర్యం లో ఇసామియ బజార్ కమ్యూ నిటీ హాల్ వద్ద స్వామి వివేకా నంద జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకా నంద విగ్రహానికి యువజన సంఘం అధ్యక్షులు బి సతీష్ గౌడ్. ఆర్ ఎ వినోద్ కుమార్, నాగరాజు గుప్తా, హెచ్ కుమార్ పూల మాలవేసి నివాళులర్పిం నివాళులర్పించారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వివేకానంద పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం కాలనీలోని స్వామి వివేకానంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బసవన్న, హరిదాసు వేషధారణతో అందరిని అలరించారు. విద్యార్థినిలు ముత్యాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో పాఠశాల ప్రాంగణం అంత పండుగ వాతావరణాన్ని తలపించేలా చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కొండేటి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి సాంప్రదాయాన్ని భావి తరాలకు తెలిసే విధంగా ఈ సంక్రాంతి పండగ కార్యక్రమాన్ని పిల్లల చేత చేపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



నవతెలంగాణ-దుండిగల్

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శుక్రవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మ గుడిలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మకర సంక్రాంతి సంబరాలు ఉమాంగ్ పేరుతో స్టూడెంట్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కటి రంగు రంగుల రంగవల్లులతో కళాశాలలో అలంకరించారు. కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్, విద్యార్థులు కలిసి పతంగులను ఆనందోత్సవాలతో ఎగరేశారు. ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంగా మన మకర సంక్రాంతి జరుపుకుంటామని తెలిపారు. కళాశాల సెక్రటరీ టివి.రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగను రైతుల పండుగ అని కూడా పిలుస్తారన్నారు. మకర సంక్రాంతి వేడుకలకు అధ్యాపకులు విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చారని అందరి అభినందించారు. వివేకానందుని జన్మదినాన్ని యూత్‌గా జరుపుకుంటున్నామని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి మాట్లాడుతూ రంగోలిలు విద్యార్థినీ, విద్యార్థులు చాలా చక్కగా తయారు చేశారని అభినందించారు. వివిధ పోటీల్లో ప్రతిపకనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టి.వి రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పిఆర్‌ఓ రవి, సుధాకర్, వివిధ విభాగాతిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలుకు ప్రతిబింబం సంక్రాంతి

- డైరెక్టర్, ప్రిన్సిపాల్ తాటిచెర్ల హేమలత
- క్యాపిటల్ డిగ్రీ,పీజీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు రాష్ట్రాల ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని క్యాపిటల్ డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ తాటిచెర్ల హేమలత సత్య నారాయణ అన్నారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్, హెచ్ఎంటి సొసైటీ కాలనీలో గల కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ విశిష్టతకు సంబంధించిన భోగిమంటలతో ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆమె సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతులు, మహిళల్లోని సృజనాత్మ కతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహదపడతాయని తెలిపారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవ (వివేకానందుడి జయంతి)శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్రాంతి శోభ వెల్లివిరియాలి



- కార్పొరేటర్ కొలుకుల జగన్
- చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి రంగోలి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇంట్లో సంక్రాంతి శోభ వెల్లి విరియాలని ఈ పండుగకు ఎంతో విశిష్టత ఉందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మకర సంక్రాంతి పర్వదినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుంనగర్‌లోని చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా పాఠశాల ఆవరణలో భోగిపండ్లను చిన్నారులకు పోసి చిన్నారులనూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో పాటు జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, యువతులు, విద్యార్థుల్లోని ప్రతిభ, సృజనాత్మక వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు పారితోషికాలను, బహుమతులను వారు అందజేశారు. మహిళల విభాగంలో ప్రథమ బహుమతి టి.జ్యోతి రూ.4000 నగదు, రెండవ బహుమతి వి.స్వాతి రూ.2000 నగదు, తృతీయ బహుమతి-కె.. సౌజన్యకు రూ.1000, నగదు తోపాటు విద్యార్థుల విభాగంలో -ప్రథమ బహుమతి-జుహి రూ.500, రెండవ బహుమతి వి.అక్షయ (పదవ తరగతి) రూ. 300, తృతీయ బహుమతి భావన(ఎనిమిదవ తరగతి) కి రూ.200, నగదు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మంగ దేవి, శివరాత్రి నిఖిల్, ప్రిన్సిపాల్ శివరాత్రి సాయితేజ, వైస్ ప్రిన్సిపాల్ సరిత కిశోర్, ఇన్‌చార్జి గీత ఉపాధ్యాయులు సుధ, అఖిల్ దాస్, రాణి, నవత, సవిత, ప్రియాంక, కవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యా మందిర్ హై స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్లో స్వామి వివేకాన జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వివేకానందుని జన్మదినం ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన జరుపుకుంటా మన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించు కొని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నేటి యువత ఆయన అడుగుజాడలో నడవాలని కోరారు. ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరెస్పాండెంట్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ లతా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా సూరారం కాలనీలోని స్వామి వివేకానంద పాఠశాల నుంచి రామలీల మైదానం వరకు ర్యాలీగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలిరాగా అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. వివేకానంద నామస్మరణలతో, నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ కొండేటి నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని, యువజన చైతన్యమే లక్ష్యంగా యువత దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడన్నారు. నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.



సేవా కార్యక్రమాల్లో బ్రాహ్మణులు పాల్గొనడం అభినందనీయం



- మేడ్చల్ ఏసీపీ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలో భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరానికి మేడ్చల్ ఏసీపీ సామల వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం ఇతర సంఘాలకు ఆదర్శమన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ వందమందికి పైగా ఈ వైద్య శిబిరం సేవలు పొందారని పలువురు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సూరారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై జె.నారాయణసింగ్, సిఎంఆర్ హాస్పిటల్ పిఆర్వో దుర్గాప్రసాద్, డా. హుస్సేన్, గణేష్ తదితరులు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గురజాడ రంగారావు, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు, చక్రధారి శ్రీరామశర్మ, కార్యదర్శులు హరిరాఘవేంద్ర, శ్రీధరాచార్యులు, సంజీవరావు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సెట్‌లలో తెలంగాణ ప్రొఫెసర్లను నియమించాలి



- జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల భిక్షపతి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

2024 లో నిర్వహించే సెట్ లలో తెలంగాణ ప్రాంత సీనియర్ ప్రొఫెసర్లను నియమించాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల భిక్షపతి కోరారు. గతంలో ఎంసెట్, ఈసెట్, పీజీ సెట్‌లలో తెలంగాణ వారికే ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జేయన్టీయు హెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ గతంలో నియమించిన ప్రో.దీనకుమారి, కోకన్వీనర్ ప్రో.విజయ్ కుమార్ రెడ్డి బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించినందువల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి సింగరేణి అర్హత పరీక్షలో చేసిన అవకతవకలపై కోర్టు చుట్టూ తిరగవలసి వచ్చిందన్నారు. అతనికే జెన్కో, నర్సింగ్ అప్పగించి పలు అవినీతికి పాల్పడ్డారని, తెలంగాణ ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని 2024 సంవత్సరంలో తెలంగాణ ప్రాంత ప్రొఫెసర్లను నియమిస్తే సామర్థ్యం ఉన్న విద్యార్థులకు ర్యాంకులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ మళ్లీ వీరిలో ఎవరికైనా తెలంగాణ ప్రాంతీయేతర ప్రొఫెసర్లకు కేటాయించినట్లయితే విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకించి, మరో ఉద్యమానికి పూనుకోవాల్సి వస్తదని హెచ్చరించారు. అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లర్ సందీప్, శ్రీను నాయక్, శ్రీనివాస్, ప్రణయ్, బాలాజీ, విష్ణు, వినోద్, విక్రమ్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద మార్గం ఆచరణీయం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిత్యం ఆచరణీయం స్వామి వివేకానంద చూపిన మార్గమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలకు ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులులతో కలిసి హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 125 మంది యువకులు రక్తదానం చేశారు. మల్లారెడ్డి ఆసుపత్రి సూరారం ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమే జీవితం, బలహీనతయే మరణం అంటూ ఎన్నో అద్భుతమైన సూక్తులు చెప్పారన్నారు. యువతను బలహీనతను అధిగమిస్తూ నిత్యం మానసికంగా దృఢత్వంగా తయారయ్యేందుకు ఎంతగానో సూక్తులు ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుడు చూపిన మార్గాన్ని ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పీవీ.రాజమ్, యువజన సంఘం నాయకులు రంగా సాయి గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, రాజి రెడ్డి, నీలగిరి, ఎల్లయ్య, రామ చందర్, చిన్న, ఆంజనేయులు, నాగరాజు, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జగద్గిరిగుట్ట పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో గల బాపూజీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు ,విద్యార్థినిలు రంగురంగుల రంగేళి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో పేరు ప్రఖ్యాతలు, మంచి గుర్తింపు వస్తాయన్నారు. తమ విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టతతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీజేఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం



- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

పేద ప్రజలకు స్వర్గీయ పీజేఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్‌లో పబ్బపతి రెడ్డి, జనార్ధన్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పీజేఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించిన మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోకజవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మాస్ లీడర్‌గా రాష్ట్రంలో ఇప్పటికి అయన పేరుని తల్చుకోవడం జరుగుతుందని తెలిపారు. నేటి తరం రాజకీయ నేతలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు, కార్మికులకు అండగా ఉన్న మహోన్నత వ్యక్తి, చివరి క్షణం వరకు ప్రజా సంక్షేమం కోసం పరితపించిన పీజేఆర్ ప్రజల హృదయాలలో చిరస్మణీయంగా గూడు కట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్, ప్రతాప్ రెడ్డి, మధు మోహన్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయంలో 'సువర్ణ పుష్పార్చన'



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజిగూడలో గల మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వారికి 'సువర్ణ పుష్పార్చన' గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే అత్యంత విశిష్ట మైన, అరుదైన మరకత మణితో మలిచిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామిని దర్శించుకున్న వారికి అంతా మంచే జరుగుతుందన్నారు. ఎల్లవేళలా ఆరోగ్యం, కీర్తి, ప్రతిష్ట, ఐశ్వర్యాభివృద్ధి, మనశాంతి, ఉద్యోగ, వివాహ, సంతాన ప్రాప్తి కలుగుతుందని తెలిపా రు. చిలకలగూడ చౌరస్తా, బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద అనునిత్యం ఎందరో అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించవచ్చని ఆయన భక్తులను కోరారు.

ఘనంగా రావుల శేషగిరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి జన్మదిన వేడుకలు గురువారం శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం డివిజన్ పరిధి దేవేందర్ నగర్ చౌరస్తాలో డాక్టర్ మచ్చేందర్ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 200 మంది పేదలకు వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి సోదరుడు రావుల రాజు, రావుల పృధ్వీ , నవా పాషా స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈసీలో జాతీయ యువజన దినోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

స్వామి వివేకానంద 160వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, ఎస్ఏసీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వివేకానంద చూపిన మార్గాన్ని అనుసరించాలని తద్వారా భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా ముందడుగు వేయగలరని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వివేకానంద జీవిత చరిత్ర తప్పక చదవాలని, ముఖ్యంగా నేటి సమాజానికి అవసరమయ్యే మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, ఆధ్యాత్మికత వంటి ఎన్నో విషయాలను అలవర్చుకో వచ్చుని, కోరారు. కళాశాల పలువురు విద్యార్థులు స్వామి వివేకానంద సమాజానికి చేసిన కృషి పై ఉపన్యాసించారు. అనంతరం కళాశాలలో వివేకానంద చిత్రపటానికి పూలమాలను వేసి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం, ఎస్ఏసి డీన్ డా.టీ.ల్ రామదాసు, ఎస్ఏసి కన్వీనర్ శైలజ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | జనవరి 13, 2024 | www.navatelangana.com

నాలాను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలోని శ్రీ సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌లోని నాలాను, విరాట్ నగర్ కాలనీలో నాలాను అక్రమించుకుని నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఆక్రమణ విషయాన్ని శ్రీసాయి కృష్ణ ఎన్‌క్లేవ్ అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తిరుమల్‌రెడ్డి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతటి వారైన వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమారస్వామి, తిరుమల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, రమేష్ చౌదరి, నాయకులు కనకరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్‌గౌడ్ జయంతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణ మాజీ సర్పంచ్ దివంగత రామన్నగారి రాజేశ్వర్ గౌడ్ (చిలుక రాజు) జయంతిని వారి కుమారుడు మున్సిపల్ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని కింది బస్తీలో చిలుకరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మణికంఠ గౌడ్, కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ స్వర్గీయ చిలుక రాజు మేడ్చల్ పట్టణంలోని పేద బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పరితపించేవారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శివకుమార్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాగేందర్, పెంజర్ల భాస్కర్ యాదవ్, విజయ్ కుమార్ చారి, కౌడే శ్రీశైలం, ఆరీఫ్, యాదగిరి, అఖిల్, బబ్లూ, సాయి, ధను, చింటు, సాయి పాల్గొన్నారు.

మద్యం షాపుల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- అబ్కారి శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

అబ్కారి శాఖ నిబంధనలకు విరుద్ధంగా మేడిపల్లి పీఎస్ పరిధిలోని కొన్ని మద్యం దుకాణలు వ్యాపారం చేస్తున్నాయని సదరు షాపులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఘట్కేసర్ ఎక్సైజ్ సీఐకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మేడిపల్లిలోని లక్ష్మీవైన్స్, ఎస్వీడీ వైన్స్, బోడుప్పల్‌లోని కట్టమైసమ్మ వైన్స్, శివ వైన్స్, చెంగిచెర్ల ఎస్వీడీ వైన్స్‌ల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ రాళ్లతో టేబుల్స్ ఏర్పాటు చేసి సిట్టింగ్ నిర్వహించడం, ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిల్స్ అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఇదంతా అబ్కారి శాఖ నిబంధనలకు వ్యతిరేకమని తెలిపారు. నివాసాల మధ్యనే మద్యం దుకాణాలు ఉండడంతో సిట్టింగ్ వలన జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాలలో ఏర్పాటు చేసిన సిట్టింగ్‌ను తొలగించాలని కోరారు.

అనుమతి లేని చోట మద్యం దుకాణం వద్దు



బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 150లో మద్యం దుకాణం నిర్వహణ కోసం కార్పొరేషన్ అనుమతులు లేకుండానే భారీ షెడ్ నిర్మాణం చేస్తున్నారని, ఇది పూర్తిగా నిబంధనల కు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. కాబట్టి జనాలను ఇబ్బంది పెట్టేలా ఉన్న మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వొద్దని అబ్కారి శాఖ సీఐకి ఫిర్యాదు చేశారు.

నాగారం సెరినిటీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





నవతెలంగాణ-కీసర

సంక్రాంతి సందర్భంగా మహిళలు వేసే రంగవల్లులు, మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింభిస్తాయని నాగారం సెరినిటీ మోడల్ హైస్కూల్ కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది స్వామి వివేకానంద జయంతిని సెరినిటీలో జరుపుకుంటారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉదయం నుంచి వందలాది మహిళలు రెండు ప్రాంగణాలలో కోలాహలంగా, రమణీయంగా రంగవల్లులు వేశారు. విద్యార్థులు ఆనందంగా పతంగులు ఎగుర వేశారు. ఉత్తమ రంగవల్లులుకు, పాల్గొన్న ప్రతి మహిళకు పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'సోర్స్ సెగ్రిగేషన్'లో ముందుండాలి



- మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ నమ్య నాయక్

నవతెలంగాణ-బోడుప్పల్

సోర్స్ సెగ్రిగెషన్‌లో పీర్జాదిగూడ ముందుండాలని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన సోర్స్ సెగ్రిగెషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పీర్జాదిగూడలో తడి, పొడి చెత్త వేరు చేసి స్వీకరించడంలో ఏర్పడుతున్న సమస్యలను తెలుసుకుని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా తడి, పొడి, హానికారక చెత్తను "సోర్స్ సెగ్రిగేషన్" పద్ధతి ద్వారా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని సూచించారు. స్వచ్ఛ ఆటో కార్మికులు ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించాలని తెలిపారు. చెత్తను సేకరించకపోతే ఆ చెత్త రోడ్డుమీద పడుతుందని తెలిపారు. దీంతో ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను విషజ్వరాలకు గురిచేస్తాయన్నారు. అధికారుల సూచనల ప్రకారమే డబ్బులు వసూలు చేసుకోవాలని, ఎక్కువ డిమాండ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చెత్త సేకరించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఆటో కార్మికులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. స్వచ్ఛ కార్మికులకు మాస్క్, చేతికి గ్లౌస్‌లు, యూనిఫామ్, బూట్లు అందజేయాలని అధికారులను ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో వచ్చే కాలుష్యం, దానితో కలిగే ప్రభావాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాటి నివారణకు "బర్తన్ బ్యాంక్ (స్టీల్ పాత్రల బ్యాంక్)"లను ఏర్పాటు చేశామన్నారు. ఫంక్షన్‌లలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా వాడుతున్నారని తెలిపారు. శుభకార్యాలల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడానికి కృషి చేయాలని కోరారు. కమిషనర్ నమ్య నాయక్ మాట్లాడుతూ.. రోడ్లపై చెత్త వేయడం ద్వారా కలిగే అనర్థాల గురించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సామాజిక మధ్యమాలు, స్వచ్ఛ ఆటోలతో ప్రకటనలతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అయినా కొంతమంది బహిరంగ ప్రదేశాలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, నాలాలు, కాలువలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను వేస్తున్నారని పేర్కొన్నారు. వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, యాసరం మహేష్, ఈశ్వర్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఐటీసీ ప్రతినిధులు, వార్డు ఆఫీసర్లు, స్వచ్ఛ కార్మికులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ కోర్టులో వివేకానంద జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ కోర్టులో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటు చెప్పినటువంటి మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానందను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కిరీట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, సభ్యులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి
- దేశ గొప్పదనాన్ని చాటిచెప్పిన మహనీయుడు
- నివాళులర్పించిన రాజకీయ, యువజన సంఘాల నేతలు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. బలమే జీవితం, బలహీనతయే మరణం అంటూ ఎన్నో సూక్తులు యువతకు చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మర్రి నర్సింహ రెడ్డి, కౌన్సిలర్లు జాకట దేవ, కౌడే మహేష్, తుడుం గణేష్,బత్తుల శివకుమార్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ ఉన్నారు. ఎల్లంపేట గ్రామంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గిర్మాపూర్ గ్రామంలో శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లావణ్య హన్మంత్ రెడ్డి, రాఘవ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. నూతనకల్ గ్రామంలో సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



మేడ్చల్‌లో..

కాప్రాలో..



కాప్రాలో..

స్వామి వివేకానంద జయంతిని కాప్రా డివిజన్ గాంధీనగర్ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ సహాయక కార్య నిర్వాహక కార్యదర్శి హరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని తెలిపారు. వివేకానంద తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపి జాతీయభావాన్ని పెంపొందించారని పేర్కొన్నారు. చికాగోలో జరిగిన పాశ్చాత్య దేశాల సదస్సులో మాట్లాడడంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా నాయకులు శివరామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మోహన్, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, సభ్యులు రాంచందర్, రాకేష్, సిద్ధూ తదితరులున్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో..

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఫేజ్-1 ప్రధాన కూడలిలోని వివేకానంద విగ్రహానికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ.. లేవండి, మేల్కొండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి అని యువతకు స్ఫూర్తినిచ్చిన ఆధునిక భారతీయ మునీశ్వరుడు అని కొనియాడారు. కార్యక్రమంలో నర్సింహరావు, మహేష్, రాంప్రదీప్, పి.బ్రహ్మచారి, పసునూరి బ్రహ్మచారి, ఉల్లెం బాలరాజు, గడియారం రామకృష్ణ, కృష్ణమూర్తి, అశోక్, సాయి కుమార్ ముదిరాజ్, నవీన్ గౌడ్, కుమార్, చారి, బాలయ్య గౌడ్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ ఘోరి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

అరోరా కళాశాల ప్రిన్సిపాల్ మహేష్ బాబు

బోడుప్పల్‌లో..

స్వామి వివేకానందను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆరోరా కళాశాల ప్రిన్సిపాల్ మహేష్ బాబు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా అరోరా కాలేజీలో నిర్వహించిన వివేకానంద జయంతికి ముఖ్యతిథిగా హాజరయ్యారు. స్వామి వివేకానంద బోధనలను భావితరాలకు అందించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ రెడ్డి, సుప్రియ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద : కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్‌లో..

స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. వివేకనంద జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ చౌరస్తాలో, ఉప్పల్ వివేకానంద యూత్ అసోసియేషన్ చాకలి బస్తీలో ఉన్న విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ యావత్తు ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, పిటల్ నరేష్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్,చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, నిరంజన్, బాలకృష్ణ, డివిజన్ యూత్ అధ్యక్షుడు రాజు, బూత్కూరి నవీన్ గౌడ్, సురేష్, సాయిగౌడ్, అనీల్, శ్రీను, రాజు, రాకేష్, నవీన్‌చారి ఉన్నారు.

వివేకానంద ప్రతి ఒక్కరికీ ఆదర్శం

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసరలో..

వివేకానంద ప్రతి ఒక్కరికీ ఆదర్శవంతుడని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వామి వివేకానంద 161వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పల్‌లో..

చీర్యాలలో

చీర్యాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగ ధర్మేందర్ ,బీజేపీ సీనియర్ నాయకుడు కొల బాలరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కీసరలోని చీర్యాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



కీసరలో నివాళులర్పిస్తున్న కౌకుంట్ల చంద్రారెడ్డి తదితరులు



బోడుప్పల్‌లో..



కాప్రాలో..

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని తిరుమ లానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శుక్రవారం బహుమతులను అందజేశారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేశ్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు , శ్రీనివాస రావు, మురళీకృష్ణ, రంగసాయి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలో

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ నందు సంక్రాంతి సంబరాలు గణంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో TDF USA మాజీ అధ్యక్షులు కవిత చల్లా, TDF USA అధ్యక్షుడు దివేశ్ అనిరెడ్డి, ఏఎస్‌రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మహిపాల్ రెడ్డి, TDF India General secretary రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. వారికి శ్రీమతి కవిత చల్లా బహుమతులు అందజేశారు. అనంతరం కవిత చల్లా మాట్లాడుతూ.. పాఠశాలలో బాత్‌రూంల నిర్మాణానికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పావనిరెడ్డి, కవిత చల్లా, దివేశ్ అనిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డిలను పాఠశాల కమిటీ సభ్యులు బాలకృష్ణ, లక్ష్మీ ప్రధానాచార్యులు రాధిక సన్మానించారు.





ఉప్పల్‌లో..

స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతిని పురస్కరించుకొని విద్యార్థులు ముగ్గులతో సందడి చేశారు. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి ఎంతగానో ఆకట్టుకున్నారు.

అనంతరం స్వామి వివేకానందకు స్ఫూర్తి మహిళా కళాశాల కరస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్ నివాళులర్పించారు.

నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-బోడుప్పల్

సంక్రాంతి సందర్భంగా నారాయణ పాఠశాలలో హరిదాసు విన్యాసాలు, భోగి మంటలు, సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాల పరమేశ్వర్, ప్రిన్సిపాల్ సత్యవాణి, రజహాన్, లక్ష్మీ, భవాని ఉన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద, అనిశెట్టి ప్రభాకర్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

స్వామి వివేకానంద, ప్రముఖ కవి అనిశెట్టి ప్రభాకర్‌ల జయంతిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని ఎన్వీ భాస్కరరావు భవన్‌లో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ, రిటైర్డ్ తెలుగు పండితులు లక్ష్మ య్యలు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనిశెట్టి ప్రభాకర్ చిత్రపటానికి భారత నాస్తిక సమాజం నాయకులు రషీద్ ద్రవిడ, విద్యావేత్త నాగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద అసలు పేరు రవీంద్రుడు అని ఆయన తండ్రి లాయరు, హేతువా ద భావాలు కలిగిన వ్యక్తి అని చెప్పారు. యువకులు గుడులకు, చర్చిలకు, మసీదులకు వెళ్లేదానికంటే ఫుట్‌బాల్ గ్రౌండ్‌కు, విద్యాలయాలకు వెళ్లితే ప్రయోజనం ఉంటుందని నాడు వారు చెప్పిన విషయాలను గుర్తు చేశారు. రషీద్ ద్రవిడ మాట్లాడు తూ.. వివేకానందుడు ప్రశ్నను తన ఉనికిగా నిలుపుకున్నారని అన్నారు. హిందూ మతంలోనే ఉంటూ హిందూ మతంలో ఉన్న రుగ్మతలను ఎండగట్టి దానికి వ్యతిరేకంగా నిలిచాడని చెప్పారు. కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ..నాటి సమాజంలో దూరదృష్టితో అనేక భాషలను, గ్రంథాలను చదివి దానిలోనే తార్కికతత్వాన్ని మనిషి మనుగడ ఆవశ్యకతను వివరించారు. నాగయ్య మాట్లాడుతూ.. ప్రజల ను మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ సమాజ పురోగ మనానికి దుహదపడాలని అన్నారని చెప్పారు. జయ రాజు మాట్లాడుతూ వివేకానందుడి జీవిత విశేషాల తో పాటు అనిశెట్టి ప్రభాకర్ రచించిన కవితలు, ఇతర అంశాలను చెప్పారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు రుక్కయ్య అధ్యక్షత వహించారు. అనంతరం శివప్రసాద్, శారద, కోమటి రవి, గొడుగు యాదగిరిరావు ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగు నాడు ప్రసాద్, గౌసియా, ప్రసాద్ బాబు, కోమటి రవి, నాగయ్య, శారద పాల్గొన్నారు.

కాలడేరా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరాలో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా భోగి మంటలు, ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. పలు రకాల పండ్లను సేకరించి పండ్ల ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేశ్వర్ పురాతన కాలం నుంచి.. ప్రస్తుతం వరకు గల నాణేలను సేకరించి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సైదాబాద్ మండల డిప్యూటీ ఈవో రాధాకృష్ణ, స్థానిక డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు మండడి వెంకట్ రెడ్డి, పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మీ, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు అమ్మాజీ జయలక్ష్మి సుజాత, హృదయమేరి, నిర్మల, రేష్మ బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటు ట్రావెల్స్‌పై ఆర్టీఏ దాడులు

- 117 బస్సులపై కేసులు నమోదు
- సీఎఫ్, ఫెనాల్టీ, పన్నులు రూపంలో రూ. 6.67లక్షలు వసూలు
- మరో వారం రోజులు కొనసాగనున్న ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో రవాణా అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఆధ్వర్యంలో ఆర్టీఏ అధికారుల ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలను విరుద్ధంగా తిరుగుతున్న 117 బస్సులపై కేసులు నమోదు చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మరో వారం రోజుల పాటు తనిఖీలను కొనసాగించనున్నారు. ఇందుకోసం రవాణా అధికారులను పలు బృందాలుగా ఏర్పాటు చేసి ఈనెల 20వరకు నగరంలోని బెంగళూరు, గుజరాత్, ముంబై, నాగ్‌పూర్, విజయవాడ జాతీయ రహదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా పర్మిట్ ఉల్లంఘనలు, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, అధిక టికెట్ ధరలు, వాహన సామర్థ్య పరీక్షలు(ఫిట్‌నెస్), ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక యంత్రాల్లేని బస్సులు, కమర్షియల్ గూడ్స్ మోసుకెళ్లే బస్సులను గుర్తించి కేసులు నమోదు చేయనున్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్

సంక్రాంతి పండగ నేపథ్యంలో మహానగరం నుంచి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు రోజుకి దాదాపు వెయ్యికిపైగా ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుండగా.. ఇందులో వందలాది ప్రయాణికులను తరలిస్తాయి. వీటిల్లో చాలా బస్సులు కాంట్రాక్ట్ క్యారియర్ కింద నమోదు చేసుకుని స్టేజీ క్యారియర్ల కింద తిప్పుతున్నాయి. అయితే సంపాదనే పరమావధిగా నడిపిస్తూ.. ప్రయాణికుల భద్రతకు సంబంధించి నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు లాంటి కనీస జాగ్రత్తలు సైతం తీసుకోవడం లేదు. అగ్నిమాపక యంత్రాలు లేకుండా వందల కి.మీ. మేర బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. పండుగ వేళ ప్రయాణికుల రద్దీని ఆసరగా చేసుకుని ఎడాపెడా చార్జీలు వసూలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపడుతుండగా.. గడిచిన నాలుగైదు రోజులుగా రవాణా అధికారులు 300లకుపైగా బస్సులను తనిఖీ చేయగా 117 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఆయా బస్సుల నుంచి కాంపౌడింగ్ ఫీజు కింద రూ.2.5లక్షలు, టాక్స్, ఫెనాల్టీ రూపంలో రూ.4.17లక్షలు.. ఇలా మొత్తం రూ.6.67 లక్షల వరకు జరిమానా వసూలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రయివేట్ ట్రావెల్స్ నిర్వాహకులు నడుచుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ జేటీసీ సి.రమేష్ హెచ్చరించారు. మరో వారం రోజుల పాటు ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని జేటీసీ తెలిపారు.

ప్రపంచానికి వినోద విప్లవం ఈ లఘు చిత్రాలు

- ప్రముఖ నటుడు దర్శకుడు తనికెళ్ల భరణి
- ఘనంగా దాశరథి థియేటర్ శతజయంతోత్సవం



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రపంచానికి వినోద విప్లవాన్ని అందిస్తున్నాయి లఘు చిత్రాలు అని ప్రముఖ నటుడు దర్శకుడు తనికెళ్ల భరణి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాశరథి థియేటర్స్ శతజయంతి ఉత్సవాలు తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ప్రముఖ నటుడు దర్శకుడు తనికెళ్ల భరణి, ప్రముఖ సాహితీవేత వంశీ రామరాజు, నటుడు సూరి సీతారాం, దాశరథి థియేటర్స్ కన్వీనర్ బిడిఎల్ సత్యనారాయణ, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు నటుడు తనికెళ్ల భరణి దర్శకత్వం వహించిన సిరా లఘు చిత్రాన్ని సభకు పరిచయం చేశారు. అనంతరం ముఖ్య అతిథి తనికెళ్ల భరణి మాట్లాడుతూ. ప్రపంచంలోని వేగవంతమైన జీవనంలో అతిపెద్ద విషయాన్ని కూడా కొండను సైతం ఒక ఉండలా చూపగల శక్తి కేవలం లఘు చిత్రానికి మాత్రమే ఉందన్నారు. ఇప్పుడు లఘు చిత్రాల యుగం నడుస్తుందని తెలిపారు. వెండితెరపై చూపలేని కథలు ఎన్నో ఈ లఘు చిత్రాల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తున్నామని లఘు చిత్రాల విప్లవం యూట్యూబ్‌లో విజృంభిస్తుంది అన్నారు. లఘు చిత్రాల వెంట యువత సమాజం ప్రపంచం నడుస్తుందన్నారు. ప్రముఖ నటులు దర్శకులు సైతం లఘు చిత్రాల్లో నటించి దర్శకత్వం వహించాలని కోరారు. ఈ చిత్రాలు థియేటర్లకు అసలు సిసలైన ప్రత్యామ్నాయంగా మారాయని, ఇదంతా నాణెంకు ఒకవైపు అయితే మరోవైపు లఘు చిత్రాల ద్వారా హింస అసలీలత యువత పెడదారిన పట్టడం లాంటి సంఘటనలు కూడా సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లఘు చిత్రాలు సమాజానికి ఆద్యాంతం సందేశాన్ని ఇస్తూ సోదర భావంతో మెలిగే విధంగా మనుషుల్లో మానవత్వాన్ని ప్రేరేపించేలా ఉండాలన్నారు. రవీంద్ర భారతి లాంటి వేదికలను అందుకోలేని వారికి వేదికగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిలుస్తుందని తెలిపారు. అందుకు నిదర్శనమే దాశరథి థియేటర్ ద్వారా శతజయంతి ఉత్సవం అని తెలిపారు.

సికింద్రాబాద్ కోర్టులో వివేకానంద జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కోర్టులో స్వామి వివేకానంద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి రాజు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యదర్శి రాజు మాట్లాడుతూ వివేకానందను దేశ యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



రాచకొండ సీపీని కలిసిన యూఎస్ కాన్సులేట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎరిన్ ఫిషర్ చీఫ్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్స్, ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ ప్రోగ్రాం, యూఎస్ కాన్సులేట్ సహెూద్యోగి చేతన్ కుమార్, క్రిమినల్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేటర్ శుక్రవారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబును నేరేడ్‌మెట్‌లో కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వీసాల జారీ ప్రక్రియ, పాస్ పోర్ట్ సంబంధిత నేరాలు, శిక్షణ వంటి ఇతర విషయాల మీద వారు చర్చించారు.

'జీహెచ్‌ఎంసీ నిధులతో టైర్లు కొనుగోలు'

- అధికారులకు ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ నిధులతో వాహనాలకు టైర్లు కొనుగోలు చేసినట్టు వచ్చిన ఫిర్యాదు సంచలనం రేపుతోంది. జీహెచ్‌ఎంసీలోని పాతబస్తీ చార్మినార్ జోన్‌లోని సర్కిల్ 10 ఫలక్‌నుమా ట్రాన్స్ పోర్టు విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ జీహెచ్‌ఎంసీ ఖర్చుతో తనకు ఆఫీసు ఇచ్చిన కారుతో పాటు తన పర్సనల్ కారు, ఇతర బంధువుల వాహనాలకు సైతం టైర్లు బిగించుకుంటున్నట్టు ఆరోపిస్తూ జీహెచ్‌ఎంసీ సివిల్ కాంట్రాక్టర్ జీ.సాయి కిరణ్ కమిషనర్ రోనాల్డ్ రోస్, చీఫ్ ట్రాన్స్ పోర్టు ఆఫీసర్లకు ఫిర్యాదులు చేశారు. జీహెచ్‌ఎంసీ నిధులతో టైర్లను కొనుగోలు చేసి తన బంధువుల వాహనాలకు కూడా టైర్లను బిగించుకుంటూ జీహెచ్‌ఎంసీ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్టు కాంట్రాక్టర్ ఫిర్యాదులో ఆరోపించారు. ఇటీవలే ఓ విద్యా సంస్థకు చెందిన బస్‌కు కూడా జీహెచ్‌ఎంసీ ఖర్చుతోనే టైర్లను బిగించుకున్నట్టు సాయి కిరణ్ ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో అవసరం లేకపోయినా తన బంధువుల టైర్ల దుకాణాల్లో చాలా కాలంగా టైర్లను కొనుగోలు చేస్తున్నారని, దీని వల్ల జీహెచ్‌ఎంసీ నిధులు దారి మళ్లుతున్నాయని సాయి కిరణ్ పేర్కొన్నారు. అసలే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్‌ఎంసీ నిధుల్లో పైసా కూడా దుబారా కాకుండా చూడాల్సిన అసిస్టెంట్ ఇంజనీరే ఈ రకంగా అక్రమాలకు పాల్పడుతుండటం ఏంటని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరిపించి, సదరు ఇంజినీర్ దుర్వినియోగం చేసిన నిధులన్నీ రికవరీ చేయాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE I-ADDL JUNIOR CIVIL JUDGE (ADM) AT: KARIMNAGAR
O.S.NO.815 OF 2021

Between;-
Bommelli Nagesh ...Plaintiff
AND
Bommelli Surender and others ...Defendants

To
B. Venkatesh S/o Not Known, aged about 31 years, Occ: Pvt. Employee, R/o Flat No.103, Bhavani Residency, Pochamma gadda, Kompally, Medchal-Malkajgiri District.
(Defendant No.5)

Whereas the above named Plaintiff has filed above suit for partition and separate possession against you and others and summons issued to you are returned as un-served. Take notice that the above suit is posted on **29-01-2024** for your appearance and W.S. if any, you are hereby summoned to appear before the above said Court at **10:30 A.M.** either in person or through an advocate failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
Sd/-
E. KONDAL REDDY, Advocate,
Counsel for the Plaintiff,
Karimnagar.
Cell: 9550154871.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM XIII M.M, R.R. DISTRICT, AT RAJENDRA NAGAR.
I.A. No. 299 of 2023
In
O.S No. 239 OF 2023

BETWEEN:-
Ashok Kumar Singh S/o Chandrej Singh, aged about 62 years, Occ: Business, R/o Flat No. 1804, Crimson Tower, Lokhand Wala Town Ship, Kandivali Mumbai-400101.,
.....Petitioner/plaintiff.
And
Akhilesh kumar Singh and others
.....Respondents/Defendants

To,
1. Akhilesh kumar Singh, S/o Late Ambika Singh, aged about 45 years, R/o 18-4-300, Aliabad Hyderabad.
2. Mukesh Singh, S/o late Ambika Singh, aged about 33 years, R/o 18-4-300, Aliabad Hyderabad.
3. Rajesh Singh, S/o Late Kailash singh, aged about 37 years. R/o 18-4-300, Aliabad Hyderabad.
4. Sri. Hudgi Rajendra Prasad S/o Sri. Hudgi Kishan Rao, aged about 46 years, Occ: Business, R/o H.No. 2-221, APHB Colony, Medchal, Medchal- Malkajgiri District.
.....Respondent/defendant No.1 to 3 and 19

Whereas the above named plaintiffs filed I.A. No. 299 of 2023 IN O.S.NO. 239 OF 2023, That the Hon'ble court was please grant exparty injunction in the said I.A. The said I.A. is posted to **23-01-2024** at **10:30** am. You are hereby directed to appear before the said court at 10:30 am, if you failed to appear on that day either in person or through Advocate, the matter will be heard ex-parte.

// BY ORDER OF THE COURT //
(AJAY KUMAR)
Advocate
(AP/TS2455/99)
R/o Flat No.2-F, II floor,
D.No.4-1-1233, Subhodaya, Apt,
Bogulkunta, Abids, Hyderabad-01.
Mobile No.9493978813

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT, AT HAYATHNAGAR
O.S. No. 808 Of 2021

BETWEEN:
Kum. Madigepally Tejasria nd another
Plaintiff Nos.1 and 2 being minors represented by the paternal Uncle (Father's Brother) and guardian
Sri.V. Laxminarayana. ...PLAINTIFFS.
AND
Dr.C.R.Vallabhendra Reddy
...DEFENDANT.

To
Dr.C.R.Vallabhendra Reddy S/o. Late Dr.C.R. Rama Krishna Reddy, aged about 62 years, Occ:-Homeo Doctor, R/o.H.No. 18-10, Sree Ram Nagar Colony, Tirumalgiri, Secunderabad-500015.

NOTICE

Please take notice in above said suit, that the Plaintiffs have filed the above suit for Permanent Injunctionby restraining you or your henchmen or any other person or persons acting on your behalf from interfering with the Plaintiffs peaceful possession and enjoyment over the Suit Schedule Property i.e., land bearing Plot No. 178 admeasuring 200 Square yards or equivalent to 167.23 Square Meters in Survey No. 668 to 674, situated at PeddaAmberpet Village, under Pedda Amberpet Municipality, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, Bounded by:- North :Plot No.177, South: Plot No.179, East: 25' Wide Road and West: Plot No. 175and it is posted on 23-01-2024 for your appearance and written statement and this Hon'ble Court is directed you to appear personally or through your Advocate on 23-01-2024 before the Hon'ble Court, if you failed to appear on that day the ex parte orders will be passed against you.

// BY ORDER OF THE COURT //
Place: Rangareddy district
Date: 12-1-2024
Counsel for Plaintiffs
L.MAHESHWAR, B.NARENDAR GOUD
ADVOCATES
#S13&S14, Ground Floor, Segacity Heights,
Beside Tilaknagar Hospital, Tilaknagar,
New Nallakunta, Hyderabad - 500044.
Cell No. 9963426563/ 8074022916.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURTS, LB NAGAR
OS NO. 34 of 2021

Between
Neeraja K ... Plaintiff
And
Sathunuri Hariprasad & Others
..... Defendants

SUMMONS

To:
D-1 Sri Sathunuri Hariprasad son of S Appa Rao, aged about 39 years, Occupation: Private Emloyee, r/o Chillapuram, Tungapad, Miryalguda, Nalgonda District, Telangana.

Take notice that the above named Plaintiff had filed the above suit for Declaration and Injunction against you & Others and the same is posted to 24-1-2024 for your appearance either in person or through your pleader/advocate. Hence you are hereby directed to be present on 24-1-2024 at 10.30 am before the Hon'ble Court failing which the matter will be decided in your absence.

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
Mr. J. Kumaresan
Advocates
M/s New Delhi Law Offices -
Hyderabad,unit no. 10, 4 TH Floor,
Down Town, 6-2-27, 27/A, & 6-2-28, LakdiKa Pool,Hyd- 500004
Cell: 9441476313
Counsel for the Plaintiff.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి : గుడివాడ
ఐ.ఏ.నెం. 925 / 2022
ఇన్
ఓ.ఎస్. నెం. 33 / 2020

బిట్వీన్:
గుమ్మడి బాలగంగాధర తిలక్ (డైడ్) వగైరాలు
...పిటిషనర్/వాదులు
మరియు
గుమ్మడి స్వర్ణకుమారి (డైడ్) వగైరాలు
....రెస్పాండెంట్/ప్రతివాదులు

6వ రెస్పాండెంటు అడ్రసు:
6. మజ్జి పరమేశ్వర రెడ్డి, S/o. గురుమూర్తి రెడ్డి, హిందువు, వయస్సు 63 సం॥లు, డోర్ నెం.8-6-560.శ్రీనివాసపురం కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్.రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.

పై నెంబరు గల పిటీషన్లో 6వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు జారీచేసిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 30-01-2024

ఇట్లు
యు.సిహెచ్. ఝాన్సీలక్ష్మి
అడ్వకేట్,
గుడివాడ, కృష్ణాజిల్లా
సెల్ నెం. 9502396193

IN THE COURT OF THE HON-BLE JUNIOR CIVIL JUDGE R.R.DIST., AT : HAYATHNAGAR
O.S. NO. 166 OF 2021

Between:
Sri. Balarayudu ..Plaintiff
And .
Kanapuram Shashi Rekha & Another ...Defendants 2&3
to

Please take notice that the above named plaintiff filed suit for declaration of legal heirs against Defendants 2 K .Shashirekha and 3 K. Sanjeev Reddy The above suit is posted to 22-01-2024 for appearance. Above named defendant no. 2 and 3 intend to oppose the claim of the plaintiff are hereby summoned to appear either in person or through an advocate with your deffence, on the above said date at 10-30 AM before the honble court. Failing which the suit will be heard and decided exparte. Schedule of property All that the house plot no. 30, admeasuring 255sq. Yards, in sy.no 299 part, situated at Amangal, Hayathnagar, R.R.Dist., and bounded by : East : 25" wide Road, West: Plot No.29, North: Plot NO. 23, South: Z P Road Saheb Nagar to Hayath Nagar.

(BY ORDER OF THE HONBLE COURT)
G. SRINIVAS REDDY,
Advocate.
H.No. 17-2-818, Madannapet,
Saidabad, Hyd.,
Ph. No. 9391150884

IN THE COURT OF THE 10 TH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S. No. 5894 of 2023

Between:
Smt.G.V.Nirupama Rao & Others ...Plaintiff
AND
All Concerned & Another ... Defendants

To,
All Concerned

Whereas the above named plaintiff has instituted the above case to declare the plaintiffs herein as the legal heir of deceased late Kanmath Reddy Venkat Ram Reddy S/o.late Varda Reddy & late Smt.Kanmath Reddy Neeraja Devi W/o. Kanmath Reddy Venkat Ram Reddy. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 13-02-2024 at 10.30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

// By Order of the Court //
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
Advocates
Unit No.C-405 & 406, 4 th Floor,
UPASANA, Ahuja Estate,
4-1-970, Abids, Hyderabad
Ph.9246224332

IN THE COURT OF THE 5 th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.No. 5777 of 2023

Between:
Smt.USHA CHACHAN &Others ...Plaintiff
AND
All Concerned & Another ... Defendants

To,
All Concerned

Whereas the above named plaintiff has instituted the above case to declare the plaintiffs herein as the legal heir of deceased Late Sri.Satya Bhagwan Chachan. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 09-02-2024 at 10.30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

// By Order of the Court //
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
Advocates
Unit No.C-405 &406, 4 th Floor,
UPASANA, Ahuja Estate,
4-1-970, Abids, Hyderabad
Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE PRINCIAPL JUNIOR CIVIL JUDGE-CUM-XI M.M CYBERABAD AT: RAJENDRANAGAR
O. S. No. 711 of 2023

Between:
Sri Kanakamamidi Jangaiah and (2) others ..Plaintiffs
And
All Concerned ..Defendants

To
All Concerned

Please take Summons that the above said suit has been filed by the Hon'ble Court the Plaintiffs praying to pass a Judgment and Decree in favour of the Plaintiffs and against the Defendants by declaring them that the Plaintiffs are lawful legal heirs of Late Smt Kanakamamidi Baratamma W/o Mandal, Jangaiah R/o H.No.22-66/1, Rallaguda Village, Shamshabad R.R.District. The Hon'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter to 12-02-2024 at 10- 30 a.m. for your appearance.
Hence it is requested you to Hon'ble appear on the above mentioned date and time before the Court, failing which the matter will be decided in your absence upon material available on record.

(BY ORDER OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM- XI M.M CYBERABAD AT: RAJENDRANAGAR)
K. Shyam Sunder Rao
Advocate T.S/878/99
At. H.No.23-182/2, Road No.I1,
Madhuranagar Colony,
Shamshabad Village and Mandal,
R.R.District- 501218-98482 71069

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No: 761 OF 2023

BETWEEN:
Smt. Sarap Lakshmi ...Plaintiff
And
1: The Tahsildar, Shamirpet Mandal, Medchal-Malkajgiri District.
2. To.
All concerned,
...Defendant No.2

PUBLIC NOTICE

Please take notice that the Plaintiff Smt. Sarap Lakshmi W/o. Late S. Satyanarayana have filed the above suit against the Defendants,Vide**O.S No: 761/2023** on the file of the above said Hon'ble court to declare her as Legal Heir of the Late SARAP HARI PRASAD S/o Late Satyanarayana in respect of the property Plot bearing No.2, Admeasuring 100.0 Sq. yards, out of 200 Sq. yds. in Survey No.94/Part, Situated at Singaipally, Hakimpet, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, TS and the said suit stands posted to 22-01-2024, if any person having any objection in granting said relief may appear before the above Hon'ble court on 22-01-2024 at 10.30 A.M either in person or through Advocate failing which the matter will be heard and decide as exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sri. G. GOPAL
Advocate
#9-88/1, Hakimpet, Shamirpet (M),
Medchal-Malkajgiri Dist- 500078.
Cell : 9666085656
ggopal.adv@gmail.com

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : HAYATHNAGAR.
OS. No. 962 of 2023

Between:
Bhagavathula Surya Kumari and another ...PLAINTIFFS
AND
All Concerned and others
To,
1. All Concerned
2. The Tahasildar Hayathnagar,mandal, rr.district,
3. Yaturu Venkateshwara Rao S/o: Yaturu Punnaih Aged about 75 years, Occ.:RTD Employee Plot No 76B, BHEL Enclave, Akbar road, Near Center point, Tadbund, Secunderabad, Hyderabad, Telangana 500009.
...DEFENDANTS

It is hereby informed the General public that the Plaintiffs filed the above suit to declare them as a legal heirs of Late Sitarama Sarma. Bhagathula S/o Late B.Krisna Murthy, who died intestate on 03-10-2018, at Kamineni Hospital, Mansoorabad, Hyderabad and also to declare them as owners of below mentioned schedule property and the same is posted on 27-01-2024, if any one is having any objection they may appear before the court either person or through an advocate or else the Hon'ble court may pass appropriate orders.

// **By the order of the court**//

SUIT SCHEDULE PROPERTY

All that House bearing No.4-12-568 in Plot No. 3 admeasuring 267 sqyards consisting of Ground floor with 1365 .Sq.feet,with RCC roof in Sy No. 278 Situated at Bhag Hayathnagar,Village Hayathnagar Revenue Mandal, Ranga, Reddy District and Bounded by:-
NORTH: 25' Wide Road, SOUTH : Plot No.53, EAST : 25' wide road WEST : Plot No.47

K.SRINIVAS REDDY
ADVOCATE
R/O: Plot No.25, High Court
Colony, Vanasthalipuram.RR.Dist
Mobile:7386058579 Email:
ksradv12@mail.com.

IN THE COURT OF THE HON-BLE PRL JUNIOR CIVIL JUDGE R.R.DIST., AT: HAYATHNAGAR
O.S. NO.23 OF 2022

Between:
Sri. Sheelam Manaiah ..Plaintiff
And
Sheelam Narsimha & others ...Defendants

"Please take notice that the above named plaintiff filed suit for Partition against Defendants 1. Narsimha, 4. S. Rangaiah, 10. S. Babaiah, 11. S. Mallaiah and 12. S. Lingaiah The above suit is posted to 01-02-2024 for appearance. Above named defendant no.1,4 and 10 to12 intend to oppose the claim of the plaintiff are hereby summoned to appear either in person or through an advocate with your deffence, on the above said date at 10-30 AM before the honble court. Failing which the suit will be heard and decided exparte.

SCHEDULE OF PROPERTY

All that the agricultural land in sy no 628 admeasuring 0-24 gts situated at Koheda Village, Abdullahpurmet, R.R.Dist., andbounded by:
East:Land of Kattam Venkat Reddy,
West:Plots,
North:Land of burra mahesh,
South:Road and janachaitany land.

(BY ORDER OF THE HONBLE COURT)
G. SRINIVAS REDDY,
Advocate,
H.No. 17-2-818,
Madannapet,Saidabad, Hyd.,
Ph. No. 9391150884

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT AT: MEDCHAL
O.S.No. 362 OF 2021

BETWEEN:
Smt. B. Laxmi Bhai ... Plaintiff
AND
Smt. B. Karthika & 2 Others ... Defendants

NOTICE

The above named Plaintiff has filed the aboVe petition Under Order VII Rule 1 R/W Section 26 of CPC for Suit for Perpetual Injunction and the Hon'ble court was pleased to order notice to the Defendants, but the notice to Defendants (1 & 2) returned as unserved and served to the Defendant No.3 and it has become impossible to serve the notice to the Defendants (1 & 2), through regular procedure i.e., through court and registered post acknowledgement due. As such, it has become just and necessary to serve notice to the Defendants (1 & 2), we have filed the Petition Under Section Order 5 Rule XX of CPC, but the same Hon'ble Court allowed the petition and directed to publish notice in NAVA TELANGANA, local newspaper of Medchal. The said case stands posted to 19-02-2024. If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiff, they may file their objections before the Hon'ble Principal Junior Civil Judge Court, Medchal on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

//By Order//
-Sd-J. SRINIVAS
Advocates
for the Plaintiff H.No.17-705/1
Indra Nehru Nagar, Malkajgiri,
Hyderabad ADVOCATES

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE R.R. DISTRICT :: AT : L.B. NAGAR
O.S No. 621 OF 2022

Between :
Jogu Krishna & Others ... Plaintiffs
AND
Jogu Balraju @ Balraj &Others ... Defendants

NOTICE

To,
17] JOGU SAMAIAH, S/o. Late Jogu Papaiah,Aged 70 years, Occ.: Agriculture,R/o. H.No.5-96, Sri Ram Colony,Jalpally, Keshavgiri, R.R. District.
21] L.JAYA BHARATHI, W/o. L.V. Ramana ReddyAged About 55 Years, R/o Flat No.201 H.No. 7-1-63/B, Milleniumn Royale,Dharam Karam Road, Ameerpet, Hyd.
24] HUMMING HUB, Rep. by Managing Partner N.Siva Nagendra S/o Late Anji Reddy Aged 54 Years, Occ.: Business R/o Plot No.32, Aditya Port View,Puppalguda Rajrnder Nagar Mandal, R.R. District.
25] CHINTA SASIDHAR, S/o. Chinta Visweswara Rao, Aged 49 Years, Occ.: Business R/o Plot No.550/A, Road No.92, Phase-3, Jubilee Hills, Hyderabad – 5000 33.

Please take notice that the Plaintiffs herein had filed the above suit seeking the relief of Declaration of Title & Cancellation of Documents &Perpetual Injunction in respect of the Suit Schedule-A to C properties against the Defendants and the said matter is posted to 23.01.2024 for your appearance. Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(PAVAN KUMAR PALAKURTHI)
Advocate
G-2, Ganesh Nilayam,
Beside Civil Court,
Medchal Medchal-Malkajgiri
District.
Cell : 96668 88055

IN THE COURT OF THE HON'BLE ADITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL
OS. NO. 08 OF 2024

Between:
Smt. Kothakota Sukanya & 2 Others ...Plaintiffs
AND
1)The Tahsildar, Bachupally Mandal... Medchal-Malkajgiri District. ...Defendant
To,
2) All Concerned. ...Defendant No.2
Sirs,

Please take notice that the plaintiffs herein filed the above suit against you and others for DECLARATION FOR STATUS OF THE PLAINTIFFS WITH THE DECEASED, Sri. LATE Kothakota Gouri Prased kumandan, S/O.Late Shanker Kumandan AS LEGAL HEIRS the property Flat No:201, in second floor of "Platinum Pride" with a plinth area of 1989.0 Sq.ft including common area & car Parking together with an undivided share of land admeasuring 44 Sq.yares or 36.36 Sq.meters (out of 220 Sq.yds) on Plot Nos: 104 [West side portion] in Sy.No :313, 314 & 315 situated at Nizampet village, & Grampanchayat, Quthbullapur Mandal, Malkajgiri District. The said suit is posted to 01-02-2024 for your appearance. If you fail to appear before the above said court on 01-02-2024 at 10.30 A.M, the case will be decided in your absence.

// By the Order of the court //
Sd/- Nimmanagoti Savithri, S. Kanaka Raju,
Advocates
Gajularamaram, Hyderabad,
Cell No: 9492959762, 7013597375

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE I-ADDL JUNIOR CIVIL JUDGE (ADM) AT: KARIMNAGAR
I.A.NO.340 OF 2021
IN
O.S.NO.815 OF 2021

Between;-
Bommelli Nagesh ...Petitioner/Plaintiff
AND
Bommelli Surender and others ...Respondents/Defendants

To
B. Venkatesh S/o Not Known, aged about 31 years, Occ: Pvt. Employee, R/o Flat No. 103, Bhavani Residency, Pochamma gadda, Kompally, Medchal-Malkajgiri District.
(Respondent No.5)

Whereas the above named Plaintiff has filed above suit for partition and separate possession against you and others and summons issued to you are returned as un-served. Take notice that the above suit is posted on **29-01-2024** for your appearance and Counter if any, you are hereby summoned to appear before the above said Court **at 10:30 A.M.** either in person or through an advocate failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
Sd/-
E. KONDAL REDDY, Advocate,
Counsel for the Plaintiff,
Karimnagar.
Cell: 9550154871.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM XIII M.M, R.R. DISTRICT, AT RAJENDRA NAGAR.
I.A. No. 617 of 2022
In
O.S No. 705 OF 2022

BETWEEN:-
Ashok Kumar Singh S/o Chandrej Singh, aged about 62 years, Occ: Business, R/o Flat No. 1804, Crimson Tower, Lokhand Wala Town Ship, Kandivali, Mumbai-400101., ...Petitioner/plaintiff,
And
Akhilesh kumar Singh and others
.....Respondents/Defendants

To
1. Akhilesh kumar Singh, S/o Late Ambika Singh, aged about 45 years, R/o 18-4-300, Aliabad Hyderabad.
2 Mukesh Singh, S/o late Ambika Singh, aged about 33 years, R/o 18- 4-300, Aliabad Hyderabad.
3 Rajesh Singh, S/o Late Kailash singh, aged about 37 years. R/o 18-4-300, Aliabad Hyderabad.
...Respondent/defendant No.1 to 3

Whereas the above named plaintiffs filed I.A.No. 617 of 2022 IN O.S.NO. 705 OF 2022, That the Hon'ble court was please grant exparty injunction in the said I.A. The said I.A. is posted to **23-01-2024 at 10:30 am.** You are hereby directed to appear before the said court at 10:30 am, if you failed to appear on that day either in person or through Advocate, the matter will be heard ex-parte.

// BY ORDER OF THE COURT //
(AJAY KUMAR)
Advocate
(AP/TS2455/99)
R/o Flat No.2-F, II floor,
D.No.4-1-1233, Subhodaya, Apt,
Bogulkunta, Abids, Hyderabad-01.
Mobile No.9493978813)

IN THE COURT OF THE HON'BLE XXVth CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.
M.V. OP 2408 of 2021

BETWEEN:-
Vuligonda Ramesh .....Petitioner
AND
A. Rajender Reddy and another .....Respondents

To,
1. A. Raejnder Reddy S/o Veera Reddy R/o Plot No. 38 & 39, Flat No. G 2, Nakshatra Classic, Pragati Nagar, Ranga Reddy - 500090.
.....Respondent No. 1
2 . Kattapalli Mahesh S/o K. Nageshwar Rao Occ-Driver of Car Bearing No. TS07EB7657 R/o Plot No. 55,56,57, Flat No-304, East Balaji nagar, Nizampet, Qubullapur, Medchal.
.....Respondent No. 3

NOTICE

Take notice that M.V.OP. 2408 of 2021 on the file Hon'ble XXVth Chief Judge City Civil Court at Hyderabad. Is posted for your appearance before the above said court on **02/02/2024 at 10:30 AM,** either in person or through advocate, failing to appear on the said date and time, the matter will be decided by the Hon'ble Court, in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
SUSHEEL KUMAR
ADVOCATE
Office Address: D-104, First Floor
D-Block Anuradha Sadhan
Apartments, Adikmet, Vidyanagar,
Hyderabad - 500044, T.S
Cell No.: 9246160201

డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే జరిమానా : సీఐ శ్రీను నాయక్



నవతెలంగాణ - సంతోష్ నగర్

డ్రైవింగ్ లైసెన్స్‌ను వాహనాదారులు కలిగి ఉండాలని, లేని పక్షంలో జరిమానా తప్పదని చాంద్రయాన్‌గుట్ట సీఐ శ్రీను నాయక్ హెచ్చరించారు. నియోజకవర్గంలోని కంచాన్‌బాగ్ డివిజన్ పరిధిలోని మిథానీ డిపో పిసల బండ చౌరస్తా వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే, ఓనర్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాహనదారులు అన్ని రకాల అనుమతి పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసుల సిబ్బంది, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ కోర్టులో స్వామి వివేకానంద జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టులో వివేకానంద స్వామి జయంతిని శుక్రవారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.కొండ రవీందర్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహెూన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానందను దేశ యువత ఆదర్శప్రాయంగా తీసుకో వాలని కితాబించారు. బార్ అసోసియేషన్ పధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాజీద్ జన్మదినం సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిని తన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వం కలిసి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అతనికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సరూర్నగర్, ఆర్కేపురం డివిజన్లలో మంచి మెజార్టీ వచ్చిందని గుర్తుచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరూ కలిసి బాగా పని చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీపై చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులలో ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించండి

- ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు ఎస్. విజయభారతి



నవతెలంగాణ-చైతన్యపురి

వికలాంగులలో ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి, వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందని ఎన్‌హెచ్ఆర్సీ సభ్యురాలు ఎస్. విజయభారతి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా కొత్తపేటలోని మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమినార్‌కు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులు చాలా అమాయకులు, నిజాయితీపరులు అని, గొప్ప మానవీయ గుణాలు కలిగి ఉంటారని చెప్పారు. వారిలో ఎటువంటి కల్మషం, రాగద్వేషాలు ఉండబోవని స్పష్టం చేస్తూ ప్రభుత్వంతో పాటు వివిధ జాతీయ సంస్థలు వారి హక్కులను గుర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లో వారికి తగు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వైకల్యం గలవారు ఏ విధంగానూ వివక్షకు గురికాకుండా చూసేందుకు ఎన్‌హెచ్ఆర్సీ అనేక విధాలుగా పనిచేస్తోందని తెలిపారు. వారిని ఎటువంటి వివక్షతకు గురిచేసినా, వారి పట్ల అవమానకరంగా ప్రవర్తించినా తగు చర్యలు తీసుకోవడానికి వివిధ యంత్రాంగాలు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సామాజికంగా తోటివారు సహితం వారి పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారిని ప్రోత్సహించాలని విజయ భారతి కోరారు. ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ వారికి శారీరకంగా కొన్ని పరిమితులు ఉండొచ్చు కానీ అనేక నైపుణ్యాల్లో వారు ఎవ్వరికీ తీసిపోరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రో-చైర్మెన్ మల్కా కొమరయ్య శ్రీనివాస్, ప్రిన్సిపాల్ లక్ష్మి పాల్గొన్నారు.

'జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికే ఈ శిక్షణా తరగతులు'



నవతెలంగాణ -నాగోల్

పలు దేశాల నుండి పాల్గొంటున్న వారికి జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతా యని జి.ఎస్.ఐ.టి.ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ మిషన్ ఫిఫ్త్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్ అన్నారు. నాగోలు డివిజన్లోని బండ్లగూడలో గల జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (జిఎస్ఐటిఐ), జియో సైంటిస్ట్‌ల భౌగోళిక సమాచార వ్యవస్థపై కోర్సును 15వ అంతర్జాతీయ కోర్సును శుక్రవారం జిఎస్ఐటిఐ కార్యాలయంలో డాక్టర్ మాథ్యూ జోసెఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూవిజ్ఞాన శాస్త్రం, గనుల, పర్యావరణ, పట్టణ ప్రణాళిక మొదలైన వాటిలో ఉపయోగపడే అధునాతన టెక్నాలజీలో అత్యాధునిక సాంకేతికతను నేర్చుకునేందుకు శిక్షణలో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే స్పాన్సర్ చేయబడిన ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ కార్యక్రమం కింద ఈ శిక్షణా కోర్సు ప్రతి సంవత్సరం నిర్వహించబడుతోందన్నారు. 18 ఐటిఇసి దేశాల (ఉగాండా, బోట్స్వానా, మారిషస్, తజికిస్తాన్, ఘనా, శ్రీలంక, దక్షిణ సూడాన్, కిర్గిజ్స్తాన్, మాల్దీవులు, ఒమన్, కెన్యా, ఇరాన్, మలావి, టాంజానియా, నైజీరియా, లెబనాన్, ట్యునీషియా మరియు ఇథియోపియా) నుండి 18 మంది ఈ కార్యక్రమంలో 3 వారాల పాటు ఫిబ్రవరి 1వ తేదీ వరకు హాజరు కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. భూటియా, డైరెక్టర్ (కోర్సు కోఆర్డినేటర్), డాక్టర్ మల్లేశ్ గంజి, ప్రజా సంబంధాల అధికారి, అధ్యాపకులు, వివిధ దేశాల నుండి వచ్చిన ప్రముఖులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి'



నవతెలంగాణ - మీర్ పేట్

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూటీఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు కరంటోత్ గోపాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీర్‌పేట్‌లో టీఎస్ యూటీఫ్ బాలాపూర్ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ వ్యవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే ఉద్యోగులకు సీపీఎస్ విధనాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం దిశగా కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, బిల్లులను విడుదల చేయాలని, బదిలీలు పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం బాలాపూర్ టీఎస్‌యూటీఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జి శంకరయ్య, ఉపాధ్యక్షులుగా ఈ జోయల్, పి నాగమణి, ప్రధాన కార్యదర్శిగా డి ఆంజనేయులు, కోశాధికారి చెన్నప్ప నాయుడు తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శంకర్ నాయక్, గణేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భర్త అప్పుల వల్ల భార్య ఆత్మహత్య


నవతెలంగాణ-హయత్ నగర్

కుటుంబాన్ని పోషించాల్సిన భర్త ఆన్లైన్ బెట్టింగ్‌లతో అప్పులపాలు కావడంతో భార్య ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మన్సూరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న భవాని నగర్ కాలనీలో గున్ రెడ్డి శిరీష్, జాన్ రెడ్డిలు వారి పిల్లలతో కలసి నివాసం ఉంటున్నారు. వీరి స్వస్థలం నల్గొండ జిల్లా. మాడ్గుల పల్లి, తోపు చర్ల గ్రామానికి చెందిన సంకల మద్ది సుధాకర్ రెడ్డికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తెను 15 ఏండ్ల కిందట అదే ప్రాంతానికి చెందిన జాన్ రెడ్డికి ఇచ్చి వివాహం చేశారు.

వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బతుకు దెరువు కోసం వారు నగరానికి వలస వచ్చారు. మన్సూరాబాద్‌లో స్వగృహ ఫుడ్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో జాన్ రెడ్డి సులభంగా డబ్బు సంపాదించాలని ఆన్లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి అప్పుల్లో కూరుకుపోయాడు.

ఈ విషయంపై భార్య ఎంత చెప్పినా వినక పోవడంతో విసుగు చెందిన శిరీష్ ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ-సంతోష్ నగర్

సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు కుర్మాగూడ డివిజన్ ధోబీ ఘాట్ చౌరస్తా వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహ నాయక్, ఎస్ఐ వెంకటప్పలు హెచ్చరించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేస్తే వాహన యజమానికి రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురిని పట్టుకున్నారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు.

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి వివేకానంద



నవతెలంగాణ - చైతన్యపురి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలేటి కిరణ్,రాజు నాయక్, కిషోర్, సూర్యపాల్, శ్రీశైలం,భాస్కర్ నాయక్, ఖలిద్, ప్రేమ్, హరినాయక్, రవి, నగేష్, రాము,శివ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్



వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర భట్రాజు యువజన సంఘం అధ్యక్షుడు కూరపాటి నర్సింహా రాజు, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శులు ప్రతికంఠం భరద్వాజ్ రాజు అన్నారు. శుక్రవారం వివేకానంద జయంతిని వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ - మీర్ పేట్



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లలితనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ కూడలిలో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, రాష్ట్ర నాయకులు పలుస శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూళ్ళ వసంత, బీజేపీ సీనియర్ నాయకులు సామ అల్వాల్ రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు నాయిని సంజీవరెడ్డి, మైలారం బాబు, దాసుగారి వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్



స్వామి వివేకానంద గొప్ప తాత్వికుడని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిక్కడపల్లి గ్రామ సభలో శుక్రవారం స్వామి వివేకానందుని జీవిత చరిత్ర పై వేదహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో ఆచార్య డాక్టర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌తో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుండి దాదాపు 25 మంది కవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మురళీ, మనోహర్, రాజు, రామచంద్ర రావు, మౌనిక, సుంకర అడ్వకేట్ శర్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్



స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువత ముందుకెళ్లాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నాగోలు డివిజన్లోని ఆయా కాలనీలలో 3కే వాక్, రన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రమోద్ గౌడ్, శంకర్, గోపి, గిరి యాదవ్, సంపత్, జగదీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్‌నగర్



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహనికి శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల. రఘుమారెడ్డి, కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, రాఘవచారి, రాజిరెడ్డి, చీర శ్రీనివాస్, రవి ముదిరాజ్, సదానంద్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్, కట్ట వెంకటేష్, శ్రీనాథ్, రమాదేవి, ఉమ మహేశ్వర రావు, భానుప్రకాశ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిష్కాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు రమేష్, బలరాం రెడ్డి, ఆనంద్, రామచంద్రరావు, తిరుపతి రెడ్డి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంతోషనగర్



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవారం ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శంకరాచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్ నగర్



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్ఐసి కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవారం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్, ఠాకూర్, రవీంద్రనాథ్, విశ్వశాంతి, ఉమా, రేణుక, పరమేష్, శ్రీరామ్, శంకర్, మధు, మహబూబ్, శంకర్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాహేదా బేగం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు విద్యాసాగర్, డాక్టర్ కె. సురేష్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి నేతృత్వంలో శుక్రవారం మన్సూరాబాద్, సహర రోడ్ మార్గంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి ప్రధాన వక్త, శక్తివాహిన ఫౌండర్ మౌనిక సుంకర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధూల్ పేట్

భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ అన్నారు. ఆసుపత్రిలో బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి, తిరుమల తిరుపతి క్యాలెండర్ ఆవిష్కరణ, శ్రీరాముని అక్షంతలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎంఓలు, బీఎంఎస్ యూనియన్ ఆల్ ఇండయా అడ్వైజర్ అల్లూరి రవిశంకర్, బీఎంఎస్ యూనియన్ సిటీ జనరల్ సెక్రెటరీ, సాహిత్య సమరత స్టేట్ ప్రెసిడెంట్ హిందూ శేఖర్, బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్ల పల్లి అనిల్ కుమార్, జిపి కృష్ణ, రాకేష్, జంగేశ్, మాధవి, నిరంజన్, యశ్వంత్ పాల్గొన్నారు.

నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ బ్రాంచ్ నారాయణ ఈ- టెక్నో పాఠశాలలో శుక్రవారం ఏజీఎం హేమెంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటలు, విన్యాసాలు, తెలుగింటి వస్త్రధారణం, రంగురంగుల రంగువల్లులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డిన్ మల్లేష్, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, బిందు, ఏవో గీత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎఫ్ ఆఫీసులో వైద్య శిబిరం



నవతెలంగాణ - సిటీ బ్యూరో

బుద్ధ భవన్ ఎస్పీఎఫ్ ఆఫీసులో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సుప్రజ హాస్పిటల్ ఎండీ సిగ విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీఎఫ్ డీజీపీ డాక్టర్ అనిల్ కుమార్, ఆరోగ్య భద్రత సెక్రటరీ ఎస్పీ ఎన్. త్రినాథ్ వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ శిబిరంలో కానిస్టేబుల్ నుండి ఏసీపీ అధికారుల వరకు దాదాపు 250 మందికి హెల్త్ చెకప్ చేసినట్లు పేర్కొన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అనేక మంది ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తూ, అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించుకోవాలని కోరారు. ఎస్పీఎఫ్ సిబ్బందికి మా హాస్పిటల్‌లో అన్ని రకాల ఓపీలు, ఉచితంగా సేవలందించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జీఎం అజయ్ కుమార్ గౌడ్, డాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజల చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం


- గత ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడిచింది
- ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ - చైతన్యపురి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల చేతిలో ఆయుధంగా ఉండే సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచాయని ప్రొఫెసర్ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావ్ భవనంలో సమాచారం హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కష్టారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వంలో జరిగే పనులు లోటుపాట్ల గురించి సమాచారం తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు. ఈ చట్టం ద్వారానే ప్రభుత్వంపై ప్రజలకు పట్టు పెరుగుతుందని తెలిపారు. చట్టం బలోపేతం చేస్తేనే పాలకుల చేతులు భయం మొదలవు తుందన్నారు. అతి త్వరలో సమాచార హక్కు కమిషన్‌ను నియమిస్తారని తెలిపారు.అనంతరం మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ చట్టంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టాన్ని బలోపేతం చేస్తే పరిపాలనలో పారదర్శకత, అధికారులను జవాబుదారితనం ఉంటుందన్నారు. అధికార దుర్వినియోగం పాల్పడితే సామాన్యుడు ప్రశ్నించిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండీ ఖలీల్, వివిధ జిల్లాల నుంచి సమాచార వికాస సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని, వాటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతో మాట్లాడారు. పార్కులో క్రీడా పరికరాలు, వాకింగ్ ట్రాక్ లాంటి వాటిని ఏర్పాటు చేయడం వలన నేడు నిత్యం వందలాదిమంది వాటిని ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. పార్కులో రోజురోజుకు ప్రజల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌లో పార్కును విస్తరించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లాసాధి, నాయకులు యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ శంషోద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరేండ్ల బాలికపై లైంగికదాడికి యత్నం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. ఆరేండ్ల బాలికపై సవతి తండ్రి లైంగికదాడికి యత్నించాడు. శుక్రవారం పహాడి షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జల్‌పల్లికి చెందిన దంపతులకు ఏడేండ్ల క్రితం వివా హం జరిగింది. వారికి ఆరేండ్ల కూతురుంది. అయితే కొద్ది కాలం క్రితం దంపతుల మధ్య బేదా భిప్రాయం రావటంతో విడిపోగా కూతురు తల్లి వద్దే ఉంటోంది. ఇదిలా ఉండగా బాలిక తల్లి ఓ ఆటోడ్రైవర్ ను రెండో వివాహం చేసుకుంది.

ఈ క్రమంలో వారికి ఇద్దరు కూతుర్లు జన్మించారు. అయితే తల్లి ఇద్దరు పెద్ద కూతుర్లు (6 ఏండ్లు, 3 ఏండ్లు) ఇంటి వద్ద ఉంచి చిన్న కూతురు(ఏడాది పాప)ను తీసుకొని విల్లాస్‌లో పాచి పనికి వెళ్లేది. కొద్ది రోజులుగా రెండో భర్త 6 ఏండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించటంతో పాటు లైంగికదాడి చేయడానికి యత్నించేవాడు. ఇదంతా గమ నించిన 3 ఏండ్ల కూతురు జరిగిన విషయం తల్లి తో చెప్పింది. తల్లి వెంటనే రెండో భర్త పై పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోలెడన్ని పోషకాలు

కోడిగుడ్డు.. పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కొలైన్ల సమాహారం. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఒక గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తారు. ఒక గుడ్డు తినడం వల్ల 70-80 క్యాలరీలు, 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 190 గ్రాముల కొలెస్ట్రాల్ శరీరానికి అందుతుంది. ఇందులో అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్ ఉంటాయి. ఇవన్నీ శరీరానికి మేలుచేసేవే. బరువు తగ్గడానికి ఉపయోగపడడమే కాకుండా, మెదడుకు ఆరోగ్యాన్ని సమకూర్చేందుకు గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డు సొనలో కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడు నుండి సంకేతాలు వేగంగా అందేందుకు కూడా ఉపయోగపడుతుంది.

- గుడ్డులో ఉండే ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ విధంగా ఐరన్ గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడుతుంది. మహిళల్లో రొమ్ము కేన్సర్ రాకుండా కాపాడుతుంది. జుట్టు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, గోళ్ళు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుడ్డులో విటమిన్ డీ పుష్కలంగా ఉంటుంది. వాస్తవానికి సూర్యరశ్మి ద్వారా శరీరానికి విటమిన్ డీ లభిస్తుంది. ఎండలో తిరగలేని వారికి గుడ్డు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది.
- అల్పాహారంగా గుడ్డు తింటే మంచిది. గుడ్డును అల్పాహారంగా తీసుకుంటే బరువు తగ్గుతారు. గుడ్డులో



విటమిన్ ఏ కూడా ఉంటుంది. దీని వలన కండ్లు ఆరోగ్యంగా ఉంటాయి. చిన్నపిల్లలకు గుడ్డును ఇవ్వడం వలన వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుడ్డు తినడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందని శాస్త్రీయ పరిశోధనల్లో నిర్ధారణ అయ్యింది.

- గుడ్డులో పొటాషియం, కాల్షియం ఉంటుంది. ఇవి ఎముకలు గట్టిపడటానికి ఉపయోగపడతాయి. నరాల బలహీనత ఉన్న వారు రోజూ గుడ్డును తీసుకోవాలి. ఇలా రోజు ఒక గుడ్డు తీసుకుంటే నరాల బలహీనత తగ్గి, గుండె జబ్బులు రాకుండా చేస్తుంది.
- రోజూ రెండు గుడ్లు తింటే మీ శరీరంలో ఎర్రరక్త కణాలు మెరుగుపడుతాయని అధ్యయనంలో తేలింది. శరీరంలో గుడ్ కొలెస్ట్రాల్ పెంచేందుకు, చర్మ ఆరోగ్యానికి కూడా గుడ్డు దోహదపడుతుంది. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌గా గుడ్డును తీసుకోవడం ద్వారా ఆ రోజంతా ఉత్సాహంగా ఉంటారు.
- ఆరోగ్యవంతులు రోజూ రెండు గుడ్లు తినొచ్చని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. వ్యాధి నిరోధక శక్తిని పెంచుకునేందుకు గుడ్డు ఉపయోగపడుతోంది. గుడ్డులోని సొనలో విటమిన్ డీ ఉంటుంది. ఇది జలుబు, ఫ్లూ సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతోంది. అందుకే కరోనా నేపథ్యంలో రోజూ గుడ్డును తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.
- గుడ్డు రోజూ తినడం వల్ల ఈ సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఇప్పటి వరకు ఏ శాస్త్రీయ అధ్యయనంలోనూ నిర్ధారణ కాలేదు. అయితే రోజూ ఎన్నంటే అన్ని తినకుండా.. ఒకట్రెండు గుడ్లు మాత్రమే తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిర్ధారించారు.



కోడలంటే పరాయి మనిషా..?

ఏ అమ్మాయి అయినా పెండ్లయి అత్త వారింట్లో అడుగు పెట్టగానే అక్కడ అందరూ తనని సొంత మనిషిలా చూసుకోవాలని కోరుకుంటుంది. నిజంగా అలాగే జరిగితే సమస్యే ఉండదు. పెండ్లయి ఏండ్లు గడుస్తున్నా ఆమెను బయటి వ్యక్తిగానే చూస్తే సమస్యలు తప్పవు. ఆమెకు పెండ్లయి పాతికేండ్లు అవుతుంది. ఇంకా ఆ ఇంట్లో పరాయిదానిగానే చూస్తున్నారు. ఇన్నేండ్లు మౌనంగా భరించి ఇక ఉండలేక పరిష్కారం కోసం ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చిన పల్లవి కథే ఈ వారం ఐద్వా అదాలత్...

పల్లవికి 40 ఏండ్లు ఉంటాయి. ఆమెకు ముగ్గురు తమ్ముళ్లు. తండ్రి లేడు, తల్లే వారికి అన్నీ. పెండ్లి చేసుకుని పెద్ద కుటుంబం లోకి అడుగుపెట్టింది. అందరూ కలిపి 15 మంది ఉంటారు. ఆడపడుచులు కూడా ఇంటికి దగ్గరలోనే ఉంటారు. ఆడపడు చులు ఎప్పుడూ తల్లి దగ్గరే ఉంటారు. ఈ మధ్య కొన్ని గొడవలు వచ్చి అందరూ విడిపోయారు. ప్రస్తుతం ఇంట్లో పల్లవి, అత్తా, భర్త పాప, బాబు ఉంటున్నారు. మామయ్య లేడు, ఆయన చనిపోయాడు. అత్తయ్యకు పెన్షన్ వస్తుంది. పల్లవి కూడా ఉద్యోగం చేస్తుంది. పిల్లలు కాలేజీకి, భర్త ఆఫీస్‌కి వెళ్ళిపోతారు. అందరూ ఉదయం వెళితే సాయంత్రం వస్తారు. అత్తమ్మ ఇంట్లోనే ఉంటుంది. ఎవ్వరూ ఇంట్లో ఉండరు కదా ఇంకేంటి సమస్య అనుకుంటున్నారా! పల్లవి ఆఫీస్ నుండి వచ్చిన తర్వాత కూడా ఇంటి పని మొత్తం చేసుకోవాలి. దానితో పాటు ఆడపడుచుల పిల్లలు కూడా ఇక్కడే ఉంటారు. వాళ్ళకు కూడా ఆమే వంట చేయాలి. ఎంత కష్టపడి వండి పెట్టినా ఏదో ఒక వంక పెడుతుంటారు. అత్త 'మీ అమ్మ నీకు పనేం నేర్పియలేదా' అంటుంది. అల్లుళ్ళు వచ్చినా పల్లవినే టిఫెన్ నుండి టీ, కాఫీ, భోజనం ఇలా అన్నీ సమకూర్చాలి.

ఆడపడుచు ఇంట్లోనే ఉంటుంది. అయినా సాయంత్రం టీ కూడా పెట్టదు. పల్లవి ఇంటికి రాగానే టీ పెట్టి ఇస్తే తాగుతుంది. పల్లవి ఆరోగ్యం బాగోలేక పోయినా ఆమే పని చేయాలి. తల్లి కూరగాయలు కట్ చేసి ఇస్తానన్నా కూతురు ఒప్పుకోదు. 'నీకెందుకు అమ్మా కష్టం, అన్నీ ఆమే చేసుకుంటుం దిలే' అంటది. పండుగలు వచ్చినా, పిల్లల పుట్టిన రోజులు వచ్చినా పిల్లలందరికీ వీళ్ళే బట్టలు కొంటారు. అయినా ఆమెకు తృప్తి ఉండదు. ఎప్పుడూ బట్టలు మాత్రమే తెస్తారు, బంగారు కొనివ్వచ్చు కదా అంటుంది. పల్లవి వాళ్ళ అత్తయ్య ఆమెకు పెన్షన్ రాగానే అందులో నుండి సగం డబ్బులు కూతురికే ఇస్తుంది. వాళ్ళ పిల్లలకు కాలేజీ ఫీజులు కూడా పల్లవి భర్త రఘునే కడతాడు. చివరకు ఆడపడుచు మనవరాలు, మనవడికి కూడా ఫీజులు వీళ్ళే కడతారు. దీనికి పల్లవి ఎప్పుడూ అడ్డు చెప్ప లేదు. ఈ ఏడాది తన ఇద్దరు పిల్లలకు కాలేజీ ఫీజు పెరి గింది. ఇద్దరికీ కలిపి సుమారు మూడు లక్షల వరకు అవుతుంది.

ఈ మధ్య పల్లవి ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆమెను ఆస్పత్రిలో చేర్పించాలి. దానికి సుమారు ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ సమస్యల మధ్యనే పల్లవి తల్లి చనిపోయింది. దాంతో మానసికంగా కుంగిపోయింది. ఇలా ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొనే సమయంలో రఘు ఆమెకు అండగా నిలబడ్డాడు. ఇంటి పనిలో కూడా సాయం చేసేవాడు. రోజులో కొంత సమయం కచ్చితంగా భార్యకు కేటాయించాలని డాక్టర్ చెప్పాడు. కాబట్టి భర్త, పిల్లలతో పాటు ఆడపడుచు పిల్లలు కూడా ఆమెతో కొంత సమయం గడిపేవారు. దీంతో మానసిక క్షోభ నుండి కొంత బయటపడింది. కానీ ఆడపడుచు మాత్రం అందరూ ఆమెకు అనుకూలంగా ఉంటున్నారని, ఆమె చెప్పింది వింటున్నారని, తన పిల్లలు కూడా ఆమె చెప్పిందే వింటున్నారని ఈర్ష్య పడింది. బయటి నుండి వచ్చిన ఆమెకు ఇంత ప్రాధాన్యం ఇస్తున్నారని రఘుతో, తల్లితో గొడవ పడేది.

ఆడపడుచు పిల్లలకు పెండ్లి చేయాలను కున్నారు. ఆ విషయం కూడా పల్లవికి చెప్పలేదు. పెండ్లి వారంలో ఉంది అనగా అది కూడా వేరే వారి ద్వారా విషయం తెలిసింది. ఆ సమయంలో పల్లవికి మీటింగ్స్ వల్ల ఆఫీసులో సెలవులు ఇవ్వలేదు. పెండ్లికి, రిసెప్షన్‌కి మాత్రమే సెలవు తీసుకుంది. దాంతో ఆడపడుచు పల్లవితో గొడవపడింది. 'పెండ్లికి కూడా సెలవు పెట్టకుండా నువ్వు కావాలనే ఇలా చేశావు. ఇక నువ్వు ఇక్కడ ఉండటానికి వీల్లేదు. నీ పిల్లల్ని తీసుకుని నీ ఇంటికి వెళ్ళిపో' అని గొడవ పెట్టుకుంది. రఘు 'ఎందుకు అలా మాట్లాడతావు. ఆమె చేసేది ప్రయివేటు ఉద్యోగం. సెలవులు ఎక్కువగా ఇవ్వరు. నువ్వు పెండ్లి ముహూర్తం పెట్టుకున్నప్పుడు కూడా మాకు చెప్పలేదు. కనీసం నాకు కూడా చెప్పలేదు' అన్నాడు.

'నన్ను ఎప్పుడూ ఒక్క మాట కూడా అనని అన్నయ్య ఇప్పుడు పల్లవికే సపోర్ట్ చేస్తున్నాడు. నీకు నేను కావాలో పల్లవి కావాలో తేల్చుకో' అంటూ వెళ్ళిపోయింది. దాంతో రఘు చాలా బాధపడ్డాడు. పల్లవితో మాట్లాడటం మానేశాడు. ఇప్పటికి వాళ్ళ పెండ్లి జరిగి 25 ఏండ్లు అవుతుంది. ఇప్పటి వరకు పల్లవి ఏ ఒక్కరోజూ రఘుతో గొడవ పడలేదు. అతనికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. అలాంటిది ఇప్పుడు ఆమె తప్పు లేకుండా బాధపడాల్సి వస్తుంది. రెండేండ్లలో వాళ్ళ బిడ్డకు ఆడపడుచు కొడుక్కి ఇచ్చి పెండ్లి చేయాల నుకుంటున్నారు. ఇప్పటికి కూడా ఆడపడుచు నేను కావాలో ఆమె కావాలో తేల్చుకో అంటే అత్తమ్మ కూడా ఏమీ మాట్లాడ లేదు. భర్త మాట్లాడటం మానేశాడు. ఇన్నేండ్లయినా ఈ ఇంట్లో తన పరిస్థితి ఏంటి అనేది అర్థం కాలేదు. ఇక భవిష్యత్‌లో తన కూతురి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించు కుంటే ఆమెకు భయం వేసింది. అందుకే సాయం కోసం ఐద్వా అదాలత్‌కు వచ్చింది.

> **ఇక్కడ నీకు పెత్తనం చెలాయించే అధికారం లేదు. మీ పిల్లలు, మీ అత్త మామల దగ్గరకు వెళ్ళు. నీ పెత్తనం అక్కడ చూపించు. ఈ రోజుకూ నీ పిల్లల ఖర్చులు, మనవళ్ళ ఖర్చులు కూడా వీళ్ళే చూసుకుంటున్నారు. అయినా నువ్వు పల్లవిని పరాయి మనిషిలా చూస్తున్నావు. ఎవరైనా పెండ్లి తర్వాత నేనూ, నా భార్య అనుకుం టారు. కానీ మీ అన్నయ్య, వదినలు నీ గురించి, నీ కుటుంబం గురించి కూడా ఆలోచిస్తున్నారు. వారితో మంచిగా ఉండకపోగా విడదీయాలని చూస్తున్నావు. వదినను మాటలతో వేధిస్తున్నావు. ఇప్పటికైనా మారకపోతే సమస్య నీకే.**

పల్లవి చెప్పింది మొత్తం విన్న తర్వాత మేము వాళ్ళకు ఫోన్ చేసి పిలిపించాము. రఘుతో మాట్లాడితే 'పల్లవి అంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ, గౌరవం. ఇప్పటి వరకు ఆమెకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నాను. ఆమే కాదు మా చెల్లి అన్నా నాకు చాలా ఇష్టం. ఆమె నన్ను అర్థం చేసుకోకుండా ఈ విధంగా ప్రవర్తించడం చాలా బాధగా అనిపిస్తుంది. అందుకే ఇంట్లో ఎవరితో ఏమీ మాట్లాడటం లేదు. చెల్లి కోసం నేనేం చేయడానికైనా సిద్ధమే. కానీ నేనే తన జీవితం అనుకున్న పల్లవిని మాత్రం వదులుకోలేను. ఆమె లేకపోతే నేను లేను. ఒక్కగాను ఒక చెల్లి కదా అని ఇన్నేండ్లు తనని ఆదరిస్తూనే ఉన్నాను. ఎప్పుడూ ఒక్క మాట కూడా అనలేదు. అయినా ఆమె మమ్మల్ని అర్థం చేసుకోవడం లేదు. ఒక్కోసారి పల్లవి సంపాదించిన డబ్బు కూడా నా చెల్లి కోసమే ఖర్చు చేసే వాళ్ళం. అయినా పల్లవి ఒక్క మాట కూడా అనేది కాదు. అలాంటి మంచి మనసున్న పల్లవిని ఎన్నో మాటలు అంది. ఇక నా బిడ్డను తన కొడుక్కు ఇవ్వడం నాక్కూడా ఇష్టం లేదు. పల్లవిని కాదని నేను ఆ పని చేయలేను. మా బిడ్డ పెండ్లి పల్లవి ఇష్ట ప్రకారమే జరుగుతుంది. ఇకపై నాకు నా భార్యనే కావాలి' అన్నాడు.

ఆడపడుచుతో మాట్లాడితే 'మా ఇంట్లో నా మాటే గెలవాలి. అంతేగానీ బయట నుండి వచ్చిన కోడలి మాట ఎలా చెల్లుతుంది. ఆమె వల్ల మా అన్నయ్య నన్ను ఎన్నో మాటలు అన్నాడు. ఇప్పుడు నా భార్య ముఖ్యం, తనేం చెబితే అదే చేస్తాను అంటున్నాడు. అంటే ఆమె అన్నయ్యను అంతగా మార్చేసింది. చివరికి మా అమ్మ కూడా తనకే సపోర్ట్ చేస్తుంది. పైగా నా కోడలు చాలా మంచిది అంటూ అందరితో చెబుతుంది. ఆమె మాట నేను గెలవనివ్వను. పల్లవి కూతురిని నా ఇంటి కోడలిగా చేసుకొని అప్పుడు చెబుతా ఆమె సంగతి' అంది.

'మీ అబ్బాయికి వాళ్ళ అమ్మాయిని ఇవ్వము అని వాళ్ళిద్దరూ కచ్చితంగా చెప్పారు. అయినా నువ్వు పెండ్లి చేసుకొని సాధిస్తా అంటున్నావు. ఇక్కడ నీకు పెత్తనం చెలాయించే అధికారం లేదు. మీ పిల్లలు, మీ అత్తమామల దగ్గరకు వెళ్ళు. నీ పెత్తనం అక్కడ చూపించు. ఈ రోజుకూ నీ పిల్లల ఖర్చులు, మనవళ్ళ ఖర్చులు కూడా వీళ్ళే చూసుకుంటున్నారు. అయినా నువ్వు పల్లవిని పరాయి మనిషిలా చూస్తున్నావు. ఎవరైనా పెండ్లి తర్వాత నేనూ, నా భార్య అనుకుంటారు. కానీ మీ అన్నయ్య, వదినలు నీ గురించి, నీ కుటుంబం గురించి కూడా ఆలోచిస్తున్నారు. వారితో మంచిగా ఉండకపోగా విడదీయాలని చూస్తున్నావు. వదినను మాటలతో వేధిస్తున్నావు. ఇప్పటికైనా మారకపోతే సమస్య నీకే. నీ అన్న, అమ్మ కూడా మీ వదినకే సపోర్ట్ చేస్తున్నారంటే ఆమె ఎంత మంచిదో అర్థం చేసుకో. లేదంటే చివరకు నీకు ఎవ్వరూ మిగలకుండా పోతారు' అన్నాము.

దాంతో ఆమె ఆలోచనలో పడింది. మౌనంగా వెళ్ళిపోయింది. అప్పటి నుండి పల్లవితో ప్రేమగా ఉండటం మొదలు పెట్టింది.

- వై. వరలక్ష్మి, 9948794051

ఆకాశ్ క్షిపణి పరీక్ష విజయవంతం

భువనేశ్వర్ : భారత్‌కు చెందిన రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) కొత్త తరం ఆకాశ్ క్షిపణి పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఒడిశా తీరంలోని చండీపూర్‌లోగల ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి ఈ క్షిపణిని ప్రయోగించినట్టు అధికారులు శుక్రవారం తెలిపారు. గగనతలంలో చాలా తక్కువ ఎత్తులో అత్యంత వేగంగా దూసుకెళ్లే మానవరహిత లక్ష్యంపై డీఆర్‌డీఓ ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. క్షిపణి ఆయుధ వ్యవస్థ విజయవంతంగా అడ్డగించి ధ్వంసం చేసింది. ఈ పరీక్ష ద్వారా డీఆర్‌డీఓ స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థలోని రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్‌ను, లాంచర్‌ను, మల్టీ ఫంక్షన్ రాడార్ అండ్ కమాండ్, కంట్రోల్‌ను, కమ్యూనికేషన్ వ్యవస్థ పనితీరును పరిశీలించింది. డీఆర్‌డీఓ, భారత వైమానిక దళం (ఐఏఎఫ్), భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)కి చెందిన సీనియర్ అధికారులు ఈ క్షిపణి పరీక్షలో పాల్గొన్నారు. ఆకాశ్ క్షిపణి పరీక్షను విజయవంతంగా నిర్వహించిన డీఆర్‌డీఓ, ఐఏఎఫ్‌తోపాటు క్షిపణి పరీక్షల ఇండస్ట్రీని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. తాజా పరీక్ష సక్సెస్ కావడంతో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎంపీ అభ్యర్థులను కేసీఆర్ చర్చించి నిర్ణయం

- దళారీ వ్యవస్థను తీసుకొచ్చే పనిలో కాంగ్రెస్
- పార్లమెంటులో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించని బీజేపీ, కాంగ్రెస్ : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంపీ అభ్యర్థులను బీఆర్‌ఎస్ అధినేత చర్చించి నిర్ణయిస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మీడియా సమావేశంలో ఎంపీ లింగయ్య యాదవ్ ,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దళారీ వ్యవస్థను తీసుకొచ్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. గత పదేండ్లలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఏనాడు పార్లమెంటులో తెలంగాణ సమస్యలు ప్రస్తావించలేదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలనే ధీమా కార్యకర్తల్లో కనిపించిందని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి బీజేపీ చేసిన కుట్రను కూడా కార్యకర్తలు ప్రస్తావించినట్టు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ లోపాలను ఎండగట్టాల్సిందేనని కార్యకర్తలు పట్టుదలతో ఉన్నారన్నారు. విలువైన సూచనలు పార్టీకి వచ్చాయనీ, ప్రజలు కోరుకున్న రీతిలో బీఆర్‌ఎస్ పని చేస్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. తప్పుడు కేసులకు బాధితులకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. పార్లమెంటు అభ్యర్థులపై సమావేశంలో చర్చ జరగలేదని తెలిపారు. ఎంపీ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎంపీలుగా తాము విభజన సమస్యలపై పార్లమెంటులో పోరాడామనీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంటుందని అన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించండి

- ఉప ముఖ్యమంత్రికి పీఎంటీఏటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఎంటీఏటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో వేర్వేరుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ నేతృత్వంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. పదేండ్లుగా బదిలీలు, పదోన్నతులకు నోచుకోలేదని తెలిపారు. వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలివ్వాలని కోరారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలనీ, ఆరోగ్యకార్డులివ్వాలని సూచించారు. మోడల్ స్కూల్‌లో కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. సీపీఎస్ ఉపాధ్యాయులకు డెత్ కమ్ గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్‌ను వర్తింపచేయాలని సూచించారు. ప్రతినెలా జీతమివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంటీఏటీఎస్ నాయకులు స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీలో కొత్త విధానం

(మొదటిపేజి తరువాయి)

అయ్యారు. చైర్మెన్, సభ్యుల నియామకంతోపాటు ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకోవైపు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, మాజీ కార్యదర్శి వాణీ ప్రసాద్ బృందాలు కేరళ, యూపీఎస్సీని సందర్శించి పలు వివరాలను సేకరించాయి.

నెలాఖరు వరకు కొత్త కమిషన్

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకాల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానించిన తర్వాత సెర్చ్ కమిటీ లేదా స్క్రీనింగ్ కమిటీ వాటిని పరిశీలిస్తుంది. ఈనెలాఖరులోగా టీఎస్‌పీఎస్సీకి కొత్త పాలకమండలిని నియమించే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే చైర్మెన్, సభ్యులుగా ఎవరుండాలనే దానిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించినట్టు సమాచారం. ఎందుకంటే బీఆర్‌ఎస్ హయాంలో ప్రశ్నాపత్రాల లీకేజీతో టీఎస్‌పీఎస్సీ అభాసుపాలైంది. గ్రూప్-1 రెండు సార్లు రద్దు కావడంతో నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నది. ఇప్పుడు ఆ విధానానికి భిన్నంగా పూర్తి పారదర్శకంగా వ్యవహరించేలా కొత్త కమిషన్ ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా సమర్థవంతంగా పనిచేసే వారిని వివాదరహితులుగా ఉన్న వారిని చైర్మెన్, సభ్యులుగా నియమించాలని సీఎం ఆలోచిస్తున్నట్టు సమాచారం. అయితే ఆశావహులైన పలువురు ఐఏఎస్, మాజీ ఐఏఎస్, ఐపీఎస్, మాజీ ఐపీఎస్, ప్రొఫెసర్లు, ప్రముఖులు, మేధావులు ఇప్పటికే ప్రభుత్వానికి తమ బయోడేటాను ఇచ్చినట్టు తెలిసింది. కొత్త పాలకమండలి ఏర్పాటైన తర్వాతే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 రాతపరీక్షలకు తేదీలను ఖరారు చేసే అవకాశముంటుంది. గ్రూప్-4 రాతపరీక్షల ఫలితాలను వెల్లడిస్తుంది. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా జాబ్ క్యాలెండర్‌ను రూపొందించి, అందుకనుగుణంగా నియామకాల ప్రక్రియను చేపట్టేందుకు కార్యాచరణను రూపొందించే అవకాశమున్నది.

బీజేపీకి బీఆర్‌ఎస్ బీ-టీమ్ కాదు..

(మొదటిపేజి తరువాయి)

పెట్టుకోలేదన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలను, ఇద్దరు ఎమ్మెల్యేలను బీఆర్‌ఎస్ ఓడించిందని గుర్తు చేశారు. ఆ ఎలక్షన్లలో కుమ్మక్కయిన కాంగ్రెస్, బీజేపీ తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నించారని విమర్శించారు. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ, ఆ తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీలు అదే విధంగా వ్యవహరించాయని తెలిపారు. మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కూడా కాంగ్రెస్, బీజేపీ ఇదే రకంగా వ్యవహరించనున్నాయని ఆరోపించారు. అందుకే రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఒకే నోటిఫికేషన్ కాకుండా వేర్వేరుగా ఇచ్చారని విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డి కలవగానే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పద్ధతి మారిందంటూ ఎద్దేవా చేశారు.

ఈ అంశంపై హైకోర్టుకు వెళ్లినా తమకు నిరాశ తప్పలేదని ఆయన వాపోయారు. మతాన్ని రాజకీయంగా వాడుకోవటం బీజేపీకి అలవాటేనని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తాము కూడా యాదాద్రి అక్షింతలను నల్లగొండ, భువనగిరిల్లో పంచితే గెలిచేవాళ్లమేమో అంటూ ఆ పార్టీకి చురకలంటించారు. బీజేపీ వాళ్లు పొలిటికల్ హిందువులు అయితే... కేసీఆర్ మతాన్ని మతంగానే చూసే హిందువంటూ పేర్కొన్నారు. అందువల్ల తమది నిజమైన సెక్యులర్ పార్టీ అని అన్నారు.

ఇక ఆ పద్ధతికి స్వస్తి...

'ఇప్పటి వరకూ ఎమ్మెల్యే చుట్టూ పార్టీ తిరిగే పద్ధతి కొనసాగింది...ఇక నుంచి అది ఉండదు. పార్టీ చుట్టూ ఎమ్మెల్యేనే తిరిగే పద్ధతి ఉంటుంది... ఈ విషయంలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం...' అని కేటీఆర్ నేతలకు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొటోకాల్ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని విమర్శించారు. వాటిని సీరియస్‌గా తీసుకుంటామనీ, తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొంటామని తెలిపారు. ఒక కాకికి ఆపదొస్తే మిగతా కాకులు ఒక్క చోట చేరినట్టే... ఒక్క బీఆర్‌ఎస్ కార్యకర్తకు ఆపదొస్తే... మిగతా వారందరూ అండగా నిలవాలని సూచించారు. తమను ఓడించటం ద్వారా ప్రజలు తప్పు చేశారంటూ పార్టీకి చెందిన పలువురు నేతలు అక్కడక్కడా మాట్లాడుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ ఈ సందర్భంగా చెప్పారు. ఆ రకంగా ప్రజలను తప్పుబట్టటం సరైంది కాదని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, ఆ తర్వాత నిర్వహించిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పట్టింది రాష్ట్ర ప్రజలేననే విషయాన్ని మరువకూడదని సూచించారు.

16 వరకు విరామం.. 17 నుంచి మళ్లీ సమావేశాలు...

బీఆర్‌ఎస్ నిర్వహిస్తున్న పార్లమెంటు సన్నాహక సమావేశాలకు నాలుగు రోజులపాటు విరామం ఇవ్వనున్నారు. సంక్రాంతి సందర్భంగా శనివారం నుంచి ఈనెల 16 వరకు ఈ భేటీలకు విరామం ప్రకటించారు. తిరిగి 17న సమావేశాలు ప్రారంభమవుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 16న నిర్వహించాల్సిన నల్లగొండ ఎంపీ స్థానంపై సమీక్షా సమావేశాన్ని ఈనెల 22న జరుపుతామని ఆయా వర్గాలు వివరించాయి.

రూ.6.03 కోట్ల సీటీఎస్ వజ్రాలు పట్టివేత

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన

నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దుబాయ్‌కి అక్రమంగా తరలిస్తున్న డైమండ్స్, నగదును డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దుబాయ్ వెళ్లడానికి ఇద్దరు ప్రయాణికులు ప్రయత్నించారు. వజ్రాలు తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు అప్రమత్తమయ్యారు. నిందితులు ఎయిర్‌పోర్టుకు రాగానే బోర్డింగ్ ఏరియా దగ్గర ఇద్దరు ప్రయాణికులను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. ప్రయాణికుల సామాను తనిఖీ చేశారు. వారి బ్యాగుల్లో చాక్లెట్ ప్యాకెట్లలో సీల్ చేసిన తెల్లటి కాగితాల్లో చుట్టి జిప్ చేసిన విలువైన రాళ్లు, ల్యాబ్ గ్రోన్ డైమండ్స్, కెమికల్ వేపర్ డిపోజిషన్ (సీవీడీ) డైమండ్స్/నేచురల్ డైమండ్స్‌ను గుర్తించారు. సుమారు రూ.6.03 కోట్ల విలువైన 5569.64 సీటీఎస్ సహజ వజ్రాలు, విదేశీ కరెన్సీ రూ.9,83,509తో పాటు, లక్ష రూపాయల భారతీయ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



పకడ్బందీగా ఐదు గ్యారంటీల అమలు

(మొదటిపేజి తరువాయి)

ఇతర అధికారులు హాజరయ్యారు. ప్రజా పాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? డాటా ఎంట్రీ ఎంత వరకు పూర్తయింది? గ్యారంటీలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల్లో కేటగిరీల వారిగా వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? తదితర వివరాలపై కమిటీ చర్చించింది. లబ్దిదారుల ఎంపిక, అమలుకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్‌పై భట్టి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డేటాలో డూప్లికేషన్ లేకుండా సీజీజీ, ఐటీ విభాగంతో పాటు మిగతా శాఖలు సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తు డేటా సేకరణలో కానీ, ఎంట్రీలో కానీ ఎవరు కూడా దరఖాస్తుదారుల నుంచి ఓటీపీ అడగకూడదని అధికారులకు సూచించారు. ఎవరైనా ఓటీపీ అడిగితే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానా కిషోర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి ఎందుకు ఆలస్యమైంది?

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణం ఆలస్యానికి కారణాలు ఏంటని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంధనశాఖ అధికారుల్ని ప్రశ్నించారు. దీనిపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. శుక్రవారం నాడిక్కడి బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇంధన శాఖ కార్యదర్శి రిజ్వీతో కలిసి యాదాద్రి పవర్ ప్లాంట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనికి బీహెచ్‌ఈఎల్ ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనుల ఒప్పందం ప్రకారం 2020 అక్టోబర్ నాటికి రెండు యూనిట్లు, 2021 అక్టోబర్ నాటికి మరో మూడు యూనిట్లు పూర్తి చేసుకొని మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించాల్సి ఉంది. అయితే వీటి నిర్మాణం ఇప్పటికీ పూర్తికాకపోవడానికి గల కారణాలు చెప్పాలని ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ అధికారుల్ని అడిగారు. ముఖ్యంగా కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో టెండర్లను ఆహ్వానించకుండా, నామినేషన్ పద్ధతిలో బీహెచ్‌ఈఎల్‌కు పనులు ఎందుకు అప్పగించారని ప్రశ్నించారు. ఈ ప్లాంట్ నిర్మాణం కోసం టీఎస్‌జెన్‌కో రూపొందించిన అంచనాలు, బీహెచ్‌ఈఎల్ కోట్ చేసిన రేటు, దీనిపై ఇరుపక్షాల మధ్య జరిగిన సంప్రదింపుల వివరాలు, అగ్రిమెంట్ విలువ వంటి అంశాలతో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఇంధన శాఖ కార్యదర్శిని ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.34,500 కోట్ల అంచనాలతో 2015 జూన్ 6న బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం చేసుకోగా, 2017 అక్టోబర్‌లో వర్క్ ఆర్డర్ జారీ చేశారనీ, ఈ అగ్రిమెంట్ ప్రకారం 2021 నాటికే పనులన్నీ పూర్తి కావల్సి ఉంటే, ఇప్పటికీ ఎందుకు పూర్తికాలేదని అడిగారు. అయితే దీనిపై బీహెచ్‌ఈఎల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కొప్పు సదాశివమూర్తి, డైరెక్టర్ తజీందర్ గుప్తా వివరణ ఇచ్చారు. సకాలంలో తమకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. మొత్తం రూ.34,500 కోట్ల పనుల్లో బీహెచ్‌ఈఎల్‌కు రూ. 20,444 కోట్లు విలువ చేసే పనులు అప్పగించారనీ, మిగిలిన పనులు టీఎస్‌జెన్‌కో, ఇతర సంస్థలు చేపట్టాయని వివరించారు. తమకు ఇచ్చిన పనుల్లో రూ.15,860 కోట్ల పనులు పూర్తి చేస్తే, రూ.14,400 కోట్లు చెల్లించారనీ, ఇంకా రూ.1,167 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం తమకు విడతల వారీగా చెల్లింపులు చేయలేదనీ, 2023 మార్చి ఒక్క నెలలోనే 91శాతం పేమెంట్ చేశారని వివరించారు. నిధులు సకాలంలో చెల్లించకపోవడంతో, తాము సబ్ కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయలేకపోయామనీ, ఫలితంగా పనులు సకాలంలో పూర్తికాలేదని వివరణ ఇచ్చారు. పర్యావరణ అనుమతులు ఈ ఏడాది ఏప్రిల్ నాటికి తెస్తే, ఇదే ఏడాది సెప్టెంబర్ వరకు రెండు యూనిట్లు, డిసెంబర్ నాటికి రెండు యూనిట్లు, 2025 మే నెలాఖరుకు మిగిలిన ఒక యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుదుత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు బీహెచ్‌ఈఎల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు.



ఫైట్ మాస్టర్స్ అన్బరివ్ (అన్బుమణి, అరివుమణి', కమల్‌హాసన్

ఫైట్ మాస్టర్స్ అన్బరివ్ దర్శకత్వంలో

కమల్ 237వ సినిమా

కమల్ హాసన్ ప్రస్తుతం మణిరత్నం డైరెక్షన్‌లో గ్యాంగ్ స్టర్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'థగ్ లైఫ్' చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఏకధాటిగా జరుగుతోంది. ఇదిలా ఉంటే, కమల్ తన 237వ చిత్రానికి సంబంధించి ఓ ప్రకటన చేశారు. యాక్షన్ కొరియోగ్రాఫర్‌లు అన్బరివ్(అన్బుమణి, అరివుమణి) దర్శకత్వంలో కమల్ 237వ సినిమా చేస్తున్నారు.

ఈ విషయాన్ని కమల్ హాసన్ తెలియజేస్తూ, 'ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో నా 237వ చిత్రానికి దర్శకులుగా చేరడం గర్వంగా ఉంది. మాస్టర్స్ అన్బరివ్... రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కి తిరిగి స్వాగతం' అని ట్వీట్ చేశారు. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని అత్యంత భారీగా నిర్మిస్తున్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో తంత్ర



అనన్య నాగళ్ళ

అనన్య నాగళ్ళ, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్య పాత్రల్లో నటిం చిన సినిమా 'తంత్ర'. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్లపై శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వంలో నరేష్ బాబు పి, రవిచైతన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'గతంలో మేం రిలీజ్ చేసిన ఫస్ట్-లుక్‌కి చాలా మంచి స్పందన లభించింది. టీజర్‌కి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ పాజిటివ్ కామెంట్స్ ఇస్తూ, డిఫరెంట్ కాన్సెప్ట్ అని మెచ్చుకోవడం మాకు మంచి ధైర్యాన్నిస్తోంది. అతి త్వరలో ట్రైలర్‌ని కూడా రిలీజ్ చేయబోతున్నాం. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా బాగా సహకరించారు. గతంలో ఎన్నో అద్భుతమైన పాటలు పాడిన అనురాగ్ కులకర్ణి ఈ సాంగ్ పాడడం సాంగ్‌కి చాలా ప్లస్ అయ్యింది. ఎంతో బిజీగా ఉన్నా కూడా అడగ్గానే కాదనకుండా ఈ సాంగ్ రిలీజ్ చేసిన పాయల్ రాజ్‌పుత్, అనసూయకి ప్రత్యేక కృతజ్ఞతలు' అని తెలిపారు. 'ఫస్ట్-లుక్, టీజర్‌కి వస్తున్న ఆదరణ మాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. ఇలాగే ప్రేక్షకుల ఆదరణ మా సినిమా పైన, మా పైన ఉండాలని కోరుకుంటున్నాం' అని ప్రొడ్యూసర్స్ చెప్పారు.

నవచిత్రం

మే 9న కల్కి రిలీజ్‌కి రెడీ



ప్రభాస్

ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందుతున్న చిత్రం 'కల్కి 2898 ఎడి' విడుదల తేదీని మేకర్స్ గ్రాండ్‌గా అనౌన్స్ చేశారు. వారణాసి, ముంబై, ఢిల్లీ, చండీగఢ్, చెన్నై, మదురై, హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు, భీమవరం, విజయవాడ, కాశ్మీర్‌తో సహా ఇండియాలోని పలు నగరాల్లో రైడర్‌ల ద్వారా గ్రాండ్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయటం విశేషం. ఈ సందర్భంగా రైడర్‌లు కవాతు చేసి మరింత ఎగ్జైట్‌మెంట్‌ని పెంచారు. అద్భుతమైన రీతిలో ఈ చిత్ర విడుదల తేదీని మే 9గా అనౌన్స్ చేశారు.

వైజయంతీ మూవీస్ వ్యవస్థాపకులు, నిర్మాత సి.అశ్విని దత్ విడుదల తేదీ గురించి తెలియజేస్తూ, 'వైజయంతీ మూవీస్ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మా సినిమా ప్రయాణంలో మే 9కి ఉన్న ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తుంది. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' నుండి అవార్డులు గెలుచుకున్న 'మహానటి', 'మహర్షి' వరకు ఈ తేదీ చరిత్రలో తన స్థానాన్ని సుస్థిరం చేసింది. ఇప్పుడు అమితాబ్ బచ్చన్, ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొణె వంటి ప్రతిభావంతులైన ఆర్టిస్టులు కలిసి నటిస్తున్న 'కల్కి 2898 ఎడి' విడుదల ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. బ్యానర్ మైలురాయి 50వ సంవత్సరానికి అనుగుణంగా, వైజయంతీ మూవీస్ ప్రయాణాన్ని మరింత అర్థవంతంగా చేస్తుంది' అని అన్నారు

గత సంవత్సరం శాన్ డియాగో కామిక్-కాన్‌లో టీజర్ గ్లింప్స్ విడుదలై సంచలనం సృష్టించింది. ప్రపంచవ్యాప్త ప్రశంసలను పొందింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన ఈ మైథాలజీ ఇన్‌స్పైర్డ్ ఫ్యూచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతుంది.

పక్కా సంక్రాంతి సినిమా



నాగార్జున

'మంచి స్నేహం, ప్రేమ, త్యాగం, విశ్వాసం.. ఇలా హ్యూమన్ ఎమోషన్స్ కూడిన చాలా అద్భుతమైన సినిమా ఇది. తెలుగు తెరపై తొలిసారి సంక్రాంతి ప్రభల తీర్థం నేపథ్యాన్ని తీసుకొన్నున్నాం. భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. మనకి సంక్రాంతిపెద్ద పండగ. ఇది పండక్కి అందరూ చూడాల్సిన సినిమా' అని నాగార్జున అన్నారు.

ఆయన తాజాగా నటించిన చిత్రం 'నా సామిరంగ'. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో నాగార్జున మీడియాతో పలు విశేషాలను పంచుకున్నారు.

- 'నా సామిరంగ' 72 రోజుల చిత్రీకరణ చేశాం. ఈ చిత్రానికి చాలా మంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం. కీరవాణి లాంటి మ్యూజిక్ డైరెక్టర్ ఉండటం మా అదృష్టం. మూడు పాటలు చిత్రీకరణకి ముందే ఇచ్చారు. అలానే ఫైట్ సీక్వెన్స్‌కి కూడా నేపథ్య సంగీతం చేశారు. ఆ నేపథ్య సంగీతం పెట్టుకొని ఫైట్ చిత్రీకరణ చేశాం. ఇందులో ప్రతి పాట అద్భుతంగా ఉంటుంది. మా సినిమాకి కీరవాణే స్టార్.
- ఇది మలయాళీ మూలకథ. వారి కథలు, పాత్రలు స్లోగా మొదలౌతాయి. తెలుగులో వచ్చేసరికి కథ సోల్ మిస్ అవ్వకుండా చేశాం. ఈ విషయంలో దర్శకుడు బిన్నీకి క్రెడిట్ ఇస్తాను. చాలా చక్కగా డిజైన్ చేశాడు. ప్రసన్న తెలుగు నేటివిటీకి తగ్గట్టు చాలా చక్కగా మార్చాడు. ఇందులో చాలా టిపికల్ లవ్ స్టోరీ ఉంది. నేను కిష్టయ్య పాత్రలో కనిపిస్తాను. నాయిక ఆషికా రంగనాథ్‌కి నాకు మధ్య 12 ఏళ్ళ నుంచి ఒక ప్రేమకథ నడుస్తుంది. ముప్పై ఏళ్ళు వచ్చిన తర్వాత మళ్ళీ పరిచయమై మాట్లాడ కుండానే వాళ్ళ ప్రేమకథ నడుస్తుంది. చాలా డిఫరెంట్ లవ్ స్టోరీ ఇది. ఆషికా చాలా చక్కగా నటించింది. తనకి మంచి ఫ్యూచర్ ఉంది.
- దర్శకుడు విజయ్‌కి చాలా మంచి విజువల్ సెన్స్ ఉంది. తను కొరియోగ్రఫీ చేసిన పాటలు చూశాను. డ్యాన్స్‌లా కాకుండా పాటలోనే మంచి కథని చెప్పే నేర్పు తనలో ఉంది. అది నాకు చాలా నచ్చింది. బిన్నీ ఈ ప్రాజెక్ట్‌లోకి రాకముందే నరేష్ పాత్రని అనుకున్నాం. సోదరభావం ఉన్న ఆ పాత్రకు నరేష్ కరెక్ట్‌గా సెట్ అవుతారని పించింది. అలాగే రాజ్ తరుణ్‌ది కూడా కథలో కీలకమైన పాత్రే. ఇక టైటిల్ విషయానికొస్తే నాన్న పాట నుంచి వచ్చిన టైటిల్ ఇది. మన కథకు బాగా నప్పుతుందనిపించింది. సినిమాలో చాలా చోట్ల ఈ టైటిల్ వినిపిస్తుంది.
- యాక్షన్ సీక్వెన్స్‌లు చాలా మ్యాసీగా ఉంటాయి. నిర్మాత శ్రీనివాస చిట్టూరి వండర్ ఫుల్ ప్రొడ్యూసర్. ఎక్కడా రాజీపడలేదు. చాలా చాలా మంచి నిర్మాత. ప్రస్తుతం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాను.



తొలి టీ20లో కివీస్‌దే గెలుపు

- ఛేదనలో పాకిస్థాన్ చతికిల

ఆక్లాండ్ (న్యూజిలాండ్) : 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముంగిట అగ్ర జట్లు తలపడుతున్న సిరీస్ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ సహజశైలిలో రెచ్చిపోగా.. పాకిస్థాన్ ఛేదనలో చతికిల పడింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య న్యూజిలాండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. డార్లీ మిచెల్ (61, 27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు), కేన్ విలియమ్సన్ (57, 42 బంతుల్లో 9 ఫోర్లు) అర్థ సెంచరీలతో దంచికొట్టారు. విలియమ్సన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టగా.. డార్లీ మిచెల్ ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. నాలుగు ఫోర్లు, సిక్సర్లతో విశ్వరూపం చూపించాడు. ఓపెనర్ ఫిన్ అలెన్ (34), మార్క్ చాప్‌మన్ (26), గ్లెన్ ఫిలిప్స్ (19)లు రాణించారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది (3/46), అబ్బాస్ అఫ్రిది (3/34) మూడేసి వికెట్లు పడగొట్టారు. 227 పరుగుల భారీ ఛేదనలో పాకిస్థాన్ చతికిల పడింది. 18 ఓవర్లలోనే 10 వికెట్లు చేజార్చుకుని కుప్పకూలింది. కివీస్ పేసర్ టిమ్ సౌథీ (4/25) నాలుగు వికెట్లు పడగొట్టగా.. బెన్ సీయర్స్ (2/42), ఆడం మిల్నె (2/50)లు రెండేసి వికెట్లు తీసుకున్నారు. బాబర్ ఆజమ్ (57, 35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీతో మెరిసినా పాక్ ఛేదనలో లక్ష్యం దిశగా సాగలేదు. అయుబ్ (27), రిజ్వాన్ (25), ఇఫ్తీకార్ (24)లు నిరాశపరిచారు. దీంతో తొలి టీ20లో న్యూజిలాండ్ 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. న్యూజిలాండ్ బ్యాటర్ డార్లీ మిచెల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

టిఓఏ కోశాధికారిపై సస్పెన్షన్ నిలిపివేత

- అన్యాయంపై న్యాయమే గెలిచింది : మహేశ్వర్



హైదరాబాద్ : ప్రజాస్వామ పద్ధతుల్లో ఎన్నికైన ఆఫీస్ బేరర్లపై వ్యక్తిగత, గ్రూప్ రాజకీయాలతో సస్పెన్షన్ విధించినా.. అవి చెల్లవని న్యాయస్థానాలు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే ఉన్నాయి. అయినా, ప్రత్యేకించి క్రీడా సంఘాల్లో ఇది నిత్యకృత్యంగా కొనసాగుతోంది. తెలంగాణ ఒలింపిక్ సంఘం (టిఓఏ) కోశాధికారి కె. మహేశ్వర్‌పై ఇటీవల విధించిన సస్పెన్షన్‌ను సిటీ సివిల్ కోర్టు నిలిపివేసింది. ఈ మేరకు స్టే ఆర్డర్ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఒలింపిక్ సంఘంలో అంతర్గత కుమ్ములాటలు, ఆర్థిక అవకతవకలపై మరోసారి చర్చకు వచ్చాయి. న్యాయస్థానం నిలుపుదల ఉత్తర్వులతోనైనా తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని మహేశ్వర్ కోరారు. 'ఎన్నికైన ఆఫీస్ బేరర్‌పై ఎటువంటి ఆధారాలు చూపకుండా నిరాధార ఆరోపణలు చేసి సస్పెన్షన్ విధించారు. రూల్స్ పాటించకుండా ఓ వ్యక్తి తీసుకున్న ఏకపక్ష నిర్ణయం ఇది. నాపై మోపిన నిరాధార ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి వెళ్లినా..అందుకు అనుమతించలేదు. దీనిపై న్యాయస్థానంలో పోరాడాను.న్యాయంపై న్యాయమే గెలిచింది' అని మహేశ్వర్ అన్నారు.

సెమీస్‌లో సాత్విక్-చిరాగ్

- క్వార్టర్స్‌లో చైనా జోడీపై గెలుపు
- నిరాశపరిచిన అశ్విని, తనీశ జంట

మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్

2023లో రికార్డు స్థాయిలో ఆరు పతకాలు సాధించిన భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ 2024లోనూ ఆ జోరు కొనసాగిస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్ అర్హతకు చివరి త్రైమాసికంలో తొలి సూపర్ సిరీస్ 1000 టోర్నీలో సాత్విక్, చిరాగ్ చెలరేగుతున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో సెమీఫైనల్స్‌కు చేరుకుని టైటిల్‌కు మరింత చేరువయ్యారు. మహిళల డబుల్స్‌లో అశ్విని, క్రాస్టో జంట పోరాటానికి క్వార్టర్‌ఫైనల్లోనే తెరపడింది.

నవతెలంగాణ-కౌలాలంపూర్

భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్లు, పురుషుల డబుల్స్ వరల్డ్ నం.2 జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియా ఓపెన్‌లో సెమీఫైనల్లోకి చేరుకున్నారు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో వరుస గేముల్లో చైనా జోడీపై విజయం సాధించారు. 21-11, 21-8తో అలవోక విజయంతో మెన్స్ డబుల్స్ సెమీస్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జంట పరాజయం పాలైంది.

పేస్‌తో కొట్టారు! : పురుషుల డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీకి ఎదురులేదు. గత ఏడాది అత్యుత్తమ ప్రదర్శనతో పాటు ర్యాంకింగ్స్‌లో తొలిసారి వరల్డ్ నం.1గా నిలిచారు. ఇప్పుడూ అదే జోరు కొనసాగిస్తున్నారు. మలేషియా ఓపెన్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు. రెండో సీడ్ సాత్విక్, చిరాగ్‌లు 35 నిమిషాల్లోనే వరుస గేముల్లో గెలుపొంది సెమీస్‌కు చేరారు. చైనా షట్లర్లు హీ జింటింగ్, రెన్ జియాంగ్‌లు మనోళ్లకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయారు. 21-11, 21-8తో అలవోక విజయం సాధించారు. ర్యాలీలకు పేస్ జోడించిన సాత్విక్, చిరాగ్‌లు ప్రత్యర్థులను చిత్తు చేశారు. భారత జోడీ దూకుడు, వేగం ముందు చైనా షట్లర్లు నిలువలేకపోయారు. తొలి గేమ్‌లో 11-3తో విరామ సమయానికి ముందంజ వేసిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ దుమ్మురేపారు. చైనా జోడీ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుసగా ఏడు పాయింట్లు సాధించిన మనోళ్లు.. చెమటపట్టకుండా గేమ్ గెలిచారు. రెండో గేమ్‌లోనూ సీన్ పునరావృతం అయ్యింది. 11-4తో విరామ సమయానికి తిరుగులేని ఆధిక్యం సాధించిన భారత జోడీ.. ఆ తర్వాత జోరు కొనసాగించారు. దీంతో 21-8తోనే రెండో గేమ్‌ను గెల్చుకున్నారు. వరుస గేముల్లో విజయాలతో సెమీస్‌లో అడుగుపెట్టారు. ఇక నేడు సెమీఫైనల్లో సాత్విక్, చిరాగ్‌లకు మరో సవాల్ ఎదురు కానుంది. వరల్డ్ నం.3 జోడీ, దక్షిణ కొరియా షట్లర్లు కాంగ్, సియో జోడీతో మనోళ్లు తలపడనున్నారు. గతంలో కొరియా జోడీతో నాలుగు సార్లు తలపడగా.. మూడింట మనోళ్లు విజయం సాధించారు.

మహిళల డబుల్స్‌లో అంచనాలు రేపిన అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టోలు నిరాశపరిచారు. ఆరంభ రౌండ్లలో స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన ఈ జోడీ.. కీలక క్వార్టర్‌ఫైనల్లో అంచనాలను అందుకోలేదు. జపాన్ షట్లర్లు రిన్, కియ్‌ల చేతిలో వరుస గేముల్లో పరాజయం పాలయ్యారు. 39 నిమిషాల్లోనే ముగిసిన మ్యాచ్‌లో అశ్విని, క్రాస్టో జంట 15-21, 13-21తో ఓటమి చెందారు. తొలి గేమ్‌లో అశ్విని, క్రాస్టో కనీస పోటీ ఇవ్వలేదు. ఏ దశలోనూ జపాన్ అమ్మాయిలకు సమవుజ్జీగా నిలువలేదు. విరామ సమయానికి 7-11తో వెనుకంజలో నిలిచిన అశ్విని, క్రాస్టోలు ఆ తర్వాత పుంజుకోలేదు. 15-21తో తొలి గేమ్‌ను చేజార్చుకున్నారు. రెండో గేమ్‌లో భారత అమ్మాయిలు మెరిసినా.. కీలక సమయంలో చేతులెత్తేశారు. 4-4 నుంచి ముందంజ వేసిన అశ్విని, క్రాస్టోలు 9-9 తర్వాత ఆధిక్యం కోల్పోయారు. విరామ సమయానికి 11-9తో విలువైన ఆధిక్యం అప్పగించారు. ద్వితీయార్థంలో భారత అమ్మాయిలు పుంజుకునే ప్రయత్నాలు ఫలించలేదు. 13-21తోనే రెండో గేమ్‌ను వదిలేసిన అశ్విని, క్రాస్టోలు సెమీఫైనల్ బెర్త్‌ను సైతం చేజార్చుకున్నారు. మహిళల సింగిల్స్, పురుషుల సింగిల్స్ విభాగాల్లో భారత షట్లర్లు అందరూ ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే. తాజాగా మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టోలు సైతం పరాజయం పాలవగా.. మలేషియా ఓపెన్‌లో టైటిల్ రేసులో నిలిచిన ఏకైక భారత జోడీగా సాత్విక్, చిరాగ్‌లు నిలిచారు.



ఆటలు

ఆధిక్యంలో హైదరాబాద్

- మేఘాలయ తొలి ఇన్నింగ్స్ 111/10
- హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ 182/4



షిల్లాంగ్ (మేఘాలయ) : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తోంది. తొలి మ్యాచ్‌లో నాగాలాండ్‌పై ఇన్నింగ్స్ విజయం సాధించిన హైదరాబాద్.. రెండో మ్యాచ్‌లో మేఘాలయపై బోనస్ పాయింట్‌తో విజయం దక్కించుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. పాలకోడెటి సాయిరాం (4/33) నాలుగు వికెట్లతో విజృంభించగా.. చామ మిలింద్ (2/5), రవితేజ (2/26), తనయ్ త్యాగరాజన్ (2/23)లు రెండేసి వికెట్లు పడగొట్టగా మేఘాలయ 33.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. కిషన్ (51, 73 బంతుల్లో 8 ఫోర్లు) అజేయ అర్థ సెంచరీతో మేఘాలయకు గౌరవప్రద మూడెంకల స్కోరు అందించాడు. రోహిత్ రాయుడు (54 బ్యాటింగ్, 123 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), చందన్ సహని (52, 65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీలు బాదగా.. ప్రజ్ఞయ్ రెడ్డి (32 నాటౌట్), రాహుల్ సింగ్ (22) మెరవటంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 47 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్ (11), అభిరత్ రెడ్డి (1) విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ ప్రస్తుతం 71 పరుగుల ముందంజలో నిలిచింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి రోహిత్ రాయుడు, ప్రజ్ఞయ్ రెడ్డి అజేయంగా ఆడుతున్నారు.

జెహన్ ఫార్ములా-ఈ అరంగ్రేటం

- మూడో భారత ఫార్ములా రేసర్‌గా ఘనత



న్యూఢిల్లీ : ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్‌కు దూరమైనా.. ప్రతిష్టాత్మక రేసింగ్ ఈవెంట్‌లో భారతీయ మిస్ కాలేదు. 25 ఏండ్ల జెహన్ దారువాల ఫార్ములా-ఈ రేసులో సింగిల్ సీటర్ చాంపియన్‌షిప్‌లో అరంగ్రేటం చేయనున్నాడు. ఈ వారాంతంలో జరిగే మెక్సికో ఫార్ములా-ఈ రేసులో మసెరాటి ఎంఎస్‌జి తరఫున స్టార్ రేసర్ మాక్సిమిలన్‌తో కలిసి జెహన్ పోటీలో నిలువనున్నాడు. ఫార్ములా రేసింగ్ ఈవెంట్‌లో పోటీపడనున్న మూడో భారత రేసర్‌గా జెహన్ నిలువనున్నాడు. 'ఫార్ములా ఈ రేసు ఈవెంట్ అరంగ్రేటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. మెక్సికో వంటి ఐకానిక్ ఈవెంట్‌లో కెరీర్ ఆరంభించనుండటం సంతోషంగా ఉంది' అని జెహన్ తెలిపాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.